సమావేశము – VI
వాల్యూము – IV
నెం. 2

వెల : రూ. 23-00
17 డిసెంబరు, 2016
శనివారం,
(శక సం. 1938,
అగ్రహాయణ – 26)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | సభాకార్యక్రమము | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 3. | సభాకార్యక్రమము | ... | 1 |
| 4. | ప్రభుత్వ తీర్మానము :<br>కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 2 |
| 5. | సభాకార్యక్రమము | ... | 5 |
| 6. | ప్రభుత్వ తీర్మానము :<br>కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 5 |
| 7. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు) | ... | 5 |
| 8. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం – 1) | ... | 15 |
| 9. | ప్రభుత్వ బిల్లులు :<br>1. తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు, 2016<br>2. తెలంగాణ జిల్లాల (ఏర్పాటు) (సవరణ) బిల్లు, 2016<br>3. కరీంనగర్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016<br>4. నిజామాబాద్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016<br>5. రామగుండం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016<br>6. సిద్ధిపేట (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016<br>7. తెలంగాణ వెనుకబడిన తరగతుల కొరకు కమీషను (సవరణ) బిల్లు, 2016<br>8. తెలంగాణ పురపాలక శాసనాలు మరియు పట్టణాభివృద్ధి సంస్థల శాసనాల (సవరణ) బిల్లు, 2016<br>9. శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016<br>(ప్రతిపాదించబడినవి) | ... | 18 |
| 10. | జీరో అవర్ | ... | 19 |
| 11. | లఘు చర్చ :<br>“రాష్ట్రంలో విద్యుత్తు పరిస్థితి” గురించి | ... | 23 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – రెండవ రోజు)

## శనివారం, డిసెంబరు 17, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### సభాకార్యక్రమము

MR.SPEAKER: Please resume your seats. Now Question No.2087 Minister for Transport.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (మైకు లేకుండా) (జగిత్యాల): అధ్యక్షా, మా వాయిదా తీర్మానం ఉన్నది.

మిస్టర్ స్పీకర్: వాయిదా తీర్మానాలు క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేస్తాం. గతంలో కూడా చాలా సందర్భాలలో ఇదే అంశంపై చర్చ జరిగినప్పుడు వాయిదా తీర్మానాలను క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(కొందరు కాంగ్రెస్ సభ్యులు "పార్టీ ఫిరాయింపుదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని సభాపతి గారికి చూపించసాగారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER: Minister for Transport.

### రవాణా పన్ను మాఫీ

ప్రశ్న నెం. 11(2087)

సర్వశ్రీ చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), దాస్యం వినయ్‌భాస్కర్ (వరంగల్–పడమర) – రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) ఆటో రిక్షాలు, వ్యవసాయ అవసరాల కోసం వినియోగించే ట్రాక్టర్లు, ట్రైలర్‌లకు ప్రభుత్వం రవాణా పన్నును మాఫీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఇప్పటివరకు మాఫీ చేసిన మొత్తం పరిమాణం ఎంత;

(ఇ) దీనివల్ల లబ్ధిపొందిన వ్యక్తుల సంఖ్య ఎంత? ఆ వివరాలేమిటి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్‌రెడ్డి): (అ) అవునండీ.

(ఆ) మాఫీ చేసిన మొత్తం పరిమాణం రూ. 97.09 కోట్లు

(ఇ) లబ్ధిపొందిన వ్యక్తుల సంఖ్య 5,55,099 మంది.

<u>లబ్ధి పొందిన వ్యక్తుల వివరాలు :</u>

| | | |
|---|---|---|
| (అ) ఆటోరిక్షా యజమానులు | 3,45,97 మంది | రూ. 39.35 కోట్లు |
| (ఆ) వ్యవసాయ ప్రయోజనాల కోసం ట్రాక్టర్లు, ట్రైలర్‌ల యజమానులు | 2,09,128 మంది | రూ. 57.74 కోట్లు |
| మొత్తం : | 5,55,099 మంది | రూ. 97.09 కోట్లు |

(అంతరాయం)

శ్రీ చింతా ప్రభాకర్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రివర్యులు రైతుల పక్షపాతిగా వ్యవసాయానికి సంబంధించి అవసరమయ్యే ట్రాక్టర్లకు, ట్రాలీలకు సంబంధించి ......................

(అంతరాయం)

### సభా కార్యక్రమము

MR.SPEAKER: Please resume your seats.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గరకు చేరుకుని "అప్రజాస్వామిక ప్రభుత్వం నశించాలి, అనైతిక ప్రభుత్వం నశించాలి, అవినీతి ప్రభుత్వం నశించాలి, అడ్డగోలుగా ఎమ్మెల్యేలను కొంటున్న ప్రభుత్వం నశించాలి" అనే నినాదాలు చేయసాగారు)

Please resume your seats.

## ప్రభుత్వ తీర్మానము

## కొంత మంది కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల సెస్పెన్షన్ గురించి

శ్రీ టి. హరీష్‌రావు(శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, కాంగ్రెస్ సభ్యులు బి.ఏ.సి సమావేశంలో చర్చ జరిగినప్పుడు ప్రజాసమస్యలు చాలా చర్చించాల్సి ఉన్నందున శాసనసభ సజావుగా నడపాలని కోరిన కాంగ్రెస్ పార్టీ సభలో విలువైన ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేస్తూ ప్రజా సమస్యల మీద చర్చించకుండా ఇవ్వాళ సభాపతి గారి పరిధిలో ఉండే అంశం మీద అనవసరమైన రాజకీయ రాద్ధాంతం చేస్తూ అటు పార్లమెంటులో సభను నడిపించకుండా అడ్డుకుంటూ, ఇక్కడ శాసనసభలో తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు సభ జరగాల్సిన అవసరమున్నది. సభ అంటే ఇక్కడ ఉండే కొద్దిమంది సభ్యులు కాదు. సభ సజావుగా జరగడానికి తప్పనిసరి పరిస్థితులలో I am moving this Motion.

Speaker sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana State Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Smt. D.K. Aruna

Sri C. Vamshichand Reddy

Sri S.A. Sampath Kumar

Sri T. Ram Mohan Reddy

Smt. N. Padmavathi Reddy

Sri T. Jeevan Reddy

Dr. J. Geeta

Dr. G. Chinna Reddy

Sri Mallu Bhatti Vikramarka"

(ఈ దశలో పోడియం దగ్గర ఉన్న కాంగ్రెస్ సభ్యులు "సంతలో పశువుల్లాగా ఎమ్మెల్యేలను కొంటున్న ప్రభుత్వం నశించాలి" అనే నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER: I am once again appealing the Members to please resume your seats and maintain silence.

నా పరిధిలో ఉన్నటువంటి అంశం విషయంలోనేం చేయాల్సిన చర్యలు తీసుకుంటున్నాను. దయచేసి కాంగ్రెస్ సభ్యులు సహకరించాలి. సభను సజావుగా జరగనివ్వండి. మనమంతా ఈ సమావేశాలలో చర్చించాల్సిన అంశాలు, వాటి ప్రాధాన్యత గురించి నిన్న కూడా మాట్లాడుకున్నాం. అందరం సహకరించుకొని సభ సజావుగా నడుపుకుందాం.

(అంతరాయం )

Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana State Legislative Assembly the following Members named by the Hon'bler Spaeker be suspended from the service of the House for the day:

Smt. D.K. Aruna

Sri C. Vamshichand Reddy

Sri S.A. Sampath Kumar

Sri T. Ram Mohan Reddy

Smt. N. Padmavathi Reddy

Sri T. Jeevan Reddy

Dr. J. Geeta

Dr. G. Chinna Reddy

Sri Mallu Bhatti Vikramarka"

(PAUSE)

(The motion was carried and the Members named by the Hon'ble Speaker were suspended from the service of the House for one day.)

I request the Members suspended to leave the House.

(ఈ దశలో మార్షల్స్ సభలోకి ప్రవేశించి సస్పెండైన కాంగ్రెస్ సభ్యులను బయటకు తీసుకెళ్లారు)

10.10 ఉ. (తాను వెల్‌లోకి రాకున్నప్పటికి తనను ఎందుకు సస్పెండ్ చేశారని గౌరవసభ్యులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క అడగటం జరిగింది )

మిస్టర్ స్పీకర్: మీరు కూడా ప్రొటెస్ట్‌లో భాగస్వాములే.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి(నాగార్జునసాగర్): అధ్యక్షా, మేము ఇచ్చినటువంటి అడజర్న్‌మెంట్ మోషన్ విషయం గురించి కనీసం చెప్పడానికైనా అవకాశం ఇవ్వకపోతే ఎలా!

మిస్టర్ స్పీకర్: జానారెడ్డి గారూ, అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను క్వశ్చన్ అవర్ తరవాతనే టేకప్ చేద్దామని మనం నిర్ణయించుకున్నాము. బిజినెస్ జరగాలనే విషయంలో ఏకాభిప్రాయం ఉన్నప్పుడు మనం

అజెండా ప్రకారం క్వశ్చన్ అవర్‌ని జరుపుకుంటున్నప్పుడు ఈ విధంగా ఇంటరప్ట్ చేయడం సబబు కాదు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ ఆలోచన ప్రభుత్వం వైపు నుంచి వచ్చినది. దానిపై మాట్లాడిన సంగతి అందరికి తెలుసు. ఒక్కోసారి సభలో ఉన్నటువంటి పరిస్థితుల్లో, పరిణామాల్లో ఇచ్చినటువంటి విషయాన్ని కన్విన్స్ చేయడమో, మరో సమయానికి దీనిని వాయిదా వేయడమో లేదా క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందామని చెప్పడమో.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత ఆ అంశాల్లోకి వస్తాము. ఆ అంశాన్ని తీసుకోవడమా లేదా అనేది తదుపరి విషయం. క్వశ్చన్ అవర్ తరువాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని తీసుకుంటాము.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, సభ్యులందరూ వెల్ లోకి వచ్చినప్పుడు సభంతటిని కలియ చూసి, కనీసం లీడర్ ఆఫ్ ద హౌస్‌ని సజెషన్స్ ఇవ్వమని కానీ లేదా కన్విన్స్ చేయమని కానీ లీడర్ ఆఫ్ ద హౌస్ లేచినప్పుడు ఈ అంశాలపై మీరేమంటారని కానీ చూడనటువంటి విషయం చాలా బాధాకరం. నేను దాదాపు పదిసార్లు లేచినప్పటికి మీరు ఒకవైపే చూస్తున్నారే తప్ప ఎవరేమీ భావిస్తున్నారనే విషయాన్ని అడుగుదామని చూడటం లేదు. అప్పుడప్పుడు స్పీకర్లందరూ సభను సజావుగా జరుపుకోవడానికి విపక్షాలను కూడా సలహా ఇవ్వమని, ప్రభుత్వానికి సహకరించమని లేదా లీడర్ ఏదైనా సలహా ఇస్తారా అనే విషయమై మీరు కనీసమైన ఆలోచన చేసే పరిస్థితిలో లేరు. చైర్ నుండి ఇలా చేయడం చాలా బాధాకరం. ఈ విషయాన్ని నేడేకాక ఇంతకుముందు చాలా సార్లు తెలియజేశాము. కనీసం మీరు ఎందుకు అడ్జర్న్‌మెంట్ ఇచ్చారు, ఏమి చేశారు, మీరు ఏమైనా చెబుతారా, కనీసం ఏమైనా సమయం ఇవ్వాలా అని కాకుండా, కేవలం మీకు మెజారిటీ ఉందని రెండు నిమిషాల్లో వారు సస్పెన్షన్ విషయం మూవ్ చేయడం, మీరు సస్పెండ్ చేయడం అంటే స్పీకర్‌గా మీరు సభను ఒక సమభావంతో చూస్తున్నారా లేదా అనే అంశం ఇక్కడ కనిపిస్తోంది. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారు. ఇంత అప్రజాస్వామిక పరిస్థితులను అనుసరిస్తున్న దృష్ట్యానే ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయనే అంశాన్ని మీరు గమనించండి. సభ్యుడు భట్టి విక్రమార్క గారు వెల్‌లోకి రాకుండా ఇక్కడే ఉండి అడుగుతున్న విషయాన్ని కనీసం చూడకుండా మొత్తం సభ్యులను కలిపి సస్పెండ్ చేయమని వారు చెప్పేయడం, కనీసం ఎవరు ఎక్కడ ఉన్నారనే విషయాన్ని కూడా గమనించకపోవడమనేది బాధాకరమా కాదా? సభ్యుడు వెల్‌లోకి రాకున్నా, పదే పదే సభను ఆటంకం కలిగిస్తున్నా, సభను అగౌరపరుస్తున్నప్పుడు మీరు మూవ్ చేయడంలో తప్పు లేదు, సభకు, మీకు ఆ హక్కు ఉంది. ఇతను వెల్‌లోకి రాలేదు చెప్పి చూద్దామని కనీసం సభ్యుడికి ఒక చాన్స్ అయినా ఇవ్వాలి కదా. ట్రై చేద్దామనడం ప్రజాస్వామ్య స్పిరిట్, కలుపుకొని పోయే తీరుకు నిదర్శనం. కానీ ఈ విధానం కేవలం మాకు అధికారం ఉన్నదని అధికారాన్ని ప్రదర్శించడానికి సంకేతం, ఆతరువాత మీరేమి చేస్తారో చూసుకోండని చెప్పేదానికి సంకేతంగా లేదా మాకు మెజారిటీ ఉందనడానికే సంకేతంగా వారు వ్యవహరిస్తున్నారు. మీరు మాత్రం ఏమి చేయగల్గుతారు. ఈ అసెంబ్లీకి రాకుండా కనీసం ప్రజల్లోకి పోవడమే మంచిదనే ఆలోచన వస్తుంది. ఇక్కడ కూర్చొని ఇటువంటి పరిస్థితులను ఎదురు చూడటం కంటే హాయిగా ప్రజల్లోకి పోయి మీరు చేస్తున్న విధానాన్ని, విషయాలను నేరుగా ప్రజలకే చెప్పుకోవడం సబబా అనేది ఆలోచన. ఈ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపర్చినట్లౌతుందని, ఈ వ్యవస్థ మనకిచ్చిన అవకాశాన్ని దుర్వినియోగపర్చినట్లౌతుందని మేము సంయమనం పాటిస్తూ ముందుకు సాగుతున్నాము. 90 మంది సభ్యులున్నప్పుడు కూడా ఏ సభలో ఇంత అధికార ప్రదర్శన చూపిన పరిస్థితి రాలేదు. పదే పదే అల్లరి చేస్తే సస్పెండ్ చేస్తాము అనేదానికి సంకేతం. ఈ రోజు పార్లమెంటు 15రోజులు జరిగినప్పటికి కనీసం .........

(అంతరాయం)

అధ్యక్షా, బిఏసిలో ఉన్నదే జరుగుతుందనడానికి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నీవేమైనా నిలబెట్టావా, చెప్పిన అనేక విషయాలను పూర్తి చేశావా అని అడగటానికి వీలు లేదా? అందుచేత మీరు అక్కడ కూర్చోవడానికి అర్హులు కాదని చెప్పడానికి మాకు హక్కు లేదా? ఈ విషయాన్ని మీరు గమనించండి. బిఏసిలో ఉన్నది ఉన్నట్లుగా పార్లమెంట్‌లో 15-20 రోజులపాటు సమావేశాలు జరిగాయి. 15-20రోజుల్లో కనీసం సస్పెండ్ చేయలేదు. కాని ఇక్కడ ఇది చాలా బాధాకరం. చాలా విచారిస్తున్నాము. మీరందరిని సమభావంతో చూడటమే కాకుండా అవసరమైతే డెమోక్రటిక్ స్పిరిట్‌ని వారికి కలిపించి, అందరిని కలుపుకొని, సరిచేసుకొని పోయి, ఈ రోజు కాకపోతే రేపు ఈ విషయాన్ని ఈ సభలో మట్లాడుదామని సూచించాలి. మీరు క్వశ్చన్ అవర్ తరువాత రమ్మంటున్నారు. కానీ క్వశ్చన్ అవర్ తరువాత వచ్చినప్పుడు మీరెప్పుడైన అంగీకరించారా? క్వశ్చన్ అవర్ తరువాత వెంటనే అడ్జర్న్ చేసి పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీపోకడను చూసే ఈ పరిస్థితి వచ్చిందని తెలియజేస్తున్నాను. అందుకనే ఈ విషయాన్ని ప్రభుత్వం

పునారాలోచించాలి, మీరు ఒకసారి పునరాలోచించి సలహా ఇవ్వమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. అది కానీ తీరుకు మీ ఇష్టం, ప్రభుత్వ ఇష్టం. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్య వాదులు, ఆలోచనపరులు భారతదేశం, ఈ రాష్ట్ర ప్రజలందరూ ఈ విషయాన్ని గమనిస్తారని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ విషయాన్ని పునరాలోచించి ఈ విధానం మంచిది కాదని సరిచేస్తే చాలా సంతోషం. లేకపోతే నేను ప్రొటెస్ట్ తెలియజేస్తూ నేను కూడా వాకౌట్ చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేసే విధంగా ప్రవర్తిస్తోంది. ఢిల్లీలో పార్లమెంట్‌ని అడ్డుకున్న విధంగా ఇక్కడ రాష్ట్రశాసనసభను కూడా అడ్డుకోవాలనే ఉద్దేశంతో వారు పోడియంలోకి వచ్చినట్లుగా కనబడుతోంది. సభపట్ల గౌరవం ఉండాలి. మీ నాయకత్వంలో బిఏసి సమావేశం జరిగినప్పుడు చాలా అంశాలను లిస్ట్ ఔట్ చేశాము. ఈ అంశాన్ని బిఏసిలో వారెక్కడ మాట్లాడలేదు. మీ పరిధిలో ఉన్న అంశాన్ని సభలో ప్రస్తావించడానికి అవకాశం లేదు. వారు చాలా సీనియర్ సభ్యులు. వారు ఆ విషయాన్ని తీసుకువచ్చి, కేవలం సభ జరగకూడదు, సభలో చర్చ జరిగితే మేము తేలిపోతున్నాము, నిన్న మొత్తం ఏమి మాట్లాడలేకపోయాము, ప్రభుత్వం అప్పర్‌హ్యాండ్ అయిందని ఈ రోజు వార్తాపత్రికల్లో వచ్చింది. రాష్ట్ర ప్రజలందరూ ఈ విషయాన్ని మాట్లాడుకుంటున్నారు. ఇంకా, ఈ సభలో ఈ ప్రభుత్వాన్ని ఏమీ మాట్లాడలేమని అర్థమై, ఈ సభ జరగకుండా రాష్ట్రాన్ని, ప్రజలను, సభను తప్పు దోవ పట్టించేలా కాంగ్రెస్ పార్టీ ఈరోజు వ్యవహారం చేయడం నిజంగా చాలా దురదృష్టకరం. శాసనసభను జరపాలని మీరు ధర్నాలు చేశారు. చాలా అంశాలను చర్చించాలని బయట బిఏసిలో కూడా మాట్లాడారు. మీరు ఎంతసేపైనా మాట్లాడండి, మీరే అంశం లేవనెత్తిన మాట్లాడటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రభుత్వం చెబుతుండగా మేము సభను అడ్డుకుంటాము, సభను జరగనివ్వమనే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం చాలా దురదృష్టకరం.

**10.20 ఉ.** అదే విధంగా మమ్మల్ని సస్పెండ్ చేస్తారా అని పెద్దలు జానా రెడ్డిగారు మాట్లాడుతున్నారు. మమ్మల్ని ఎన్ని సార్లు సస్పెండ్ చేశారు. గతంలో జై తెలంగాణ అంటే మా కుర్చీ వద్ద ఉన్నప్పటికీ మమ్మల్ని సస్పెండ్ చేసి పంపించారు. కనీసం జై తెలంగాణ అని కూడా ఈ సభలో అననివ్వలేదు. తెలంగాణ పదాన్ని ఈ శాసన సభలో నిషేధించారు. ఇదే జానారెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు వారి ముందు మమ్మల్ని బయటకు తీసుకుపోతుంటే కూడా మాట్లాడని ఈ కాంగ్రెస్ నాయకులు ఈరోజు మాట్లాడుతున్నారు. ఉద్యమ సమయంలో పులిచింతల ప్రాజెక్టు కట్టద్దు నల్గొండ జిల్లాకు అన్యాయం జరుగుతుంది, పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ కట్టొద్దు తెలంగాణకు నష్టం జరుగుతుందని, తెలంగాణ కోసం సభలో తీర్మానం పెట్టాలని మా కుర్చీ వద్ద నిలబడి మాట్లాడినప్పుడు మమ్మల్ని సస్పెండ్ చేసి బయటకు పంపించినప్పుడు ఆరోజు మంత్రులుగా ఉన్నవారు ఒక్క మాట మాట్లాడకుండా ఈరోజు మాకు నీతులు చెబుతున్నారు. క్వశ్చన్ అవర్ అంటే 5 లేక 10 మంది సభ్యులది కాదు. ఇక్కడ ఉండే 119 మంది సభ్యులది. దాదాపు 97 మంది సభ్యులు వారి వారి నియోజక వర్గాలకు సంబంధించిన సమస్యల గురించి సభలో మాట్లాడాలి, ప్రశ్నించాలి, ప్రభుత్వం నుండి సమాధానం తీసుకురావాలని ఇంత మంది సభ్యులు వేచి ఉంటే, సభ జరగొద్దు ఢిల్లీలో ఒక్క రోజు కూడా సభ జరగకుండా ఆపాము, అసెంబ్లీలో కూడా ఆపుతామనే దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ వారు ఇక్కడికి వచ్చినట్లుగా చాలా స్పష్టంగా కనపడుతోంది. తప్పని సరి పరిస్థితిలో సస్పెండ్ చేశామే కాని మరొకటి కాదు. ఇతర సభ్యులను వెల్‌లోకి వెళ్లడానికి ప్రోత్సహించినందున బట్టి విక్రమార్క గారిని కూడా సస్పెండ్ చేయాల్సి వచ్చింది. గతంలో ఎంత మంది టి.ఆర్.ఎస్. ఎం.ఎల్.ఏ.లను ఏ రకంగా చేర్చుకున్నదో అందరికీ తెలుసు. 3సంవత్సరాలు సభా సమయం అయిపోయే వరకు నిర్ణయం తీసుకోకపోయినా ఎవరూ ఒక్క మాట కూడా మాట్లాడలేని పరిస్థితి ఏర్పడింది. తమరి నిర్ణయానికి మేమందరం కట్టుబడి ఉంటాము. అంతే గాని ఏదో ఒక రాద్ధాంతం చేసి, రచ్చ చేసి సభను తప్పు దోవ పట్టిస్తాం, సభ జరగకుండా చూస్తామంటే ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు. సభ చక్కగా జరగాలి, ప్రతి అంశం మీద చర్చ జరగాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి అంశానికి శాసన సభలో పరిష్కారం దొరకాలని ప్రభుత్వం కోరుకుంటోంది. వారు 15-20 రోజులు సభ జరగాలని అంటే 25-30 రోజులైనా సభ జరపడానికి సిద్ధంగా ఉన్నామని సభా నాయకుడు ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఎన్ని రోజులైనా సభ జరుపుకుందామని అంటే సభ జరగొద్దు, సభను అడ్డుకుంటామనే కాంగ్రెస్ పార్టీ ధోరణిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం అంతా సభలో చర్చ జరగాలని కోరుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం రచ్చ జరగాలని కోరుకుంటోంది. రచ్చ చేస్తే చూస్తూ ఊరుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. మీరు ఏ అంశం చర్చించినా సమాధానం చెప్పడానికి, చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

Mr. Speaker : Now Question Hour, చింతా ప్రభాకర్

(రేవంత్ రెడ్డి గారు మాట్లాడడానికి అవకాశం కోరారు)

## సభా కార్యక్రమము

నేను కుర్చీలో కూర్చోక ముందు నుండే ఇంటరప్ట్ చేసే పద్ధతి మంచిది కాదు. రేవంత్ రెడ్డి గారూ, బిజినెస్ జరుగడానికే సభ ఉన్నది. శాసన సభ స్పీకర్‌గా గౌరవ సభ్యులందరూ కోరుకునే బిజినెస్‌ను జరపాల్సిన బాధ్యత నా మీద ఉంది. దానికి భిన్నంగా ఇంటరప్ట్ చేయడమే లక్ష్యం అనుకుంటే మంచిది కాదు.

(ఈ దశలో రేవంత్ రెడ్డి, సండ్రా వెంకట వీరయ్య పోడియం వద్దకు వచ్చి బైటాయించి తెలుగుదేశం పార్టీకి కూడా మాట్లాడే అవకాశం అడిగారు. )

## ప్రభుత్వ తీర్మానము

## కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సభను అడ్డుకునే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టం. సభ అనేది చర్చ చేయడానికి ఉద్దేశించింది కాబట్టి, సభ జరగకుండా చేస్తే ప్రభుత్వం ఊరుకోడానికి సిద్ధంగా లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో

Speaker sir, with your permission, I beg to move:

“That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana State Legislative Assembly the following Members named by the Hob’ble Speaker be suspended from the service of the House for today:

Sri A. Revanth Reddy

Sri S. Venkata Veeraiah”

MR. SPEAKER: Motion moved. The question is:

“That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana State Legislative Assembly the following Members named by the Hob’ble Speaker be suspended from the service of the House for the day:

Sri A. Revanth Reddy

Sri S. Venkata Veeraiah”

(PAUSE)

(The motion was carried and the Members named by the Hob’ble Speaker were suspended from the service of the House for one day.)

I request the Members suspended to leave the House.

(The Members suspended were moved out of the House by Marshals)

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, పోడియంలోకి వచ్చిన సభ్యులను సస్పెండ్ చేసే అధికారి సభకు ఉంది. సభ ద్వారా సస్పెండ్ చేశారు. ఆ విషయం నేను ప్రశ్నించడం లేదు. కాని, వారు లేవనెత్తిన అంశం బయట న్యాయ స్థానాల్లో, పత్రికల్లో అక్కడక్కడా వస్తోంది. కాబట్టి, మీ అందరినీ నేను కోరేది ఒకటే ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ బద్ధంగా ఒక చట్టం చేసుకున్నాము. ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత శాసన సభకు ఉంది. ఆ చట్టాలను అమలు చేయడం కోసం అందరూ తొందరగా నిర్ణయం తీసుకుని చట్టాలను రక్షించాల్సిన, గౌరవించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది కాబట్టి, మీరు తొందరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ తరఫున నివేదిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ : స్పీకర్ పరిధిలో ఉంది. మేము ఆ దిశగా ప్రయత్నాలన్నీ చేస్తున్నాము. అదే సమయంలో హౌస్‌కి సంబంధించిన ప్రొసీడింగ్స్ విషయంలో బిఏసి ఉంది, మనందరం కలిసి నిర్ణయాలు తీసుకున్నాము. రెండవది నేను స్పీకర్‌గా నా కుర్చీలో కూర్చోక ముందే ఇంటరప్ట్ చేద్దామనే ధోరణి మాత్రం బాధాకరం. నేను వచ్చి నా సీట్‌లో కూర్చుని రెజ్యూమ్ అనే మాట అనక ముందే ప్లకార్డులు గౌరవ సభ్యులు చూపించడం నేను గమనిస్తున్నాను. అనివార్య పరిస్థితుల్లో చేసే విధానం వేరు, తప్పకుండా చేసి తీరదాము అనే ధోరణితో మొత్తం సభనే మేము అనుకున్న దిశలో తీసుకుపోదామనే ప్రయత్నాన్ని చేస్తే ఎవరూ సహకరించకూడదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

శ్రీ చింతా ప్రభాకర్ : అధ్యక్షా, రైతులకు సంబంధించిన ట్రాలీలు, ట్రాక్టర్లకు సంబంధించి నిరుద్యోగ యువత ఎక్కువ మంది ఆటోలు నడిపిస్తూ, దాని మీద వచ్చే అరకొర ఆదాయానికి సంబంధించి మూడు నెలలకు ఒకసారి ట్యాక్స్ కట్టే పద్ధతిని రద్దు చేసిన విషయం వాస్తవమేనా? ఒకవేళ రద్దు చేసినట్లైతే ఎంత మందికి లాభం జరిగింది, ఆ లాభాన్ని పొందిన ఆటో వాళ్లు ఎంత మంది, ట్రాక్టర్ల వారు ఎంత మంది? ట్యాక్స్ విషయంలో ప్రభుత్వం మీద పడుతున్న భారం ఎంత

ఈ విషయాలకు సంబంధించిన అంశాలు గౌరవ మంత్రిగారు సభకు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**10.30 ఉ.** శ్రీ దాస్యం వినయ్ భాస్కర్: రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న అసంఘటిత కార్మికవర్గాల్లో ఆటో కార్మికులు, ట్రాక్టర్లు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకొకసారి ట్యాక్స్ రూపంలో వీరికి వందలాది రూపాయల భారం పడుతున్నదని, ఒక మంచి సదుద్దేశంతో ట్యాక్స్‌ను మాఫీ చేసినందుకు వీరందరి పక్షాన గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రంగంలో ఉన్న కుటుంబాలు ఎన్ని? వీరికి ఆర్థికంగా ఎంత లాభాము జరిగింది. గతంలో సమైక్య రాష్ట్రంలో ప్రతి మూడు నెలల ఒకసారి ట్యాక్స్ కట్టలేని పరిస్థితుల్లో వీరందరూ ప్రైవేట్ ఫైనాన్స్ వారి వద్ద నుండి ఫైనాన్స్ తీసుకున్న సందర్భంలో ప్రైవేటు స్క్వైజర్స్ వీళ్లను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టారు. నేడు వారికి విముక్తిని కలిగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అనేక వర్గాలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. లక్షలాదిగా ఉన్న ఆటో రంగంలో వారికి ఏదైనా ప్రత్యేక ఆటో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి కొన్ని నిధులను కేటాయిస్తే, ప్రైవేటు స్క్వైజర్స్, ప్రైవేటు ఫైనాన్సర్స్ నుంచి విముక్తి పొందుతారు. ఈ విషయమై ఏమైనా ఆలోచనలు ప్రభుత్వం చేస్తోందో తెలపాలని మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు సీట్లు గల ఆటోలకు కనీసం రూ.440 నుండి 480వరకు ట్యాక్స్‌ను రద్దు చేశాము. వ్యవసాయ ట్రాక్టర్లకు రూ.240 నుండి 440వరకు మాఫీ చేయడం జరిగింది. ట్రాలీలకు రూ.300 మూడు నెలలకు ట్యాక్స్ రద్దు చేశాము. బ్యాటరీ, గ్యాస్, సోలార్‌తో నడిచే వాహనాలకు ఐదు సంవత్సరాల ట్యాక్స్ రద్దు చేయడం జరిగింది. 5,55,090 మందికి, రూ.97కోట్ల 9లక్షలు పెద్దమనసుతో గౌరవ ముఖ్యమంత్రి గారు ట్యాక్స్‌ను మాఫీ చేయడం జరిగింది. ఆటోల యజమానులు 3,45,971, ట్రాక్టర్ల యజమానులు 2,09,120 మందికి మాఫీ చేయడం జరిగింది. సొంతంగా ఆటోలు కొనడానికి ముందుకు వస్తారో వారికి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన

ప్రశ్న నెం. 2 (1969)

శ్రీ జి.కిషన్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్):– వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలుపరచడం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

(ఆ) రాష్ట్రంలో సదరు యోజన కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా;

(ఇ) సదరు యోజనను సమర్థవంతంగా అమలుపరచడం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ;

(ఈ) సదరు యోజనకు అర్హులైన రైతుల సంఖ్య ఎంత; రాష్ట్రంలో ఇప్పటివరకు లబ్ధి పొందిన రైతుల సంఖ్య ఎంత?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి): (అ) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎం.ఎఫ్.బి.వై.) పథకాన్ని 2016 ఖరీఫ్ కాలంలో అమలుచేసి 2016 రబీ కాలం వరకు కొనసాగించడమవుతున్నది. రాష్ట్రంలో పండించే అన్ని ప్రధాన పంటలను ఎంపిక చేయడమయింది. ప్రతి జిల్లాలో ఒక ప్రధాన పంటను ఎంపిక చేసి గ్రామాన్ని బీమా యూనిట్‌గా ప్రకటించడమవుతుంది. తక్కువ ప్రీమియం బిడ్ ప్రాతిపదికపై ఎంపిక చేసిన ఏజెన్సీలు పాల్గొనడానికి, అమలుపరచడానికి 16 ప్రధాన బీమా కంపెనీలను కేంద్ర ప్రభుత్వం జాబితాలో చేర్చింది. జిల్లాలలో వివిధ వ్యవసాయ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారాన్ని ప్రభుత్వం చేపట్టి వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, వ్యవసాయ అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లలో వివరాలను చర్చించింది. రేడియో, టీవీ చర్చలను ప్రసారం చేయడమయింది. మరియు రాష్ట్రంలోని రైతులకు ఇటువంటి కరపత్రాలను కూడా పంపిణీ చేయడమయింది.

(ఆ) లేదండీ.

(ఇ) పథకం విధివిధానాలను నిర్ణయించడానికి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ స్థాయిలలో కార్యకలాపాలను పర్యవేక్షించడం ద్వారా పథకాన్ని సమర్థవంతంగా అమలుపరచడానికి అవసరమైన అన్ని చర్యలను ఈ కమిటీలు చేపడతాయి.

(ఈ) 2016 ఖరీఫ్ కాలంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద 6.55లక్షల మంది రైతులను ఇందులో కవర్ చేయడం జరిగింది. (క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయి)

పి.ఎం.ఎఫ్.బి.వై. మార్గదర్శకాల ప్రకారం రుణం తీసుకున్న రైతులను తప్పనిసరిగా ఈ స్కీములో వర్తింపు చేయడమవుతున్నది.

రుణం తీసుకోని రైతులను వారి అభిమతం మేరకు వారికి స్కీమ్‌లో వర్తింపు చేయడమవుతున్నది.

శ్రీ జి.కిషన్ రెడ్డి: అధ్యక్షా, మన స్వతంత్ర్య భారతదేశంలో మొదటిసారిగా ఒక సమగ్రమైన పంటల బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇది రైతులకు ఒక వరం లాంటిది. వ్యవసాయ ఆధారమైన తెలంగాణ రాష్ట్రంలో మనమందరం ఉపయోగించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దేశ వ్యాప్తంగా 2016 ఖరీఫ్ నుంచి అమలు జరుగుతూ ఉంది. దురదృష్టమేమంటే ఇంకా మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ప్రభుత్వం అందించే రుణ మాఫీ ఎక్కడైతే సరిగా జరగలేదో, దాని కారణంగా కొత్త రుణాలు రాకపోవడం, రైతులు పూర్తి స్థాయిలో ప్రధాన మంత్రి పంటల బీమా యోజనను ఉపయోగించుకోలేకపోతున్నారని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమావేశాలు నిర్వహించారు. కాని సమావేశాలు పూర్తి స్థాయిలో కాకుండా తూతూ మంత్రంగా జరిగాయి. కొన్ని జిల్లాల్లో జిల్లా స్థాయి సమావేశాలు కూడా పూర్తి కాలేదు. లోకల్‌బాడీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయిలో ఉన్న రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు కాని, రైతు సంఘాలతో కాని గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పంటల బీమా ప్రాధాన్యతలను వారికి వివరించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కరవు, అకాల వర్షాలు, నకిలీ విత్తనాలు, పురుగుసోకి పంటలు వరుసగా నష్టపోతున్నాము. నేడు వ్యవసాయ వ్యయం పెరిగింది, సహాయం తగ్గింది. కనుక వ్యవసాయాన్ని మనందరం రక్షించుకోవాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనుక వెంటనే కొత్త రుణాలను ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గ్రామాల్లో చాటింపు వేయించి వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులను భాగస్వాములను చేసి గ్రామాల్లో పర్యటించే విధంగా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ప్రీమియమ్ చెల్లించేందుకు చివరి తేది డిసెంబరు 30. తక్కువ సమయం ఉంది కనుక పూర్తి స్థాయిలో పంటల బీమా పథకంలో రైతులను భాగస్వాములను చేయించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గతంలో రైతులు చెల్లించే ప్రీమియమ్‌ను గణనీయంగా కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఖరీఫ్ పంటలకు 2శాతం, రబీ పంటలకు 1.5శాతం, ఉద్యానవన పంటలకు 5శాతం వరకు కొన్ని వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం, వేల కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టడానికి, రైతులను, వ్యవసాయ రంగాన్ని ఆదుకోడానికి ముందుకు వెళుతున్నాము. కనుక ప్రధాన మంత్రి పంటల బీమా పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసే విధంగా రైతులను, ప్రజలను చైతన్య వంతం చేసే విధంగా మంత్రి గారు తెలియచేయాలని, రైతు సంఘాలు రాజకీయ పార్టీలందర్నీ భాగస్వాములను చేయించాలి. ప్రధానమైన విషయం ఇంకా చాలా మందికి రుణాలు అందలేదు. రైతులకు ఎంత రుణాలను అందించాలనుకున్నామో, ఎంత రీచ్ అయ్యామో మంత్రి గారికి తెలుసు. మహబూబ్‌నగర్ నుంచి నాన్ బ్యాంక్ రైతులు కొద్దిమంది రాత్రి నా వద్దకు వచ్చారు. పంట రుణాలకు సంబంధించి పంట రుణాలకు లోను రాకవారే సొంతంగా కట్టుకున్నారు. అధికారులు రైతులను అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారు.

**10.40 ఉ.** పంట రుణాలు బ్యాంకులో తీసుకోకుండా స్వంతంగా ప్రైవేటు అప్పులు చేసి వ్యవసాయం చేసుకున్నటువంటి రైతులకు ప్రీమియం చెల్లించే విషయంలో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి అటువంటి పరిస్థితి రాకుండా కఠినంగా అధికారులను ఆదేశించి ఎక్కడైన నాన్‌బ్యాంక్ రైతులు ఎవరైతే ఉన్నారో, వాళ్లను పూర్తి స్థాయిలో ఆదుకోవలసిన అవసరం ఉంది. వాళ్లు ప్రీమియం చెల్లించడానికి స్వచ్ఛందగా ముందుకు వస్తున్నారు. మాకు బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు. మా స్వంత డబ్బులు పెట్టి మేము వ్యవసాయం చేసుకుంటున్నాము. ప్రీమియం కూడా మేమే ఇస్తామని చెప్పి వాళ్లు ముందుకు వస్తున్నారు కాబట్టి ఆ రకమైనటువంటి రైతులను ఆదుకునే విధంగా మంత్రిగారు స్పష్టమైనటువంటి ఆదేశాలు అన్ని జిల్లాల యంత్రాంగానికి ఇవ్వవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.కె.లక్ష్మణ్: ఈ పథకం రైతులకు ఒక వరంలాంటిది. గత ప్రభుత్వాలు అనేక బీమా పథకాలు ప్రవేశపెట్టినప్పటికి, ఇంత తక్కువ ప్రీమియంతో ఎక్కువ పరిహారం రైతులకు వచ్చేటటువంటి ఏ బీమా పథకం కూడా స్వతంత్ర దేశంలో ఏ ప్రభుత్వం తీసుకోని నిర్ణయాన్ని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మొన్న భారీ వర్షాల వల్ల మొత్తం నాలుగు పంటలను రైతులు నష్టపోయారు. తెలంగాణలో ఉన్నటువంటి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రకృతి వైపరీత్యాల వలన, కరువు వల్ల, అతి వృష్టివల్ల నష్టపోయిన రైతులకు మనం ఉపశమనం కల్పించడానికి మన రాష్ట్రప్రభుత్వం ఎంత మేరకు ఇందులో రైతులను భాగస్వాములను చేసి పరిహారం ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నదని మా ప్రధానమైన ప్రశ్న. మంత్రిగారు జవాబు చెప్పారు. ఖరీఫ్

సీజన్‌లో ప్రారంభమైనటువంటి ఈ పథకం ఆరున్నర లక్షల రైతులకు ప్రీమియం చెల్లించామని చెప్పారు. వాస్తవంగా కేంద్రప్రభుత్వం ఐదున్నర కోట్ల రూపాయలు కేవలం తమవంతు వాటాగా ఈ ప్రీమియం చెల్లించడానికి, రాష్ట్రప్రభుత్వం తమ వాటాను దానికి జత చేసి రైతు మాత్రం కేవలం రెండు శాతం, ఒకటిన్నర శాతంతో ప్రీమియం చెల్లించే పరిస్థితిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు చెప్పిన విధంగా రుణాలను సకాలంలో చెల్లించకపోవడం వలన ఈ బీమాలో చాలా మంది రైతులు భాగస్వాములు కాలేకపోతున్నారు. విధిగా రుణాలు సకాలంలో మాఫీ జరిగినట్లయితే బ్యాంకులు మళ్లీ అప్పులు ఇచ్చినట్లయితే, విధిగా బ్యాంకులే ఆ రైతు పేరట ప్రీమియం కట్టుకునే పరిస్థితి ఉంది కాబట్టి ఈ రుణమాఫీ అనేక మంది రైతులకు ఒక గుదిబండగా మారింది కాబట్టి దాన్ని అధిగమించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పవలసినదిగా కోరుతున్నాను. నాకున్న సమాచారం మేరకు కనీసం 10శాతం రైతులను ప్రీమియంలో భాగస్వాములను చేయలేదు. బిజెపి పాలిత ప్రాంతాలను ఒకసారి పరిశీలిస్తే మహారాష్ట్రలో 66లక్షల మంది రైతులకు ప్రీమియం కట్టి ఆ యొక్క ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో భాగస్వాములను చేశారు. రాజస్థాన్‌లో 53లక్షలమంది రైతులను, అదే విధంగా మధ్యప్రదేశ్‌లో దాదాపు 38లక్షలమంది రైతులను ఈ రకంగా 50,60 లక్షల మంది రైతులను ఈ పథకంలో భాగస్వాములను చేశారు. గతంలో 50 శాతం పంట నష్టపోతే వారికి పరిహారం వచ్చేది. ఇప్పుడు మూడో వంతు పంట నష్టపోయినా కూడా ఆ పరిహారాన్ని కూడా చెల్లించడం జరుగుతుంది. పంట పండి కల్లానికి వచ్చిన 14రోజుల తర్వాత మళ్లీ వర్షం వస్తే అటువంటి పరిస్థితికి కూడా పరిహారం చెల్లిస్తున్నారు. ఇంత మంచి పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నది. ఎందుకు ఆరున్నర లక్షల మంది రైతులకే పరిమితం చేశారు. నేను ఇటీవల అన్ని జిల్లాలను పర్యటన చేసినప్పుడు కొంత మంది రైతులతో మాట్లాడినప్పుడు ఆ రైతులు మాకు ఈ పథకం గురించి కనీసం అవగాహన లేదని చెప్పారు. చోలా బీమా కంపెనీ 21 జిల్లాలకు అనుమతి ఇచ్చారు. మిగతా జనరల్ బీమా కంపెనీకి 9జిల్లాలు ఇచ్చారు. నేను ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాను పర్యటించినప్పుడు కనీసం ఏ ఒక్క రైతు కూడా ఈ పథకం గురించి నాకు అవగాహన లేదండి. ఏ ఒక్క అధికారి మాకు చెప్పలేదు. చెప్పి ఉంటే మేము ప్రీమియం కట్టే వాళ్లము కదా అని రైతులు చెబుతున్నారు. కాబట్టి విస్తరణ అధికారులు మండలాలు, గ్రామాల్లో లేకపోవడం వలన రైతులకు ఏమి తెలియడం లేదు. దయచేసి మీరు ఖరీఫ్‌లో ఎంత మంది రైతులు పంటలు వేస్తే ఆరున్నర లక్షల మందిని మాత్రమే మీరు భాగస్వాములను చేశారు. అదేవిధంగా రబీలో ఎంత మంది రైతులను లక్ష్యంగా పెట్టుకొని బీమా మీరు భాగస్వాములను చేయదలచుకున్నారు, అందుకోసం రాష్ట్రం తన వంతువాటాగా ఎంత బడ్జెట్‌ను మీరు కట్టడానికి సిద్ధంగా ఉన్నారో చెప్పవలసినదిగా నేను ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడం కొరకు రాష్ట్రప్రభుత్వం మూడు క్లస్టర్లుగా విభజించి, మూడు మూడు జిల్లాల చొప్పున పొందుపరచి కేవలం రెండు కంపెనీలకు మాత్రమే ఇచ్చింది. బజాజ్ రిలయన్స్ ఒకటి, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రెండవ కంపెనీ. ఒకవైపు దేశంలో 16కంపెనీలను గుర్తించగా మనం మాత్రం కేవలం రెండు కంపెనీలకే అవకాశం కలిగించాము. ఇప్పుడు కొన్ని కొత్త జిల్లాలు కూడా వచ్చాయి. పంట రుణం ఇచ్చేటప్పుడు రైతుకు ఏ బ్యాంకు రుణం ఇచ్చినా కూడా తప్పకుండా బీమాను ఆ బ్యాంకే కట్ చేసుకొని ఆ రైతుకు రుణం ఇచ్చే పద్ధతి అనాదిగా ఆనవాయితిగా మన దేశంలో వస్తున్నటువంటి విషయం. ఈ పథకం యొక్క ఉద్దేశం ఏమంటే ఒకవైపు ప్రభుత్వం రుణం ఇచ్చినా, ఇవ్వకపోయిన రైతులను బీమాలో భాగస్వాములను చేయడం కొరకు విస్తృత ప్రచారం ప్రభుత్వం ద్వారా చేయవలసినటువంటి అవసరం ఉండేది. ఆ రకమైనటువంటి ప్రయత్నం ఇప్పుడుకొంత లోపించింది. రుణం తీసుకున్నటువంటి ఆరున్నర లక్షల మందికి మాత్రమే వర్తింపచేయబడింది. వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులందరికి ఇందులో అవకాశం కలుగలేదు. వాళ్లందరిని ఏ రకంగా దీని పరిధిలోకి తీసుకొస్తామనేది చూడాలి. దీనితోపాటు ఇసుకమేట వేసినా కూడా ఈ పథకం వర్తిస్తుందని, పంట కల్లంకి వచ్చి మార్కెట్‌కి వెళ్లిన తర్వాత కూడా ప్రకృతి వైపరీత్యం సంభవించి అనేక సందర్భాల్లో మార్కెట్ యార్డ్‌లో వర్షం వచ్చి ధాన్యం నానిపోయినటువంటి సందర్భాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఈ పథకంలో పొందుపరచడం జరిగింది. అత్యంత ప్రాధాన్యత కలిగిన టువంటి ఒక బీమా పథకాన్ని రైతులందరికి వర్తింపచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, ఎన్.ఎ.ఐ.ఎస్., ఎమ్.ఎన్.ఎ.ఐ.ఎస్. అనే రెండు పథకాల స్థానంలో ఈ యొక్క ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగింది. గౌరవసభ్యులు కిషన్‌రెడ్డిగారు, ప్రభాకర్ రెడ్డిగారు, లక్ష్మణ్‌గారు రైతుల రుణాల విషయం గురించి మాట్లాడారు. ఖరీఫ్, రబీ అని రెండు పంటలు ఉంటాయి. లక్షలోపు రుణం ఉన్న రైతులు

ఒక్క సంవత్సరంలోపు కట్టవలసి ఉంటుంది. లక్ష నుంచి మూడు లక్షల రుణం ఉన్న రైతులు పావలా వడ్డీ కట్టాలి. ఖరీఫ్‌లో రుణం తీసుకున్న వారు మళ్లీ వచ్చే సంవత్సరం ఖరీఫ్‌లోనే రుణం తీసుకోవాలి. రబీలో తీసుకున్నవారు తిరిగి వచ్చే సంవత్సరం రబీలోనే తీసుకుంటారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో రుణాలు రూ.15205కోట్లను 22050 మందికి ఇచ్చాము. గత సంవత్సరం ఖరీఫ్‌లో 22073మంది లోన్ తీసుకున్నారు. ఇంచుమించు అదే రైతులు ఒక సంవత్సరంలోపు లక్షవరకు వడ్డీ లేని రుణం చెల్లించారు. మొత్తం ఖరీఫ్, రబీ కలుపుకొని రూ.19689కోట్లు రూపాయలు రైతులు రుణాలు చెల్లించడం జరిగింది. మొత్తం రైతుల సంఖ్య 2943534. రైతులకు రుణాలు ఇవ్వలేదనడానికి, అందలేదనడానికి ఇది ఉదాహరణ. ఇది మేము చెబుతున్నది కాదు. బ్యాంకుల వారీగా ఒక్కొక్క బ్యాంకు నుంచి ఏ జిల్లాలో ఎంత మందికి ఇచ్చారని మొత్తం చెప్పాను. ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొ రకమైనటువంటి వాతావరణం ఉంటుంది. ఇదివరకు రుణాలను తీసుకున్న వారికి అన్ని పంటలకు 30 సెప్టెంబర్‌న ప్రీమియం కట్టడానికి కటాఫ్ డేట్ ఉంటుంది.

**10.50 ఉ.** ఈ సంవత్సరం ఫసల్ బీమా యోజన క్రింద ఖరీఫ్‌లో అన్ని పంటలకు 10 ఆగస్ట్, అయితే కాటన్‌కు 14 జూన్, చిల్లీకి 9 ఆగస్ట్, ఆయిల్ పామ్‌కి 14 జూలై, స్వీట్ లైమ్‌కి 9 ఆగస్ట్, అంటే సెప్టెంబర్ 30వ తేదీన కట్టాల్సిన ప్రీమియం కటాఫ్ డేట్‌ను పంటల వారీగా తగ్గించాము. జూన్, జూలైలో మంచి వర్షాలు పడ్డాయి. మంచి వర్షాలు పడినప్పుడు ఎప్పుడైతే విత్తనం వేశారో అప్పుడు రైతు ఏమనుకుంటాడంటే అనేక సంవత్సరాల నుంచి ప్రీమియం కడుతూ వచ్చినా సకాలంలో ఎవరికి కూడా నష్టపరిహారం రాలేదు అందువల్ల ప్రీమియం కట్టడం అనవసరం అనుకుంటాడు. దానికి 12 సూత్రాలు, 12 లెక్కలు. ఇప్పుడు కూడా ఈ ఫసల్ బీమా యోజన పథకాన్ని నేను స్వాగతిస్తూ ఇంకా కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఆ మార్పులు ఏమిటంటే, కటాఫ్ డేట్‌లు మారిపోయినందున రైతులను ఆ కటాఫ్ డేట్‌లోపల తీసుకోలేకపోయాము. జూన్, జూలైలో మంచి వర్షాల కారణంగా అప్పటి వాతావరణ పరిస్థితుల కారణంగా చాలా మంది ప్రీమియం కట్టకుండా ఆగిపోయారు, కొందరు కడదామనుకునేంతలో కటాఫ్ డేట్ అయిపోయింది. 6 లక్షల 55వేల మంది 5లక్షల 59వేల హెక్టార్లలో ఏరియాను కవర్ చేస్తూ దాదాపు రూ.117 కోట్లను ప్రీమియంగా కట్టారు. గతంలో ఉన్న ప్రీమియంను 2 శాతం ఖరీఫ్‌కు, 1.5 శాతం రబీకి తగ్గించారు సంతోషం. ఇదివరకు ప్రభుత్వం ద్వారా గుర్తించబడ్డ గవర్నమెంట్ కంపెనీలే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకునే వాటికి ఇన్సూరెన్స్ ఇచ్చేవారు. ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలను ఇందులో ప్రోత్సహిస్తోంది. రిలయన్స్ కంపెనీ, బజాజ్ అలియన్స్, చోళ మండల్, ఎస్.బి.ఐ. జనరల్ ఇన్సూరెన్స్, ఇలా రకరకాల కంపెనీలను ప్రోత్సహిస్తున్నారు. వారు ఫసల్ బీమా యోజన మంచి పద్ధతని అన్నారు. పార్షియల్టీ మంచి పద్ధతి కాని అమలు చేయడంలో మాత్రం లేదు.

విలేజ్ యూనిట్, విలేజ్‌లో కూడా అన్ని పంటలు కాకుండా కేవలం ఎంపికైన పంటలనే తీసుకుంటారు. ఒక జిల్లాలో పది పంటలు పండించినా ఒక్కొక్క జిల్లాకు ఒక పంటను మాత్రమే తీసుకుంటారు. సభ్యులు గమనించాలి. వరంగల్ జిల్లాలో పత్తి, మేజ్, సోయాబీన్ వేశారు కానీ ఆ జిల్లాలో అన్ని పంటలకు ఇన్సూరెన్స్ రాదు, ఒకటే పంటకు వస్తుంది. విలేజ్ అగ్రి యూనిట్‌లో ఖరీఫ్ సీజన్‌లో ఆదిలాబాద్ జిల్లాకు సోయాబీన్ తప్ప వేరే పంటకు రాదు. కరీంనగర్ రైస్, ఖమ్మం జిల్లాలో రైస్, నల్గొండకు రైస్, వరంగల్‌కు రైస్, నిజామాబాద్‌కు రైస్, మహబూబ్ నగర్‌కు, రంగారెడ్డికి మేజ్, మెదక్ మేజ్ అంటే విలేజ్ యూనిట్‌గా ఈ పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టిన వారికి క్లైమ్ వస్తుంది. ఆ క్లైమ్ వచ్చేది ఒకటే క్రాప్‌కి విలేజ్ యూనిట్, మిగతా క్రాప్‌లకు మండల యూనిట్, మండల యూనిట్ అయినా, విలేజ్ యూనిట్ అయినా ఏ రకమైన నష్టపరిహారం వస్తుందో సభ్యులకు చెబుతాను. ఒక గ్రామంలో వెయ్యి ఎకరాలు ఉంటే ఆ వెయ్యి ఎకరాలలో నాలుగు శాంపిల్స్‌ను ర్యాండంగా తీసుకుని, దాన్ని ఏవరేజ్ చేస్తారు. నష్ట పరిహారాన్ని అక్కడ ఫిక్స్ చేయరు. మళ్లీ అదే గ్రామంలో గత 5 సంవత్సరాల నుంచి పండిన పంటను ఏవరేజ్ చేస్తారు. గతంలో తీసుకున్నటువంటి శాంపిల్‌ను ప్రతి సంవత్సరం తీసుకుంటారు. గత సంవత్సరం తీసుకున్న 5 శాంపిల్స్‌ను ఏవరేజ్ చేస్తారు, ఉదాహరణకు 5 సంవత్సరాల ఏవరేజ్ వెయ్యి కిలోలు వచ్చిందనుకోండి దాంట్లో 80 శాతం మాత్రమే గ్యారంటీ, ఈ 4 శాంపిల్స్‌ను తీసుకొని ఒకవేళ 400 కిలో గ్రాముల పంట వచ్చింది అంటే వెయ్యి కిలోల్లో 800 కిలోలనే గ్యారంటీ తీసుకొని 400 కిలోల్లో 50 శాతం మాత్రమే క్లెయిమ్ సమ్ ఇన్స్యూర్‌లో వస్తుంది. ఈవిధంగా మండలానికి ఒక పద్ధతి. కాబట్టి ఈ యొక్క నాలుగు శాంపిల్స్ తీసుకోవడం, తీసుకొన్న శాంపిల్స్‌ను ఏవరేజ్ చేసి మన 5 సంవత్సరాల ఏవరేజ్ తీసుకొని దీనికి ముడి పెట్టడం, ఈ యొక్క సిద్ధాంతంలో చాలా మంది రైతులు కవర్ కాలేదు. ఒక జిల్లాకు ఒకటే పంట. రబీలో విలేజ్ యూనిట్‌కు వెళితే ప్రధాన మంత్రి ఫసల్ యోజన బీమా క్రింద అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ 2.9 సబ్సిడీ, బజాజ్ 7.7, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ 3.3, ఇక్కడ మళ్లీ క్లస్టర్ 1,2,3.

ఈవిధంగా రకరకాల కంపెనీలు రకరకాల ప్రీమియంలు. లక్ష్మణ్ గారు, ప్రభాకర్ గారు ఫార్మర్ యూనిట్ చేయాలని అన్నారు. ఎక్కడైతే వడగళ్ల వాన, వాటర్ లాగింగ్, ల్యాండ్ స్లైడింగ్, ఫోర్ట్ హార్వెస్టింగ్ ఉంటాయో అక్కడ వీటిని ఫార్మర్ యూనిట్‌గా పరిగణించారు. ఆ ప్రాంతం నష్టపోయిన దగ్గర సర్వేయర్ వెళ్లి సర్వే చేసి ఆ నష్టపరిహారాన్ని నివేదిస్తే ఆ సర్వే ప్రకారం వచ్చిన పర్సెంట్ ప్రకారం సమ్ ఇన్స్యూర్‌లో రైతుకు నష్టపరిహారం రావడం జరుగుతుంది. రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టమనే ప్రోత్సహిస్తున్నాము, అలాగే రుణాలు కూడా ఇచ్చామని తెలియచేస్తున్నాను.

## పర్యాటక కేంద్రంగా భువనగిరి కోట

ప్రశ్న నెం.13 (2044)

సర్వశ్రీ పైళ్ల శేఖర్‌రెడ్డి (భువనగిరి), వేముల వీరేశం (నక్రేకల్), గాదారి కిశోర్‌కుమార్ (తుంగతుర్తి)– గిరిజన సంక్షేమ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వం చారిత్రాత్మక భువనగిరి కోటను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ కోట వద్ద రోప్‌వే నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా వుందా;

(ఈ) అయితే, సదరు ఉద్దేశం నిమిత్తం అవసరమైన నిధుల పరిమాణం ఎంత ;

(ఉ) ఈ పనులను ఎప్పటిలోగా పూర్తిచేయడమవుతుంది ?

గిరిజన సంక్షేమ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఎ. చందూలాల్): (అ) అవునండీ.

(ఆ) భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ భువనగిరి కోట వద్ద "పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి" ప్రాజెక్టును రూ.499.50 లక్షలతో మంజూరు చేసి, 2011–12 సంవత్సరానికి రూ.399.60 లక్షలను విడుదల చేసింది. విడుదల చేసిన మొత్తంతో క్రింది పనులను చేపట్టడమయింది.

(i) కోట గోడలు, మెట్ల పునరుద్ధరణ, టాయిలెట్ బ్లాకు నిర్మాణం.

(ii) సాహస ట్రయల్

(iii) రెయిలింగ్ కార్యకలాపం కోసం తరగతి గది, చెయిన్ లింక్, ఫెన్సింగ్ సమాచార కేంద్రం, అప్రోచ్ రోడ్డు నిర్మాణం.

(ఇ) అవునండీ.

(ఈ) 25-7-2016 తేదీన ప్రకటించిన ఆసక్తి వ్యక్తీకరణ (ఇ.ఒ.ఐ.) ప్రకారం రోప్‌వే ప్రతిపాదన నిమిత్తం రూ.16.50 కోట్ల కోసం టెండర్లను స్వీకరించడమయింది.

(ఉ) 2019 నాటికి.

శ్రీ జి.కిషన్ రెడ్డి: వ్యవసాయ శాఖ మంత్రి గారు తప్పుడు సందేశం ఇస్తున్నారు.

(జి. కిషన్ రెడ్డి మరియు డా.కె.లక్ష్మణ్‌ల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారు మరియు లక్ష్మణ్ గారు ఇది చాలా మంచి సబ్జెక్ట్. వేరే ఫామ్‌లో రండి, డిస్కస్ చేద్దాము. క్వశ్చన్ అవర్‌లో ఇంతకు మించి ఎక్కువ ఆన్సర్ రాబట్టాలంటే ఎట్లా? తరువాత మాట్లాడదాము దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

11.00 ఉ. | శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇది పద్ధతి కాదు. ఉన్న స్కీమ్‌ను..............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు వేరే ఫార్మ్‌లో వస్తే డిస్కస్ చేద్దాము. చాలా మంచి సబ్జెక్ట్.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, రైతులకు ఇన్స్యూరెన్స్ ప్రీమియమ్ కట్టమని ప్రోత్సహించాము. ఆ విధంగా ఇన్స్యూరెన్స్ కట్టమని ప్రచారం చేసి ప్రోత్సహించాము. రైతులు కట్టకపోవడానికి కారణాలు చెప్పాము తప్ప ఇన్స్యూరెన్స్ కట్టవద్దని చెప్పలేదు, కట్టమనే ప్రోత్సహించాము.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రైతు రుణాలు చాలా తక్కువ మందికి వచ్చాయి. రైతులు బ్యాంక్ రుణాలు తీసుకోకుండా ప్రయివేటు లోన్ తీసుకుని వ్యవసాయం చేసుకునే వారిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చమని అడిగాము. దాని గురించి చెప్పలేదు. మంత్రిగారు మాట్లాడుతూ ఈ స్కీమ్ బాగాలేదు, ఉపయోగం లేదని అర్థం వచ్చే విధంగా చెప్పారు. సభలో మీరంతా విన్నారు కూడా. తక్కువ సమయంలో అందరికీ ఈ స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం చేయాలి. మేము ప్రభుత్వాన్ని విమర్శించలేదు. మంత్రిగారు స్కీమ్ బాగాలేదంటే ఎలా? పంటలను బీమా పథకంలోగా తీసుకురావాలనే ఆలోచన మంత్రిగారికి లేకపోతే ఎలా? మంత్రిగారు భేషరతుగా క్షమాపణ చెప్పాలి. రైతులకు తప్పుడు సంకేతాలు ఇచ్చారు. ఆయన క్షమాపణ చెప్పాలి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు నేను చెప్పినటువంటి సమాధానాన్ని సరిగా వినలేదు. విలేజ్ యూనిట్‌గా తీసుకోవడం వెల్‌కమ్ చేస్తూ పెట్టిన నిబంధనలను సడలించమని అన్నాను. గ్రామం యొక్క యూనిట్‌లో నాలుగు శాతం తీసుకోవడం, రైతు సమాచార శాంపుల్స్‌లో యావరేజ్ చేయడంలో తికమక ఉన్నది. వాటి నిబంధనలను సడలించమని చెప్పాను. ఫార్మర్ యూనిట్‌గా చేయడం, ఫసల్ బీమా యోజనను వెల్‌కమ్ చేస్తున్నాము, అందులో కొన్ని నిబంధనలను సడలించడానికి ప్రయత్నం చేద్దామని చెప్పాను. రుణాలకు సంబంధించి సంఖ్యతో సహా చెప్పాను. ఖరీఫ్‌లో రూ.10వేల కోట్లు ఇచ్చాము. రబీలో రూ.4400కోట్లు ఇచ్చాము. రైతుల రుణాలు ఇవ్వలేదు, పోతున్నాయి. రైతులు ఇన్స్యూరెన్స్ కట్టమని ప్రోత్సహిస్తున్నాము. దాని గురించి పాంప్లెట్ కూడా వేశాము. ప్రచారం బాగా జరిగింది. కటాఫ్ డేట్ గతంలో 30 శాతం అన్నది అందరికీ అలవాటు. కటాఫ్ డేట్ ముందు ఉండడం వల్ల రైతులు కట్టలేక పోయారు. జూన్, జూలైలో మంచి వర్షాలు పడ్డాయి. పంటలు బాగా పండుతాయని నమ్మకంతో ఉన్నారు. అందువల్ల ఇన్స్యూరెన్స్ కట్టడానికి రైతులు ముందుకు రారు. వర్షాకాలం బాగలేక, సీజన్ బాగ లేకపోతే రైతులు ఇన్స్యూరెన్స్ కట్టడానికి ముందుకు వస్తారు. ఎక్కడా రైతులను నిరాశ పరచలేదు. ఇన్స్యూరెన్స్ ప్రీమియమ్ కట్టమని ప్రోత్సహించాము. ఈ స్కీమ్ బాగుందని చెబుతూ దీనిలో కొన్ని సవరణలు చేయాలని చెప్పాను.

శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి: అధ్యక్షా, భువనగిరి కోట హైదరాబాద్‌కు చాలా దగ్గరలో ఉంది. దానిని పర్యాటక కేంద్రంగా చేయాలని ప్రభుత్వం ఆలోచనతో ఉంది. రోప్‌వేకు నిధులు రూ.5కోట్లు ఒకసారి, రూ.16 కోట్లని ఒకసారి అన్నారు. దీనికి సంబంధించి టెండర్స్ కాల్‌ఫర్ చేశారా? లేదా? ఎప్పటికి కంప్లీట్ అవుతుంది? భువనగిరి ఖిల్లా ఒక పర్యాటక బెల్ట్‌గా ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, కాలేజ్ స్టూడెంట్స్ ఒక అడ్వెంచర్ ట్రిప్‌కోసం అక్కడికి వస్తున్నారు. పూర్ణ, ఆనంద్ అక్కడే ట్రెయినింగ్ అయ్యారు. దానిని ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రిగారు వారికి రూ.50 లక్షలు ఇవ్వడం జరిగింది. దానిని అడ్వర్టయిజ్‌మెంట్ చేస్తే ఇంకా అభివృద్ధి అవుతుంది. అది ఎప్పుడు కంప్లీట్ అవుతుందో చెప్పాలి.

శ్రీ వేముల వీరేశం: ముఖ్యమంత్రిగారు భువనగిరి జిల్లాగా పేరు పెట్టారు. చాలా బాగుంది. భువనగిరి యాదాద్రి రెండు పక్కపక్కనే ఉన్నాయి. యాదాద్రి గొప్ప టెంపుల్‌గా డెవలప్ కావడం అనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన. యాదాద్రి, భువనగిరి రెండూ జంట నగరాలుగా అభివృద్ధి అవుతాయి. భువనగిరి కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ఆలోచన ఉంటే, ఏమేమి చేస్తున్నారో, వాటి వివరాలను చెప్పాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. భువనగిరి ఖిల్లా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దినా, అక్కడకు వచ్చే వారికి వాటర్ సప్లై చేసే ఫెసిలిటీకి సంబంధించి ఈ స్కీమ్‌లో ఉందా? ఉంటే ఆ వివరాలు చెప్పాలని కోరుతున్నాను. అక్కడకు వచ్చే వారికి పార్కింగ్ కూడా అవసరం ఉంది. పార్కింగ్‌కు సంబంధించిన స్థలం ఏర్పాటు చేస్తారా లేదా ? రోప్‌వేకు సంబంధించి ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. దానికి నిధులు కేటాయించారా? అది ఎన్ని రోజులలో పూర్తి చేస్తారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి కృషివల్ల యాదాద్రి టెంపుల్ సిటీగా నిర్మాణం కొనసాగుతున్నది. దానిపక్కన పది కిలోమీటర్ల దూరంలో భువనగిరి ఖిల్లా ఉంటుంది. భువనగిరి దాటి యాదాద్రికి వెళ్లాలి. హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్న టెంపుల్‌సిటీకి వెళ్లే వాళ్లంతా భువనగిరి ఖిల్లా సందర్శించే విధంగా మార్చాలని దానికి రోప్‌వే నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. గతంలో అనుకున్నదానికంటే బడ్జెట్ పెరుగుతుందని అన్నారు. ఆ విషయమై మంత్రిగారు స్పష్టత ఇవ్వాలి. ఒకవేళ పెరిగినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొండపైకి వచ్చే యాత్రికులకు వాటర్ ఫెసిలిటీ, టాయిలెట్స్ లేవు. ఆ ఫెసిలిటీస్ ఈ స్కీమ్‌లో కలిపి తీసుకుంటారా? డెవలప్‌మెంట్ అంటే రోప్‌వే నిర్మాణం ఒక్కటే తీసుకుంటున్నారా? లేక అన్నీ కలిపి తీసుకుంటున్నారా అనే విషయమై మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. చందూలాల్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి కోట ప్రపంచంలోనే ఏకైక పెద్ద శిలగా గుర్తించబడింది. ఎవరెస్ట్ శిఖరం ఎక్కడానికి ఇక్కడ నుండి ట్రెయినింగ్ తీసుకుంటారు. కోటలో కొన్ని చోట్ల శిథిలమవుతున్నాయి. వాటిని సంరక్షణ చేయడం లేదు. ఇటీవల నేను, మా అధికారులను తీసుకువెళ్లి పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించాను. రోప్‌వే నిర్మాణం కోసం రూ.16.50 లక్షలు టెండర్స్ పిలిచాము. నిర్మించడానికి అనుమతి మంజూరు చేయడం జరిగింది. అన్నీ అనుకున్నట్లుగా అయితే ఇది మంచి పర్యాటక కేంద్రంగా కాబోతోంది.

**11.10 ఉ.** గౌరవ ముఖ్యమంత్రి గారు యాదాద్రిని గొప్పగా అభివృద్ధి చేస్తున్నారు. అక్కడికి వచ్చే భక్తులు భువనగిరికి కూడా వచ్చే ప్రయత్నం చేస్తాం. భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ భువనగిరి కోట వద్ద పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి

ప్రాజెక్టును నాలుగు కోట్ల 99 లక్షల 50 వేల రూపాయలతో మంజూరు చేశారు. 2011-12 సంవత్సరానికి మూడు కోట్ల 99లక్షల 60 వేల రూపాయలను విడుదల చేసింది. విడుదల చేసిన మొత్తంతో ఈ క్రింది పనులను చేపట్టడమయింది.

| | | |
|---|---|---|
| 1. | రిసెప్షన్, సమాచార కేంద్రం అరైవల్ సెంటర్ | - 48 లక్షలు |
| 2. | పబ్లిక్ టాయిలెట్ బ్లాక్ | - 32 లక్షలు |
| 3. | సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ | - 20 లక్షలు |
| 4. | జాతీయ రహదారిపై హోర్డింగ్ ఏర్పాటు | - 95 వేలు |
| 5. | ఫోర్ట్ మరియు అప్రోచ్‌రోడ్డు విద్యుద్దీకరణ | |
| | అ. ఫోర్ట్ వాల్ విద్యుత్ అలంకరణ | - 37 లక్షల 57 వేలు |
| | ఆ. అప్రోచ్‌రోడ్ వెడల్పు, సుందరీకరణ | - 73 లక్షలు |
| 6. | ఫోర్ట్ వాల్ పునరుద్ధరణ | - కోటి రూపాయలు |
| 7. | మెట్ల పునరుద్ధరణ మరియు పటిష్ట పరచడం | - కోటి రూపాయలు |
| 8. | ల్యాండ్ స్కేప్ | - 39 లక్షలు |
| 9. | కోటకు వెళ్లే మార్గాలు | - 70 వేలు |
| 10. | చిల్డ్రన్స్ ప్లే ఏరియా | - 4 లక్షలు |
| 11. | చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్ | - 50 వేలు |
| 12. | అడ్వంచర్ ట్రయల్ | - 20 లక్షలు |
| 13. | కన్సల్టెన్సీ ఛార్జెస్ | - 23 లక్షల 78 వేలు |

స్వదేశీ దర్శన్ క్రింద వరంగల్, మహబూబ్‌నగర్ లకు నిధులు రావడానికి ప్రయత్నించి సఫలీకృతులం అయ్యాం.

## నూతన పట్టణాభివృద్ధి సంస్థలు

ప్రశ్న నం. 14( 2148)

సర్వశ్రీ మర్రి జనార్ధన్‌రెడ్డి (నాగర్ కర్నూల్), గంగుల కమలాకర్ (కరీంనగర్), బీగాల గణేష్(నిజామాబాద్), బానోత్ శంకర్ నాయక్ (మహబూబాబాద్), బి. సంజీవ రావు (వికారాబాద్):– సమాచార, సాంకేతిక, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో కొత్త పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

సమాచార సాంకేతిక, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) 31 జిల్లాలకు గాను 7 జిల్లాలు అంటే హైదరాబాదు, రంగారెడ్డి, మేడ్చల్ (మల్కాజ్‌గిరి), వరంగల్ (పట్టణ), వరంగల్ (గ్రామీణ), సంగారెడ్డి, యాదగిరి (భువనగిరి) ప్రస్తుతమున్న పట్టణాభివృద్ధి సంస్థల ద్వారా వర్తింపు అవుతున్నాయి. అందువల్ల మిగిలిన 24 జిల్లాల కోసం పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఇ) అతి కొద్ది సమయంలోనే ఏర్పాటు చేయడమవుతుంది.

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో కొత్త పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా, ఉంటే, ఆ వివరాలు ఇవ్వమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలు చేస్తారు? పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుతో ప్రజలపైన అదనపు భారం పడుతుందని అపోహలు ఉన్నాయి, అది వాస్తవమా? పట్టణాభివృద్ధి సంస్థలో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఏ విధంగా ఉంటుంది? ఎవరెవరు ఈ సంస్థలో సభ్యులుగా ఉంటారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి పేరిట చాలా మున్సిపాలిటీలలో, వాటిని ఆనుకున్న గ్రామాలలో సరైన ప్రణాళిక లేకుండా వెంచర్లు, లేఅవుట్లు పుట్టుకొచ్చాయి. వాటిపైన పట్టణాభివృద్ధి సంస్థలు ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంది? పట్టణాభివృద్ధి సంస్థలకు నిధులు ఏ విధంగా సమకూరుస్తారు? ఏమైనా ఆర్థిక సంస్థల నుండి రుణాలు తీసుకునే అవకాశం ఉందా? పట్టణాభివృద్ధి సంస్థల పరిధిని ఏ విధంగా నిర్ణయిస్తారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. కమలాకర్ : అధ్యక్షా, ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాట్లలో కరీంనగర్‌ను కూడా చేర్చినందుకు చాలా సంతోషం. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి మా కరీంనగర్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత పాలకులు, ప్రభుత్వాలు నగరాలను పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గణాంకాల ప్రకారం అర్బనైజేషన్ పెరిగింది. 2-3 శాతం అర్బనైజేషన్ పెరగడం చాలా సంతోషకరమైన విషయం. 20 సంవత్సరాలకు మాస్టర్‌ప్లాన్ తయారుచేసుకున్నాము. ఇప్పటికీ కొత్త మాస్టర్‌ప్లాన్‌ను తీసుకోలేదు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్‌కి సంబంధించి కొత్త సంస్థలు ఏర్పాటు చేసినప్పుడు, మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి మనం చూసినట్లయితే, గతంలో, 80 ఫీట్లు ఉండే

రోడ్లు ఇప్పుడు 100 ఫీట్లు అవుతాయి. కరీంనగర్‌లో పెద్దగా ఇబ్బంది లేదు కాని, ఎప్పుడైతే గ్రామాలకు వెళ్తామో ఆ గ్రామాలలో 30 ఫీట్ల రోడ్లకు మాత్రమే మాస్టర్‌ప్లాన్ జరిగింది. పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా కరీంనగర్‌తోబాటు, చుట్టూ 40 గ్రామాలు తీసుకుంటున్నట్లుగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. వెనువెంటనే పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తూ, కొత్తగా మాస్టర్‌ప్లాన్‌ను, ఆర్.టి.ప్లాన్.ను గూగుల్ మ్యాప్‌కు అనుసంధానం చేసుకుంటే ట్యాంపరింగ్ జరిగే అవకాశం ఉండదు. ఇంత మంచిగా అర్బనైజేషన్ చేసినా కూడా, ఇంకా ఇరుకు రోడ్లు ఉంటున్నట్లు మేము భావిస్తున్నాము. ఎక్కడా పెండింగ్ కమిటీ లేదు. కరీంనగర్ నగర పాలకసంస్థకు సంబంధించి ఇప్పటికీ పెండింగ్ కమిటీ ఇవ్వలేదు కాబట్టి ఏది రెడ్ జోన్, ఏది గ్రీన్ జోన్, ఏది అంబర్ జోన్ అనేది ప్రజలకు తెలియడం లేదు. ఎక్కడైతే రెడ్ జోన్ ఉందో అక్కడ అమ్మకాలు జరగకూడదు. కరీంనగర్ నగరంలో పెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసుకొని, రెడ్ జోన్, గ్రీన్ జోన్, అంబర్ జోన్‌ను ఏర్పాటు చేస్తే మాస్టర్ ప్లాన్ ఇంప్లిమెంట్ అవుతుంది. గ్రామ పంచాయితీలలో బహుళ అంతస్తులకు పర్మిషన్ ఇవ్వడం లేదు. ఇంతకు ముందు మున్సిపాలిటీ ప్రాంతంలో జీ+3 కి పర్మిషన్‌లు ఇవ్వడం జరిగింది. జీ +5, ఐ + 7, పర్మిషన్ కావాలంటే, డీ.టీ.సీ.పి.కి వెళ్లవలసి ఉంటుంది. పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తే, కరీంనగర్ నగరంలో అదే విధంగా మిగతా ప్రదేశాలలో ఎన్ని అంతస్తుల వరకూ పర్మిషన్ ఇవ్వగలుగుతారు. డీ.టీ.సీ.పి., రీజనల్ డైరెక్టర్ రోల్ ఏ విధంగా ఉంటుంది? ఎన్ని రోజులలో పర్మిషన్ ఇవ్వగలుగుతారు? కరీంనగర్ నగరం లో మున్సిపాలిటీల పరిస్థితి ఏమిటి? బెటర్‌మెంట్ ఛార్జీలు మున్సిపాలిటీలకు ఎంత కట్టాలి, పట్టణాభివృద్ధి సంస్థలకు ఎంత కట్టాలి? కరీంనగర్‌కు సంబంధించి వెనువెంటనే పెండింగ్ కమిటీ వేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారకరామారావు : అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డి గారు, కమలాకర్ గారు కొన్ని ప్రశ్నలు అడిగారు. ఇంతకు ముందు తమరికి విజ్ఞప్తి చేసినట్లు 24 కొత్త పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటుకు సంబంధించిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కరీంనగర్ విషయం తీసుకుంటే, కొత్తగా 61 గ్రామాలను ఇందులో చేర్చబోతున్నాము. అదే విధంగా నాగర్‌కర్నూల్‌ని తీసుకుంటే, 15 గ్రామాలను ఈ పరిధిలోకి రాబోతున్నాయి. రాష్ట్రంలో హైదరాబాద్ మెట్రోడెవలప్‌మెంట్ అథారిటీ, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ, వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉన్నాయి. వాటికి తోడుగా మరో 24 కొత్త అథారిటీలు రాబోతున్నాయి. 24 కొత్త అథారిటీల ద్వారా ప్రణాళికబద్ధమైన అభివృద్ధి జరగాలని, జనాభా, పట్టణాల విస్తీర్ణం ప్రణాళికా బద్ధంగా జరగాలి, ప్రజలకు మేలు జరగాలి, జరిగే మేలు హ్యాఫ్‌హాజార్డ్‌గా కాకుండా స్ట్రక్చర్డ్‌గా జరగాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది. కమలాకర్ గారు కోరినట్లు, జోనింగ్, పట్టణాల ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి సంబంధించి తప్పకుండా ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపు సంబంధిత శాసనసభ్యులతో అంటే ఏ నియోజకవర్గాలు వాటి పరిధిలోకి రాబోతున్నాయో, వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముందే అనుకున్నాము. అన్ని విషయాలలో కూలంకషంగా వారి ఇన్‌పుట్స్, ఫీడ్‌బ్యాక్ తీసుకుంటాము. డెవలప్‌మెంట్ ఛార్జెస్ విషయం కూడా ప్రస్తావించారు. “కుడా”, “హుడా”లలో ఏ విధంగా డెవలప్‌మెంట్ ఛార్జెస్ ఉంటాయో ఆ విధంగా కొత్తగా ఏర్పాటు చేసే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలలో కూడా ఉంటాయి. అల్టిమేట్‌గా ప్రజలకు దీని వల్ల మేలు జరగాలి తద్వారా అక్కడ మౌలిక వసతులు కూడా తొందరగా ఏర్పడాలన్న సదుద్దేశ్యంతో చేస్తున్నాము. ఈ కార్యక్రమానికి అందరి సహకారాన్ని కోరుతున్నాము.

## భారీ మోటారు వాహనాల కొరకు డ్రైవింగ్ స్కూళ్లు

ప్రశ్న నెం. 15 (1978 )

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):– రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఏమేని భారీ మోటారు డ్రైవింగ్‌స్కూళ్లు ఉన్నాయా;

(ఆ) అయితే, ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోని అట్టి స్కూళ్ల వివరాలు, వాటిని నియంత్రించే అథారిటీ వివరాలేమిటి;

(ఇ) ప్రభుత్వ రంగంలో అట్టి స్కూళ్లను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైని ఉందా?

రవాణా శాఖ మంత్రి ( శ్రీ పి.మహేందర్ రెడ్డి): అ. అవునండీ.

(ఆ) రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో 66 భారీ మోటారు డ్రైవింగ్ స్కూళ్లు ఉన్నాయి. ప్రభుత్వం ఎటువంటి డ్రైవింగ్ స్కూళ్లను నిర్వహించడం లేదు. వరంగల్ టి.ఎస్.ఆర్.టి.సి., ప్రధాన ప్రాంతీయ సిబ్బంది శిక్షణ కళాశాల, వరంగల్‌లోని ఆరేపలి జోనల్ సిబ్బంది శిక్షణ కళాశాలలు రెండు డ్రైవింగ్ స్కూళ్లను నిర్వహిస్తున్నాయి. రవాణా శాఖ నియంత్రణ అధికారిగా ఉంటుంది. ప్రైవేట్ రంగంలోని డ్రైవింగ్ స్కూళ్ల వివరాలు అనుబంధ రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) అవునండీ. కరీంనగర్ జిల్లా (ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లా) సిరిసిల్ల మండలం మండేపల్లి గ్రామంలో ఒక డ్రైవింగ్, శిక్షణ, పరిశోధన సంస్థను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

**11.20 ఉ.** శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్: అధ్యక్షా, దేశంలో మరియు రాష్ట్రంలో ఏ వార్తా పత్రిక చూసినా ప్రతిరోజూ ఒక లారీనో, ఒక బస్సో యాక్సిడెంట్‌కి గురవుతున్న విషయాలు చూస్తున్నారు. అవి కూడా కేవలం డ్రైవర్ తప్పిదం వల్ల అనేకమంది చనిపోతున్నారు. వీటన్నింటికి కారణం సరైన శిక్షణనిచ్చే డ్రైవింగ్ స్కూళ్లు లేకపోవడం. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న స్కూళ్లు పటిష్టంగా పనిచేయడం లేదు. ఒక వ్యక్తి డ్రైవర్ కావాలంటే లారీ డ్రైవర్ దగ్గర క్లీనర్‌గా పనిచేసి రెండు నెలల తరువాత ఆ క్లీనరే ఆ లారీని నడుపుతాడు. నడపడమే కాకుండా డ్రైవింగ్ వచ్చేసిందని లైసెన్స్ కూడా తీసుకుంటున్నందువల్ల యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. దీని గురించి సుప్రీం కోర్టు కూడా డ్రైవర్లకు లైసెన్స్ జారీచేసే ముందు స్కిల్ టెస్ట్ పెట్టాలని మార్గదర్శకాలను జారీ చేసింది. డ్రైవింగ్ స్కూల్లో డ్రైవింగ్ నేర్చుకున్నప్పటికీ స్కిల్ టెస్టు పాసైన తరువాతనే లైసెన్స్ ఇవ్వాలనే రూల్ పెట్టినప్పటికీ అది ఎక్కడా అమలు కావడం లేదు.

ఇవే కాకుండా లారీలకు పార్కింగ్ లాట్స్‌ను అలాట్ చేయాలనే నిబంధన ఉన్నది కాబట్టి పార్కింగ్ లాట్స్‌ను ఎక్కడ అలాట్ చేశారు, ఎన్ని అలాట్ చేశారు? ఔటర్ రింగ్‌రోడ్డు చుట్టూ హెచ్.ఎమ్.డి.ఏ. పరిధిలో మాస్టర్ ప్లాన్‌లో పార్కింగ్ లాట్‌ని చూపించారు. ఆటోనగర్‌లో కూడా పార్కింగ్ లాట్‌ని చూపించారు కానీ ఉపయోగం లేదు. ఒక లారీ నగరానికి రావాలన్నా బయటికి వెళ్లాలన్నా రోడ్డు పక్కన పార్కింగ్ చేసుకుంటున్నందున యాక్సిడెంట్లు అవుతున్నాయి లేదంటే ఇంకెక్కడైనా ఆపుకుంటే పోలీసులు ఇబ్బంది పెడతారు. కాబట్టి ప్రభుత్వం లారీల గురించి ఇప్పటివరకు నగరంలో ఎన్ని పార్కింగ్ లాట్స్‌ను అలాట్ చేశారు? సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం కంప్యూటర్ ద్వారా స్కిల్ టెస్టు పాస్ కావాలి, అది అమలు చేస్తున్నారా? మన రాష్ట్రంలో ఎన్ని భారీ వాహనాలున్నాయి? ఎన్ని నడుస్తున్నాయి? సుప్రీంకోర్టు ఆదేశాలను ఇప్పటివరకు అమలు చేయకపోతే ఎప్పటిలోగా అమలు చేస్తారు?

భారీ వాహనాలకు సంబంధించి ఈ రాష్ట్రం నుంచి 27 రాష్ట్రాలకు సింగిల్‌పర్మిట్ విధానం అమలులో ఉన్నది కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రం సింగిల్ పర్మిట్ విధానం లేదు. దీనిపైన మా ముఖ్యమంత్రి గారి అనుమతితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లి సింగిల్‌పర్మిట్ విధానానికి పర్మిషన్ ఇవ్వడానికి మా ఫైలు మీ దగ్గర పెండింగులో ఉన్నదని చెబితే ఈనెల 7వ తేదీన సంతకం చేసి పంపిస్తామని చెప్పడం జరిగింది. అక్కడి రవాణా శాఖ మంత్రిగారు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగారితో మాట్లాడి ఒక తేదీని ఖరారు చేసుకొని పని పూర్తి చేస్తామని చెప్పారు. అది ఎప్పటిలోగా అమలు చేస్తారు? దీనివల్ల 1 లక్షా 40వేల లారీల యజమానులు, సుమారు 70వేల డీసీఎంల యజమానులు, మరీ ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లో ఉండే వారు కూరగాయలు అమ్ముకోవాలన్నా, ఇంకొకటి చేయాలన్నా పర్మిట్ తీసుకోవాల్సి వస్తున్నది. అందువల్ల సింగిల్ పర్మిట్ విధానం అమలులోకి వచ్చినట్లైతే ఒకసారి పర్మిట్ తీసుకుంటే సంవత్సరం వరకు అది వ్యాలిడిటీ ఉంటుంది.

పార్కింగ్ లాట్స్ ఏర్పాటు గురించి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సరిగా ఉపయోగించుకుంటున్నారా? డ్రైవింగ్ స్కూళ్లకు కూడా కేంద్రప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. దీని గురించి కూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతున్నారనేది తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, దేశంలో, రాష్ట్రంలో చాలా మంది యాక్సిడెంట్లలో చనిపోవడానికి కారణం కొంతవరకు డ్రైవర్లకు సరైన శిక్షణ లేకపోవడం కూడా ఒక కారణం అవుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం సహాయంతో ప్రతి జిల్లాకు రూ.5 కోట్లతో డ్రైవర్లకు శిక్షణనిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత డ్రైవర్లకు శిక్షణనిచ్చే అతి పెద్ద కేంద్రాన్ని సిరిసిల్లలో రూ.17 కోట్లతో మొదలు పెడుతున్నాం. దాని ద్వారా సంవత్సరానికి 30వేల మంది శిక్షణ పొందిన డ్రైవర్లుగా బయటకు వస్తున్నారు.

గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు సింగిల్ పర్మిట్ విధానానికి సంబంధించి అడిగారు. సింగిల్ పర్మిట్ విధానం గురించి వారం రోజుల క్రితమే ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రిగారితో సమావేశం జరిపాం. మరొకవారం రోజుల్లోనే మరొక్కసారి సమావేశమై చర్చించి సమస్యను పరిష్కరిస్తాం. అదే విధంగా నేషనల్ హైవేల మీద లారీలకు పార్కింగ్ కోసం చాలాచోట్ల ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఎక్కడెక్కడ అవసరమున్నాయో గుర్తించి అటువంటి చోట్ల పార్కింగ్ లాట్స్‌ను కేటాయించడం జరుగుతుంది. అదే విధంగా మూసాపేట్‌లో, ఆటోనగర్‌లో లారీలకు పార్కింగ్ లాట్స్ ఉన్నాయి. ఔటర్ రింగ్‌రోడ్డు దగ్గర కూడా పార్కింగ్ లాట్ ఉన్నది కానీ కొంత స్థలం రింగ్‌రోడ్డు నిర్మాణంలో పోవడం మూలంగా కొంత ఇబ్బంది ఉన్నది. ఎక్కడైనా లారీ యజమానులు ముందుకొచ్చి ఫలానా దగ్గర

పార్కింగ్ పెట్టుకుంటామంటే కూడా అన్ని జిల్లాలలో ఎక్కడైతే లారీలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలున్నాయో వారందరికీ ఆ రకమైన ఏర్పాట్లు చేయడం జరుగుతున్నది. అంతేకాకుండా తెలంగాణ 31 జిల్లాలలో కూడా ఎవరైతే జిల్లా హెడ్‌క్వార్టర్‌లో ముందుకొచ్చి అయిదెకరాల భూమినిస్తారో అక్కడ డ్రైవర్లకు శిక్షణనివ్వడానికి కేంద్రప్రభుత్వం అందిస్తున్న రూ.5 కోట్ల సహాయంతో అన్ని జిల్లాలలో డ్రైవింగ్‌స్కూళ్లను ఏర్పాటుచేసి డ్రైవర్లందరికీ శిక్షణనివ్వగలిగితే యాక్సిడెంట్లను నివారించవచ్చు. కాబట్టి అన్ని జిల్లాలలో నూతనంగా డ్రైవింగ్ పాఠశాలలను ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్‌: అధ్యక్షా, కూకట్‌పల్లిలో ఉండే పార్కింగ్ ల్యాండ్‌ను గత ప్రభుత్వం ఒక మాల్‌కు అలాట్ చేసింది. దానికి బదులుగా ఔటర్‌రింగ్ రోడ్డు ప్రక్కన ఇంకొకస్థలమైనా కేటాయించాలి లేదంటే ఉన్న స్థలాన్నైనా పార్కింగ్ లాట్స్‌కు తిరిగివ్వాలి. మంత్రిగారు చెప్పినట్లుగా ఆటోనగర్‌లో కేటాయించిన స్థలం యాక్షన్‌ప్లాన్‌లో లేదు. కేవలం ప్లాన్‌లో మాత్రమే అలాట్ చేశారు. దీనికి వెంటనే ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టగలిగితే సుమారు అయిదారు వందల లారీలు నిలుపుకోవడానికి అవకాశముంటుంది కాబట్టి దీనిని వెంటనే అమలు చేయాలి. నేషనల్ హైవేలలోని నాలుగు ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నది. డ్రైవింగ్ స్కూళ్ల నిర్వహణ కేంద్రప్రభుత్వం నిధులతో అసోసియేషన్‌లు కూడా నిర్వహణ చేస్తే వారికి డబ్బులిస్తారనే ప్రతిపాదన కేంద్రంలో ఉన్నందున భారీ వాహనాల యజమానులను పిలిపించి వారిని ప్రోత్సహించి డ్రైవింగ్ స్కూళ్ల నిర్వహణ బాధ్యత వారికి అప్పజెప్పినట్లైతే ఇది సమర్థవంతంగా అమలు కావడానికి అవకాశముంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఇటీవల హైదరాబాదు నగరంలో ఐ.టి యాక్టివిటీ పెరిగిన కారణంగా ఐ.టిలో పనిచేస్తున్న కొన్ని వేల మంది అమ్మాయిలు నైట్‌టైం వారి డ్యూటీ అయిపోయిన తరువాత ఇంటికెళ్లడం గానీ, ఇంటి నుంచి ఆఫీసుకు రావడానికి గానీ వారు మహిళా డ్రైవర్లు ఉన్న క్యాబులనే ప్రిఫర్ చేస్తున్నారు. ఒక రకంగా రిక్వెస్ట్ కూడా చేస్తున్నారు. నా నియోజకవర్గమైన అంబర్‌పేటలో కొంతమంది అమ్మాయిలకు ప్రైవేట్ డ్రైవింగ్ స్కూళ్లలో డబ్బులు చెల్లించి ట్రైనింగ్ ఇప్పిస్తున్నాను. చాలా మంది అమ్మాయిలు డ్రైవర్లుగా రావడం కోసం ముందుకొస్తున్నారు. కాబట్టి ఐ.టి శాఖ మంత్రి గారిని, రవాణా శాఖ మంత్రి గారిని కోరేదేమిటంటే హైదరాబాదు నగరంలో మహిళలకు డ్రైవర్లుగా శిక్షణనిచ్చేందుకు ప్రత్యేక డ్రైవింగ్ స్కూళ్లను ఏర్పాటు చేయించాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను. ఎందుకంటే కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ రాజీవ్ ప్రతాప్‌రూఢి గారు ఇప్పటికే సిరిసిల్లలో ఒక యూనిట్‌ను మంజూరు చేశారు. హైదరాబాదు పరిసర ప్రాంతాలలో, మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఆ రకమైన డ్రైవింగ్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను. ఇవి చాలా వంది అమ్మాయిలకు ఉపయోగపడుతుంది. వీరికి కేవలం ఉపాధి దొరకడమే కాకుండా ఐ.టి సెక్టార్‌లో పనిచేస్తున్న అమ్మాయిలు ధైర్యంగా అమ్మాయి డ్రైవర్‌గా ఉన్నటువంటి క్యాబ్‌లలో వెళ్లడానికి ముందుకొస్తారు కాబట్టి ఆ రకమైన చర్యలు తీసుకోవలసిందిగా, దీని గురించి ఐ.టి శాఖ మంత్రి గారు కూడా జోక్యం చేసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు శ్రీనివాస్ గౌడ్ గారు అడిగిన మూసాపేట్ పార్కింగ్ ల్యాండ్ విషయంలో తప్పకుండా కోటి రూపాయలు కేటాయించి లారీల యజమానులతో కూడా సమావేశమై త్వరలో సమస్యను పరిష్కారం చేస్తాం. కూకట్‌పల్లిలోని స్థలానికి సంబంధించి కూడా త్వరలో పరిష్కారం చేయడానికి లారీ యజమానులను పిలిపించి మాట్లాడి ఇబ్బంది రాకుండా చూస్తాం. అదే విధంగా హైవేల మీద స్థలాలు ఎక్కడ వడితే అక్కడ ఉన్నాయి. స్థలాలు ఉన్నవారు ఎవరైనా ముందుకొచ్చి ప్రతిపాదన సమర్పిస్తే అక్కడ కూడా లారీ యజమానులతో మాట్లాడి ఆ స్థలాలను కేటాయిస్తాము.

సభ్యులు కిషన్ రెడ్డి గారు ఐ.టి. కంపెనీలలో పనిచేస్తున్న అమ్మాయిలకు మహిళా డ్రైవర్లు ఉన్న క్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి మహిళలకు శిక్షణనిచ్చేందుకు డ్రైవింగ్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని కోరిన విధంగా వారికి కూడా శిక్షణనివ్వడం జరుగుతుంది. అంతే కాకుండా హైదరాబాదు నగరంలోని హైటెక్ సిటీ ప్రాంతంలో మహిళలకు ప్రత్యేకంగా మహిళా డ్రైవర్లు ఉన్న కార్లను ఏర్పాటు చేయిస్తాము. మహిళలు డ్రైవర్లుగా శిక్షణ పొందేందుకు ఇంకా ఎవరైనా ముందుకొస్తే వారికి తప్పనిసరిగా సహాయం చేస్తాం.

11.30 ఉ.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

*2035-Q.- Sri Putta Madhukar:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether there is any proposal to construct bridge over River Godavari near Manthani to connect Manthani Constituency to National Highway;

(b) if so, the status of the peoposal?

Minister for Transport, Roads and Buildings (Sri P. Mahender Reddy):- (a) No, Sir.

(b) Does not arise.

*1984-Q.- Sri Srinivas Goud, V.:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any mechanism for having upto date data of irrigation sources;

(b) whether there is any set up at the divisional level to guide the farmers under WALTA Act to save ground water; and

(c) if not, whether there is any proposal to establish structural setup at divisional level with technical staff to guide the farmers in the light of several schemes taken up by the Government;

Minister for Panchayat Raj and Rural Development (Sri Jupally Krishna Rao):- (a) Yes Sir.

(b) Yes, The Government of Telangana have constituted Divisional authority vide G.O.Ms.No.24, PR&RD (RD) dept., dt: 15-03-2016 (for the erstwhile revenue divisiona of Telangana State) as per Rule 9 (1) of TS WALTA Rules, 2004 with RDO/Sub-collector as the Ex-officio Chairman and the Executive Engineer, RWS (having jurisdiction) as the Ex-officio Member Convener.

(c) Does not arise.

*2045-Q.- Dr. G. Chinna Reddy:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) the number of Women's Colleges under Government, aided and private managements in Telangana Districts outside Hyderabad, the intake of students in these colleges for the last 3 years;

(b) the number of lecturer posts, staff vacant in Government and aided colleges in 31 Districts of Telangana and the action taken to fill up these vacancies; and

(c) the action proposed against private degree colleges which are not complying with the rules and guidelines with regard to college campus, class rooms and labs, qualified teaching staff and other facilities?

Deputy Chief Minister (Education) (Sri Kadiyam Sri Hari):- (a) There are 21 Government, 4 Aided and 71 Private Un-aided Degree Colleges for Women, in Telangana State, outside Hyderabad.

The details of the Colleges and intake of the students in Government and Aided Degree Colleges for Women, for the last three years are placed as Annexure-I on the Table of the House.

**Annexure - I**

**Part-a**

**Government Degree Colleges for Women**

| Sl. No. | District | Total number of Government Degree Colleges for Women in Telangana State outside Hyderabad. | Total Intake of Students for the last three years | | |
|---|---|---|---|---|---|
| | | | 2014-2015 | 2015-2016 | 2016-2017 |
| 1. | Adilabad | GDC (W) Adilabad | 280 | 280 | 280 |
| 2. | Mancherial | GDC (W) Mancherial | 180 | 220 | 220 |
| 3. | Nirmal | GDC (W) Nirmal | 900 | 900 | 900 |
| 4. | Karimnagar | GDC (W) Karimnagar | 880 | 1310 | 1310 |
| 5. | Jagitial | GDC (W) Jagitial | 540 | 540 | 540 |
| 6. | Khammam | GDC (W) Khammam | 390 | 390 | 390 |
| 7. | Warangal (Urban) | GDC (W) Warangal | 960 | 960 | 1000 |
| 8. | -do- | Res. GDC (W) Madikonda | 0 | 0 | 160 |
| 9. | Mahabub-nagar | GDC (W) Mahabubnagar | 220 | 220 | 220 |
| 10. | -do- | GDC (W) Jadcherla | 220 | 220 | 220 |
| 11. | Jogulamba | GDC (W) Gadwal | 480 | 342 | 390 |
| 12. | Nagar-kurnool | GDC (W) Nagarkurnool | 600 | 600 | 600 |
| 13. | Wanaparthy | GDC (W) Wanaparthy | 344 | 266 | 346 |
| 14. | Medak | GDC (W) Medak | 210 | 210 | 210 |
| 15. | Sangareddy | GDC (W) Sangareddy | 1020 | 1020 | 1020 |
| 16. | -do- | GDC (W) Zaheerabad | 170 | 170 | 270 |
| 17. | -do- | GDC (W) Jogipet | 70 | 64 | 60 |
| 18. | -do- | SWR GDC (W) Budhera | 180 | 180 | 180 |
| 19. | Siddipet | GDC (W) Siddipet | 200 | 200 | 200 |
| 20. | -do- | GDC (W) Gajwel | 140 | 140 | 140 |
| 21. | Nalgonda | GDC (W) Nalgonda | 625 | 430 | 660 |
| | | **Total :** | **8609** | **8662** | **9316** |

**Aided Degree Colleges for Women**

| Sl. No. | District | Total number of Aided Degree Colleges for Women in Telangana State outside Hyderabad. | Total Intake of Students for the last three years | | |
|---|---|---|---|---|---|
| | | | 2014-2015 | 2015-2016 | 2016-2017 |
| 1. | Warangal (Urban) | ASM College for Women, Warangal. | 190 | 160 | 160 |
| 2. | -do- | SD (O) Mahila Kalashala, Warangal. | 300 | 300 | 300 |
| 3. | Nizamabad | Women's College, Nizamabad. | 240 | 258 | 240 |
| 4. | Kothagudem | SC Women College, Kothagudem. | 230 | 230 | 230 |
| | | Total : | 960 | 948 | 930 |

The details of the Colleges and intake of the students in Private Un-aided Degree Colleges for Women, for the last three years are placed as Annexure-II on the Table of the House.

**Annexure - II**

**Part-a**

**Private Un-Aided Degree Colleges for Women**

| Sl. No. | Name of the University | Total number of Degree Colleges for Women in Telangana State outside Hyderabad under Private Un-aided Managements | Total Intake of Students for the last three years |
|---|---|---|---|
| 1. | Osmania (Except Hyderabad) | 34 | 8710 |
| 2. | Kakatiya | 20 | 7675 |
| 3. | Mahatma Gandhi | 5 | 1110 |
| 4. | Telangana | 3 | 1200 |
| 5. | Palamuru | 1 | 160 |
| 6. | Satavahana | 8 | 2840 |
| | **Total :** | **71** | **21695** |

(b) The details of the cadre strength and vacancies in the Government and Aided Colleges in the State are as follows:

| Sl. No. | Management | Lecturer Posts | | | Non-Teaching Staff | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Sanctioned | Working | Vacant | Sanctioned | Working | Vacant |
| 1. | Government | 2761 | 1659 | 1102 | 1371 | 692 | 679 |
| 2. | Aided | 1686 | 474 | 1212 | 1615 | 539 | 1076 |

The action taken to fill these vacancies is as follows:

Apart from taking up promotions of eligible Junior Lecturers, 946 Contract/Minimum Time Scale Lecturers and remaining Guest Lecturers are working in the Government Degree Colleges. In the case of Private Aided Degree Colleges, there is a ban on filling up of the vacancies as per G.O.Ms.No. 35, Higher Education (CE) Deptt., dt. 27-3-2006, except for filling up the SC/ ST/ PH backlog vacancies. The Government has permitted to engage the Non-Teaching staff on Outsourcing basis in the vacancies in the Government Degree Colleges.

(c) The Private Degree Colleges are governed by the Affillation Regulations of the Universities concerned. Based on these Regulations, the Universities take necessary action for any non compliance of the norms prescribed.

*1926-Q.- Sri Dasyam Vinay Bhasker:- Will the Minister for Information Technology and Industries be pleased to state:

(a) the time by which the first phase of works of Mega Textile Park in Warangal, will be started;

(b) the extent of land required for the Textile Park and the extent acquired till now; and

(c) the amount proposed to be invested and the employment to be estimated to be generated?

Minister for Industries and Commerce (Sri K. Taraka Rama Rao):- (a) The land acquisition/ procurement under process. The Master planning is under process. Phase-I and works will be commenced in the second quarter of 2017.

(b) About 2000 acres required for development of Inegrated Textiles Park. Requisition filed for acquisition of 1000 Acres of land in Phase-I. As of now an extent of Acs. 876.31 gts., is given possession.

(c) Estimated Project Cost: Rs. 613.20 Crores

Investments is estimated : Rs. 11,586 Crores

Employment generation : 150,000 (likely)

*2037-Q.- Sarvasri Guvvala Balaraju, Gadari Kishore Kumar and Smt. Ajmeera Rekha:- Will the Minister for Energy and Scheduled Caste Development be pleased to state:

(a) the district-wise details of beneficiaries under Ambedkar Overseas Vidyanidhi Scheme;

(b) whether it is a fact that the Government has enhanced scholarship amount under this scheme;

(c) if so, the details thereof?

Minister for Energy (Sri Guntakandla Jagadish Reddy):- (a) The District wise details of beneficiaries under "Ambedkar Overseas Vidya Nidhi Scheme" are shown in the statement appended.

(b) Yes Sir.

(c) The Government have issued orders vide G.O.Ms.No. 22, SCD (Edn) Dept., dt. 10-06-2016, enhancing the financial assistance under Ambedkar Overseas Vidya Nidhi from Rs. 10.00 lakhs to Rs. 20.00 lakhs.

District wise details of No. of Beneficiaries

| Sl. No. | District | Year wise no of students benefitted | | | Total |
|---|---|---|---|---|---|
| | | 2014-15 | 2015-16 | 2016-17 | |
| 1. | Adilabad | 1 | 4 | 2 | 7 |
| 2. | Hyderabad | 13 | 34 | 18 | 65 |
| 3. | Karimnagar | 7 | 9 | 3 | 19 |
| 4. | Khammam | 5 | 10 | 0 | 15 |
| 5. | Mahbubnagar | 5 | 5 | 2 | 12 |
| 6. | Medak | 2 | 1 | 1 | 4 |
| 7. | Nalgonda | 5 | 13 | 9 | 27 |
| 8. | Nizamabad | 2 | 6 | 6 | 14 |
| 9. | Ranga Reddy | 33 | 41 | 25 | 99 |
| 10. | Warangal | 4 | 15 | 2 | 21 |
| | Total : | 77 | 138 | 68 | 283 |

MR. SPEAKER: All the remaining Questions are deemed to have been answered.

## ప్రభుత్వ బిల్లులు

### తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (రెండవ సవరణ) బిల్లు, 2016 (ప్రతిపాదించబడినది)

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, on behalf of the Chief Minister I beg to move:

"That leave be granted to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Second Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### తెలంగాణ జిల్లాల (ఏర్పాటు) (సవరణ) బిల్లు, 2016 (ప్రతిపాదించబడినది)

SRI MOHAMMED MAHAMOOD ALI (DEPUTY CHIEF MINISTER): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Districts (Formation) (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Districts (Formation) (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### కరీంనగర్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016, నిజామాబాద్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016, రామగుండం (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016 సిద్ధిపేట (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు, 2016, (ప్రతిపాదించబడినవి)

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR INFORMATION TECHNOLOGY): Sir, on behalf of the Minister for Home, I beg to move:

"That leave be granted to introduce the Karimnagar (Metropolitan Area) Police Bill, 2016."

"That leave be granted to introduce the Nizamabad (Metropolitan Area) Police Bill, 2016."

"That leave be granted to introduce the Ramagundam (Metropolitan Area) Police Bill, 2016."

"That leave be granted to introduce the Siddipet (Metropolitan Area) Police Bill, 2016."

MR. SPEAKER: Motions moved. Now, the question is:

"That leave be granted to introduce the Karimnagar (Metropolitan Area) Police Bill, 2016."

"That leave be granted to introduce the Nizamabad (Metropolitan Area) Police Bill, 2016."

"That leave be granted to introduce the Ramagundam (Metropolitan Area) Police Bill, 2016."

"That leave be granted to introduce the Siddipet (Metropolitan Area) Police Bill, 2016."

(PAUSE)

The Motions were adopted and the Bills were introduced.

### తెలంగాణ వెనుకబడిన తరగతుల కొరకు కమీషను (సవరణ) బిల్లు, 2016 (ప్రతిపాదించబడినది)

SRI JOGU RAMANNA (MINISTER FOR FOREST AND ENVIRONMENT, BACKWARD CLASSES WELFARE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Commission for Backward Classes (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## తెలంగాణ పురపాలక శాసనాలు మరియు పట్టణాభివృద్ధి సంస్థల శాసనాల (సవరణ) బిల్లు, 2016 (ప్రతిపాదించబడినది)

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Municipal Laws and Urban Development Authorities' Laws (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Municipal Laws and Urban Development Authorities' Laws (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016 (ప్రతిపాదించబడినది)

SRI K. TARAKARAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, on behalf of the Minister for Animal Husbandry, Fisheries, Dairy Development Corporation and Cinematography, I beg to move:

"That leave be granted to introduce Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## జీరో అవర్

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూరు): అధ్యక్షా, ఇటీవల బిసి కమీషన్‌ను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. దళితులను మరియు బీసిలపై ఆధారపడి జీవిస్తున్న ఉపకులాలు తెలంగాణలో చాలా ఎక్కువగా ఉన్నాయి. చాలా ఉపకులాల వారు ఇప్పటికి కూడా సంచార జీవితమే తమవృత్తిగా నమ్ముకొని జీవిస్తున్నారు. అలాంటి ఉపకులాల వారి విషయాల మీద ప్రతి సంవత్సరం చర్చకు వస్తోంది.బిసి ఉపకులాల్లోని రామ్‌జోగ్‌ల గురించి ఇదే అసెంబ్లీలో మాట్లాడటం జరిగింది. అలాగే దళితుల మీద ఆధారపడి జీవించే బుడిగ జంగాల లాంటి ఉపకులాలు వారు కులాల ధృవీకరణ పత్రాలు పొందడంలో చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా చాలా మండలాలు ఒక జిల్లానుంచి వేరొక జిల్లాకు మారినందున వారికి బాధలు మరీ అధికం అయ్యాయి. పింఛను, లోన్స్ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందడంలో వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని, దీనిని ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి వారికోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించి వారిని కులాల గుర్తింపు జాబితాలో చేర్చి వారికి అన్ని విధాల న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ జోగు రామన్న: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ చింతల రామ చంద్రారెడ్డి: అధ్యక్షా, జి.ఓ.నెం.58 ద్వారా ఇచ్చిన పట్టాల మరియు జి.ఓ.నెం .59 ద్వారా 10 శాతం మార్కెట్ విలువను చెల్లింపు విషయం. గత 30-40 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న పేద వాళ్లకు అంతకు ముందు ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వడం జరిగింది. అంతకు ముందు ఇచ్చిన పట్టాలను కాదని వారిని జి.ఓ. నెం.59 కిందకు తీసుకువచ్చి మార్కెట్ విలువలో 10 శాతం డబ్బులు కట్టమంటున్నారు. అంతకు ముందు 25 శాతంగా ఉన్నదానిని రెవెన్యూ శాఖ మంత్రి గారి దయతో ముఖ్యమంత్రిగారికి చెప్పి కొత్త జీ.ఓ. ప్రకారం 10 శాతంగా మార్చడం జరిగింది. కానీ, గత ప్రభుత్వాల్లో జి.ఓ.నెం.166 కింద ఎవరైతే అప్లై చేశారో వాళ్లకు ఆనాటి రేటు ప్రకారం కాకుండా ఈనాటి మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు కట్టమంటున్నారు. ఉదాహరణకు జూబ్లీహిల్స్ పక్కన స్లమ్‌లో ఉన్న వాళ్లకు కూడా జూబ్లీహిల్స్‌లో ఉన్న మార్కెట్ వ్యాలుని కట్టమంటే పేద ప్రజలు ఏ విధంగా ఆ డబ్బులు

కట్టగలరనే విషయంపై ఆలోచించాల్సి ఉంది. హైదరాబాద్ నగరంలోని యావత్ పేద ప్రజానీకం, నాగమణి కుంట, ముషీరాబాద్ నియోజకవర్గంలోని మరియు రాజ్‌భవన్ ముందు ఉన్న బస్తీల వారు తెలిసో తెలియకో గతంలో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వీళ్లందరిని జి.ఓ.నెం.59 కిందకు తీసుకువచ్చి మార్కెట్ విలువ ప్రకారం రేటుని కట్టమనడం చాలా ఇబ్బందిగా ఉంది. ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వానికి 200-300 కోట్ల రూపాయల ఆదాయం రావచ్చు......

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

**11.40 ఉ.**

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! میرا question ہوم منسٹر صاحب سے ہے۔ ضلع محبوب نگر میں کوسگی ایک مقام ہے۔ کوسگی میں پچھلے تین مہینے سے آئے دن communal forces کسی نہ کسی طریقہ سے problems create کر رہے ہیں۔ 13th اور 14th ڈسمبر کی درمیانی رات میں کوسگی کی درگاہ شریف میں ایک خنزیر یعنی pig کاٹ کر ڈالا گیا۔ اس کا مطلب یہ ہے کہ جتنے بھی communal forces ہیں، یہ تلنگانہ کے ماحول کو خراب کرنا چاہتے ہیں۔ اسی طرح کی شرپسندی تلنگانہ کے اور اضلاع میں بھی ہو رہی ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ وہ اس طرح کی چیزوں کو کنٹرول کرے۔ اکبرالدین اویسی صاحب کا فون آیا تھا میں نے متعلقہ ایس پی سے بات کی اور ہم نے سب کو سمجھایا کیونکہ ہم اس طرح کی چیزیں نہیں چاہتے۔ مگر میں یہ کہنا چاہتا ہوں کہ آپ لوگوں کو اس طرح کی چیزوں کو کنٹرول کرنا چاہئے اور law and order کو اچھے حساب سے رکھنا چاہئے۔ Thank you so much.

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): معزز ایم ایل اے صاحب نے جو کہا وہ نوٹ کر لیا گیا ہے۔

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సంవత్సరం చండీ యాగం చేయడం వలన కావచ్చు, అదృష్టం వలన కావచ్చు బ్రహ్మాండమైన వర్షాలు కురిశాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న శ్రీరాం సాగర్, నిజాం సాగర్ రిజర్వాయర్లలో నీళ్లు నిండి పొంగి ప్రవహించాయి. మా దురదృష్టం ఏమిటో కానీ డోర్నకల్‌లో సరైన వర్షాలు కురవలేదు. ముఖ్యంగా నర్సింగరావు పేట మరియు మరిపెడలో నీళ్లు లేవు. ఆరు మండలాల్లో వర్షాభావ పరిస్థితి ఉంది. నా నియోజక వర్గంలో ఎక్కువ శాతం మిర్చి, ప్రత్తి, వేరు శనగ పంటలు వేస్తారు. ఈ పంటలన్నీ ఎండిపోతున్నాయి. బావులు తీద్దామంటే గ్రౌండ్ వాటర్ లేదు. వర్షాకాలంలో మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు దయతలచి ఎస్.ఆర్.ఎస్.పి. కాలువ ద్వారా కొంత నీరు విడిచి పెట్టారు. కొన్ని కుంటల్లోకి నీళ్లు వచ్చాయి కాని, అవి కూడా ఎండిపోయాయి. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడిచి పెట్టారని విన్నాను. లోయర్ మానేరు డ్యాంలో నీరు వదిలిపెట్టి అక్కడి నుండి వర్ధన్నపేట నియోజక వర్గంలోని మైలారం రిజర్వాయరును నింపి మా నియోజకవర్గానికి నీరు వదిలిపెట్టి రైతులను ఆదుకోవాలని, ఎండిపోయిన పంటలను కాపాడాలని గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు సమాధానం ఇస్తాము.

శ్రీ ఆర్.కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లోని టీచర్ల నియామకాలకు సంబంధించి గత జనవరి లోపల 20రోజుల్లో టీచర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు వాగ్దానం చేశారు. ఇంత వరకు ప్రభుత్వ పాఠశాలలు గాని, ఎయిడెడ్ పాఠశాలలు గాని, కస్తూరిబా స్కూల్లో గాని, మోడల్‌స్కూళ్లల్లో, 6 కేటగిరీల రెసిడెన్షియల్ పాఠశాలల్లో దాదాపు 50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒకవైపు 5లక్షల మంది బియిడి, ట్రెయినీ, ఇతర ల్యాంగ్వేజ్ కోర్స్ ట్రెయినింగ్ చేసిన నిరుద్యోగులు రోడ్లమీద తిరుగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను అపాయింట్ చేయకపోవడం వలన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న భావన ప్రజల్లో వస్తుంది. పేద వర్గాలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను భర్తీ చేయమని సుప్రీం కోర్టు కూడా చెప్పింది. రాజ్యాంగంలో ఉంది. జిల్లాల విభజన అని, రేషనలైజేషన్ అని, కోర్టులో కేసు ఉందని ప్రభుత్వం ఒక్కోసారి ఒక్కో సాకు చెప్పి పదే పదే వాయిదాల మీద వాయిదాలు వేస్తూ రెండున్నర సంవత్సరాలు గడిపింది. కనీసం ఇప్పుడు చర్యలు తీసుకున్నా వచ్చే సంవత్సరానికైనా టీచర్ల భర్తీకి ఆస్కారం ఉంటుంది. ఇది ప్రజలకు సంబంధించిన సమస్య కాబట్టి, టీచర్ల పోస్టుల భర్తీ విషయమై ఒక డిబేట్ కూడా పెట్టవలసిన అవసరం ఉంది. నిరుద్యోగులు టెట్ పాస్ కాక, డి.ఎస్.సి. లేక ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులు చనిపోయారు. డి.ఎస్.సి. కోసం నిరుద్యోగులు రోజూ ఉద్యమాలు చేస్తున్నారు, రోడ్ల మీదకు వస్తున్నారు కాని, ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్టు కూడా లేదు. కేవలం నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వవలసిన అంశమే కాదు, పేద కులాల వారు చదివే ప్రభుత్వ పాఠశాలను నిర్వీర్యం చేస్తున్నారు. ఒక తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉందని కొఠారి కమిషన్ అన్నది. టీచర్లు లేని పాఠశాలల్లో భవిష్యత్తు నిర్ణయం అవ్వదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు ఆర్. కృష్ణయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా జవాబు పంపుతాము.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గంలో దుమ్ముగూడెం మండలం, పగిడిపల్లి వద్ద గోదావరి నది వద్ద ఎత్తిపోతల పథకం చేపట్టాలని ముఖ్యమంత్రి గారు భద్రాచలం

వచ్చినప్పుడు, ఇరిగేషన్ అంశంపై చర్చించినప్పుడు కూడా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. 35 గిరిజన గ్రామాలకు సంబంధించిన 25 ఎకరాలకు సాగును అందించే లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమం కాబట్టి ఇది చాలా ప్రాముఖ్యత కలిగినది. తమరి భూపాలపల్లి జిల్లాలో వెంకటాపురం మండలంలో చర్లవాగుపై చెక్ డ్యాం కావాలి. ఇది పూర్తిగా గిరిజన ప్రాంతం. ఈ ప్రాజెక్ట్ 5కోట్ల రూపాయలతో ప్రతిపాదన కలిగి ఉంది. చర్లవాగుపై చెక్ డ్యాం, ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ రెండు పనులు కనుక పూర్తి అయితే అటు కొత్తగూడెం, ఇటు భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన వెంకటాపురం బాగుపడతాయి. ఈ రెండు ప్రాంతాలు వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయాయి కనుక ఇప్పటికైనా పనులు పూర్తి చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటికిరెండున్నర సంవత్సరాల నుండి మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేదు. కోట్లమీద ఉన్న ప్రాజెక్ట్ కాబట్టి, మిషన్ కాకతీయ పనులు పూర్తి అయ్యే వరకు లిఫ్ట్‌లు గాని, చెక్‌డ్యాంలు గాని ఎండా కాలం లోపల పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు (పరిశ్రమల శాఖ మంత్రి): అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں شہر حیدرآباد میں کئی جگہوں پر سرکاری مدارس میں پانی کی سہولت نہیں ہے۔ اسی طرح آج کی تاریخ میں کئی primary schools, high schools and junior colleges میں furniture نہیں ہے اور طلباء نیچے بیٹھ کر پڑھتے ہیں۔ ان کے پاس carpet بھی نہیں ہے۔ اسی طرح کئی اسکولس میں پڑھانے کے لئے ٹیچرس نہیں ہیں۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): معزز رکن اسمبلی نے جو کہا ہے نوٹ کر لیا گیا ہے۔ اس کا جواب بھیج دیا جائے گا۔

11.50 ఉ. శ్రీ పుట్టా మధుకర్(మంథని): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో, రాష్ట్ర ఆవిర్భావం కోసం ఎంతో పని చేసిన వారు డప్పు కార్మికులు. తెలంగాణ సమాజానికి డప్పుతో సంబంధం ఉంది. ఇవాళ ఏ ఇంట్లో పెళ్లి జరిగినా, పోచమ్మను తయారు చేయనిదే, డప్పు వాయించనిదే పెళ్లి చేయరు. పోచమ్మను పెట్టాలంటే డప్పు ముఖ్యమైనది. తెలంగాణ గుండెచప్పుడు డప్పు. కనుక డప్పు వాయించే వారికి, చెప్పులు కుట్టేవారికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. డప్పు వాయించి ఎంతో మంది గుండెలను తాకిన వీరిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని పెన్షన్ అందించాలని, అందరి ఇళ్లలో దేవుడిలా నిలిచిన ప్రియతమ నాయకుడు కెసిఆర్ గారు వీరి గుండెల్లో నిలవాలని, వీరు లేనిదే తెలంగాణ సమాజం లేదనే విషయాన్ని మనం గుర్తెరగాలని ఈ విషయమై మంత్రి గారు ఆలోచన చేయాలని, ఈ విషయాన్ని ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి క్రిష్ణారావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. పరిశీలిస్తాము.

శ్రీ జి. విఠల్‌రెడ్డి (ముథోల్): అధ్యక్షా, నియోజకవర్గంలోని భైంసా పట్టణంలో వంద పడకల ఆసుపత్రి సుమారు 1994-95 సంవత్సరాల్లో నిర్మించబడింది. కాని ఇంత వరకు ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు, ఐ.సి.యూ. లేక రోగులు బాగా ఇబ్బందులకు గురౌతున్నారు. బ్లడ్ అవసరం ఉన్నప్పుడు బ్లడ్ దొరకకపోతే హైదరాబాద్‌కి, నిజామాబాద్‌కి పంపుతున్న సమయంలో, ప్రయాణించే మార్గంలోనే చాలా మంది రోగులు చనిపోతున్నారు. ఈ విషయంపై దయ ఉంచి ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్, ఐ.సి.యూ.ని నెలకొల్పే విధంగా చొరవ చూపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి క్రిష్ణారావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

శ్రీ బీగాల గణేష్: అధ్యక్షా, నిజామాబాద్ పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ పనులు జరుగుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిపాదనలు చేసి, ఎన్నో సంవత్సరాలుగా టెండర్లు పిలిచిన పని మొదలై ఐదు సంవత్సరాల క్రితం ఆగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 4లక్షల జనాభా ఉంది. ఐదు సంవత్సరాలుగా ఆగిపోయిన పనిని, ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఉన్న నిధిని రూ.28కోట్లకు పెంచి శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అయినప్పటికి వందశాతం సిటీ మొత్తం కవర్ కావడం లేదు. అన్ కవర్డ్ ఏరియాలకు ఎంత నిధిని ఇస్తే మొత్తం వందశాతం పని పూర్తౌవుతుందని అధికారులను అడిగినప్పుడు, వంద కోట్ల రూపాయల నిధులను అందిస్తే నిజామాబాద్ పట్టణం మొత్తం అండర్‌గ్రౌండ్ పనులు పూర్తౌవుతాయని తెలిపారు. కనుక మంత్రిగారు నిధులు ఇస్తే పనులను పూర్తి చేసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. తారకరామారావు (పంచాయితీరాజ్ శాఖ మంత్రి): అధ్యక్షా, అసంపూర్ణంగా మిగిలిన అండర్‌గ్రౌండ్ గురించి తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. స్పందిస్తాము.

جناب ٹی راجا سنگھ (Janab T.Raja Singh): صاحب! کچھ ہی دن پہلے نانک رام گوڑہ میں ایک عمارت گر گئی تھی جس کی وجہ سے گیارہ لوگوں کی جان چلی گئی تھی۔ میں ہمارے بلدیہ کے منسٹر صاحب سے یہ کہنا چاہوں گا کہ اس طرح کے غیر قانونی تعمیرات بلڈرس کے ذریعہ ہر اسمبلی حلقہ میں چل رہے ہیں۔ میرے حلقہ اسمبلی میں بھی بڑے بڑے نالے تھے، اب وہاں پر غیر قانونی طور پر چھ اور سات منزلہ عمارتیں تعمیر کی جا رہی ہیں۔ میں نے یہ بات ہمارے منسٹر صاحب کے علم میں بھی لائی تھی۔ کئی مرتبہ لوگوں کی شکایتیں ملنے کے بعد میں نے اپنے لیٹر ہیڈ پر کمشنر بلدیہ کے علم میں بھی اس بات کو لایا۔ وہ صرف ایک ہی جواب دیتے ہیں کہ ہم کیا کریں، ہمارے سسٹم ہی میں خرابی ہے۔ میں کہنا چاہتا ہوں کہ ہم ہمارے سسٹم کو صحیح کر سکتے ہیں۔ اگر ہم اپنے سسٹم کو صحیح نہیں کریں گے تو اسی طرح عمارتیں گرتی رہیں گی اور معصوم لوگوں کی جانیں جاتی رہیں گی۔ میں منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ نانک رام گوڑہ میں جب وہ عمارت گری تو اس وقت میں شہر میں نہیں تھا، میں نے میڈیا کے ذریعہ دیکھا کہ عہدیداروں نے اچھا کام کیا۔ اگر ان بلڈرس کے خلاف سخت قانون بنایا جاتا ہے اور ان کے خلاف سخت کاروائی کی جاتی ہے تو ہماری ریاست تلنگانہ میں کوئی بھی بلڈر غیر قانونی تعمیر کرنے سے پہلے دس بار سوچے گا۔ صرف ٹاؤن پلاننگ کے عہدیداروں کو سسپنڈ کرنے سے کام نہیں چلے گا، بلکہ ہمیں اپنے پورے سسٹم کو ٹھیک کرنا ہوگا۔ شکریہ۔

శ్రీ కె. తారకరామారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు రాజాసింగ్ గారు చెప్పినట్టుగా ఇల్లీగల్ బిల్డింగులపై చాలా కఠినంగా వ్యవహరించబోతున్నాము. ట్రిబ్యునల్ బిల్లును ఈ సభలో తీసుకురాబోతున్నాము. వారు తెలిపిన మిగతా వివరాలు నోట్ చేసుకున్నాము.

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు): అధ్యక్షా, ఆలేరు నియోజక వర్గంలోని కొలనుపాక గ్రామంలో వీరశైవాలయం చోళరాజుల కాలంలో చేపట్టిన నిర్మాణమని చరిత్ర చెబుతోంది. యాదగిరిగుట్ట నుండి చేర్యాలలో ఉన్న మల్లన్న దేవాలయానికి వెళ్లాలంటే, కొలనుపాకలో ఉన్న మందిరం దగ్గర నుంచి వెళ్లాలి. గతంలో రాతికట్టడంతో కట్టబడింది. ఈ దేవాలయాన్ని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ద్వారా పునరుద్ధరిస్తే చాలా బాగుంటుందని తెలియజేస్తున్నాను. ప్రజలు ఎవరైనా ఒక దేవాలయాన్ని దర్శించుకుంటే చుట్టుపక్కల ఉన్న దేవాలయాలను దర్శించాలనే సంకల్పంతో ఉంటారు. కనుక యాదగిరిగుట్టకు వచ్చిన భక్తులు కొలనుపాకను, మల్లన్న దేవాలయాలను సందర్శించాలనుకుంటారు. కనుక ఈ దేవాలయాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ పి. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, సునీతగారు తెలిపిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా జవాబు ఇస్తాము.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగామ): అధ్యక్షా, జనగామను జిల్లాగా చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. ఈ జిల్లాలో మూడు వందల ఎకరాలను టెక్స్‌టైల్ పార్కు నిమిత్తమై తీసుకుని, ఖాళీగా ఉంచారు. ల్యాండ్ అవేలబుల్‌గా ఉంది కనుక ఐటీని టేకప్ చేయాలని మనవి చేస్తున్నాను.

ఉస్మానియా యూనివర్సిటీలో అనేక మంది చదువుకుని విద్యావంతులైనవారున్నారు. కాని అందులో దాదాపు 1500 నుంచి 2000 ఇళ్లు అక్రమ నిర్మాణాలున్నాయి. వాటన్నిటినీ లిస్టౌట్ చేసి వారందరికీ రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చి పరిరక్షించాలని, లేకపోతే ఆ ప్రాంతం మొత్తం మేకలను, గొర్రెలను సాదుకుంటూ ఆ భూమి అన్యాక్రాంతం అవుతుంది.

గుడులకు, మసీదులకు కేటాయించిన భూములు చాలాచోట్ల ఆక్రమణలకు గురౌవుతున్నాయి. కనుక ఎవరైతే ఆక్రమణలకు పాల్పడుతున్నారో వారిపై ప్రత్యేకమైన చట్టం తెచ్చి వారందరిపై పి.డి యాక్ట్ పెట్టాలని మనవి చేస్తున్నాను.

దేవాదుల కెనాల్‌ను రైతులు ఇరువైపుల ఆక్రమించినందున మెయిన్‌టెనెన్స్‌కి ఇబ్బంది అవుతుంది. కనుక ఇరువైపుల దానిని డీమార్కేషన్ చేసి చెట్లు పెంచితే బాగుంటుందని కోరుతున్నాను.

మునిసిపల్ ఫుట్‌పాత్‌లపై నివసిస్తున్న వారికి జీవనోపాధిని చూపించి వారికి రెండు పడక గదుల ఇళ్లను కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. తారకరామారావు: అధ్యక్షా, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిగారు లేవనెత్తిన పలు అంశాలను నోట్ చేసుకున్నాము.

**12.00 మ.**

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, కొత్తగా ఏర్పాటైనటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పినపాక నియోజకవర్గంలోని సదరుగూడెం మండలంలో పులసవంత ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటిది. నిన్న భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారు ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ మిషన్ కాకతీయ ఫేజ్3లో కొత్త చెరువులను కూడా ఆమోదిస్తామని చెప్పారు. కొత్తగా ఏర్పడినటువంటి కరకుగూడెం మండలంలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కావాలంటే పులసవంత ఏరియా వద్ద పెద్ద వాగుపైన చెరువు నిర్మాణం చేపడితే దాదాపు 7గ్రామ పంచాయితీలు 60 గిరిజన గ్రామాలు పూర్తిగా కవర్ అవుతాయి. దాదాపు 12వేల ఎకరాలు సాగుకు వచ్చే అవకాశం ఉంది. ప్రాజెక్టు లేకపోవడం వలన వర్షాధారంపైన ఆధారపడిన మెట్టభూములు బీడు భూములుగా మారాయి. కాబట్టి పులసవంత ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా సి.లక్ష్మారెడ్డి (వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి): పాయం వెంకటేశ్వర్లు గారు ప్రస్తావించినటువంటి ప్రాజెక్టుకు సంబంధించినటువంటి అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం): అధ్యక్షా, నా నియోజక వర్గంలో ముఖ్యమంత్రిగారు పర్యటించినప్పుడు ముస్లీం మైనారిటీలకు షాదీఖాన కొత్తది కట్టడానికి ప్రామీస్ చేసి నాలుగుకోట్ల రూపాయలు నిధులు కూడా కేటాయిస్తామని చెప్పడం జరిగింది. మైనారిటీ శాఖ మాత్యులు దయచేసి .............

صاحب! یہ آپ کا جو related question ہے منسٹر صاحب نے شادی خانہ بنانے کا جو وعدہ کیا تھا، اس کے لئے زمین نہیں ہے کلکٹر اور آر ڈی او وقف بورڈ کو لیٹر لکھ کر دو تین مہینے ہو گئے ہیں۔ میری آپ سے گزارش ہے کہ جلد سے جلد اگر زمین دلا دی جائے تو وہاں پر مسلم اقلیتوں کے لئے شادی خانہ کا انتظام ہو جائے گا۔ میری گزارش ہے کہ آپ اس کو اپنے مہربانی نظر میں رکھیں۔

جناب محمد محمود علی (Janab Md.Mahamood Ali): معزز ایم ایل اے نے جو کہا اس کو نوٹ کر لیا گیا ہے۔ جواب بھیج دیا جائے گا۔

శ్రీ ఎమ్.సుధీర్ రెడ్డి (మేడ్చల్): నేను చెప్పే అంశం రెవెన్యూ శాఖకు సంబంధించినది. జవహార్ నగర్ అనేది హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న ప్రాంతం. ఎంతో మంది పేద ప్రజలు తెలంగాణ ప్రాంతంలో బ్రతుకు తెరువు కోసం, పొట్టకూటి కోసం వచ్చి ఇక్కడే ఇళ్లు కట్టుకొని ఉన్నారు. ప్రభుత్వం వారు మా యొక్క అర్జీని పరిశీలించి 311ఎకరాలు గ్రామకంఠంను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఇంకా 600 ఎకరాలల్లో గ్రామకంఠాలను ఏర్పాటు చేసినట్లయితే పేదలు ఇళ్లు కట్టుకోవడానికి ఇబ్బంది ఉండదు. లేకపోతే రెవెన్యూ వాళ్లు ఇతరులు రోజువచ్చి ఇళ్లు కూలగొట్టే ప్రమాదం ఉంది. కాబట్టి గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి మిగతా స్థలాన్ని కూడా గ్రామకంఠంగా డిక్లేర్ చేయవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

MR.SPEAKER: Now Tea break for 15 minutes.

(The House then adjourned at 12.04 p.m. for 15 minutes)

12.30 మ. (టీ విరామానంతరం సభ తిరిగి 12 గం. 33 ని.లకు ప్రారంభం అయింది.)

## లఘు చర్చ

## "రాష్ట్రంలో విద్యుత్తు పరిస్థితి" గురించి

MR.SPEAKER: Now short discussion on Power.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి (విద్యుత్ శాఖ మంత్రి): రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపైన చర్చ ప్రారంభించడానికి అవకాశమిచ్చిన మీకు మీ ద్వారా సభకు ధన్యవాదాలు. ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్‌ను అందిస్తూ, రైతులకు 6 గంటల నుండి 9 గంటలు విద్యుత్‌ను అందించడానికి కృషిచేసి, రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్ర ప్రజానీకం మనసుల్లో ఉన్న భయాందోళనలను పారద్రోలి ఒక గొప్ప విజయాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు అందించి, తెలంగాణ రాష్ట్రం ఒక విద్యుత్ విషయంలోనే కాదు అన్ని రంగాల్లో అద్భుతమైన వెలుగును తెచ్చుకునే అవకాశం ఉందని చెప్పి ఒక విశ్వాసాన్ని ఇచ్చిన ఎలక్ట్రిసిటీ బోర్డు మొత్తం జెన్‌కో కావచ్చు, ట్రాన్స్‌కో కావచ్చు పంపిణీ సంస్థలకు సంబంధించిన క్రింది స్థాయి సిబ్బంది నుంచి సి.ఎమ్.డి.ల వరకు ప్రతి ఒక్కరికి మొత్తం ఉద్యోగస్తులందరికీ నేను మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ ఈ చర్చను ప్రారంభిస్తున్నాను.

మన తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా కూడా పారిశ్రామికవేత్తలకు విశ్వాసమిస్తూ, ఇతర అన్ని వర్గాల ప్రజలకు విశ్వాసమిస్తూ, అందరూ మన వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి గారు చేస్తున్న కృషికి మొట్టమొదటిగా సహాయాన్ని అందించింది విద్యుత్ శాఖ. ఆ కృషిలో భాగస్వాములై రాత్రి, పగలు పని చేసి ఇంతటి విజయానికి కారకులైన కార్మికులెవరైతే ఉన్నారో వారు వారి జీవితాలను పణంగా పెట్టి, మిగతా సంస్థల్లోలా కాకుండా ప్రతి క్షణం ప్రమాదాన్ని ఎదుర్కొంటూ కూడా ఈ విజయాన్ని సాధించి ముఖ్యమంత్రి గారి నమ్మకాన్ని నిలబెట్టినందుకు వారందరి జీవితాలకు పూర్తిస్థాయి రక్షణ ఇవ్వాలని చెప్పి ముఖ్యమంత్రి గారు దాదాపు 20వేల మందికి పైగా ఔట్‌సోర్సింగ్ ద్వారా పని చేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించాలనే ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే 1,175 మంది జె.ఎల్.ఎమ్.లను కూడా క్రమబద్ధీకరించామని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి వాస్తవానికి 27 వందల మెగావాట్ల డిమాండ్ కొరతతో గృహ, ఇతర వినియోగదారులకు 4 గంటల నుంచి 8 గంటల వరకు రిలీఫ్ ఇవ్వగా పరిశ్రమలకు రెండు రోజుల పవర్ హాలిడేను ప్రకటించిన సందర్భం ఆనాడు ఉంది. అంతేకాదు సరైన ప్రణాళిక లేకపోవడంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మనకు ఇవ్వాల్సిన 53.89 శాతం విద్యుత్‌ను ఇవ్వకపోవడం వల్ల మనం దాదాపు 1,559 మెగావాట్ల విద్యుత్‌ను చేరుకోకపోవడంతో నష్టపోయామనే విషయం ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఉద్యమ సందర్భంలోనే ముఖ్యమంత్రి గారికి విద్యుచ్ఛక్తి మీద ఒక అవగాహన వచ్చింది. విద్యుత్‌ను ఈ రాష్ట్రం నుంచి తేవచ్చని, ఆ రాష్ట్రం నుంచి తేవొచ్చని కె.సి.ఆర్. గారు అలా ఎలా చెబుతున్నారు, వారు ఏమన్నా ముఖ్యమంత్రి గారేనా అని అడిగిన వారిని కూడా ఆ రోజు చూశాము.

తెలంగాణ రాష్ట్రం తప్పకుండా వస్తుందని, వచ్చిన రాష్ట్రంలో విద్యుత్‌ను ఏ రకంగా సరి చేసుకోవచ్చనే విషయంలో ఉద్యమ నాయకుడిగా ఆనాడు కె.సి.ఆర్. గారికి స్పష్టమైన అవగాహన ఉంది కాబట్టే, వెంటనే వారి ఆదేశాల ప్రకారం ఏమి చేస్తే విద్యుత్ రంగంలో మనం మంచి ఫలితాలను, విజయాలను సాధించవచ్చో అలాగే వారిచ్చిన ఆదేశాలను, సూచనలను తు.చ. తప్పకుండా పాటించడం ద్వారా మనం ఈ విజయం సాధించామని తెలియజేస్తున్నాను. అప్పటికే టి.ఎన్.డి. నష్టాలు 16.23 శాతం ఉంటే మనం తీసుకున్న కొన్ని చర్యల వల్ల మన సిబ్బంది రాత్రి, పగలు పని చేసి 15.09 శాతానికి ఆ నష్టాన్ని తగ్గించడం జరిగింది.

12.40 మ. అంతేకాకుండా లోడ్‌ను వంతుల వారీగా సరి చేయడం ద్వారా విద్యుత్‌ను 24 గంటలు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతోంది. జెన్‌కోలో ఇప్పటివరకున్న అవకాశాలను పూర్తిగా

ఉపయోగించుకొని ఉత్పత్తిని పెంచడం వల్ల విద్యుత్‌ను అదనంగా ఉత్పత్తి చేసుకోగలిగాము. దానితోపాటు స్వల్పకాలిక విద్యుత్ ఒప్పందం చేసుకోవడం ద్వారా అవసరాన్ని బట్టి మనం విద్యుత్ కొనుగోలు చేయడం జరుగుతోంది. తద్వారా వినియోగదారులపై ఎక్కువ భారంపడకుండా చూస్తున్నాము. తాత్కాలిక అవసరాలకు ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు చేయడం ద్వారా విద్యుత్‌ను సరైన పద్ధతులలో సరఫరా చేయగలుగుతున్నామంటే విద్యుచ్ఛక్తి అధికారులు సాధించిన విజయం . ఏ వినియోగదారుడికి కూడా 2014 నవంబర్ 20 తరువాత నుండి ఇప్పటి వరకు ఇబ్బంది లేకుండా విద్యుత్‌ను ఇచ్చాము కాబట్టి ఎక్కడా ఆందోళనలు జరగలేదు, కంప్లైంట్సు రాలేదు. మనం ఆనాటికి ఉన్న 2700 మెగావాట్స్ లోటును పూడ్చుకోవడానికి కొన్ని ప్రభుత్వ ప్లాంట్సు ద్వారా అదనంగా విద్యుత్ తీసుకురావడం జరిగింది. 600 మెగావాట్స్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుండి , సింగరేణి పవర్ ప్రాజెక్ట్ నుండి 1200 మెగావాట్స్, జూరాల నుండి హైడల్ ద్వారా 2040మెగావాట్స్, 30 మెగావాట్స్ పులిచింతల నుండి, సోలార్ ద్వారా 1000 మెగావాట్స్ విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసుకోగలిగాము. 99 మెగావాట్స్ పవన విద్యుత్ ద్వారా తీసుకోగలిగాము. వ్యవసాయానికి మినహాయించి మిగతా అన్ని వర్గాలకు ఇబ్బంది లేకుండా 24 గంటలూ విద్యుత్ అందిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేయగానే మొదటి నిమిషం చెప్పిన మాట ఏమిటంటే, ఈ రాష్ట్రం రైతాంగం ప్రధానంగా ఆనాటి పాలకుల చర్యల వల్ల అతి ఎక్కువగా నష్టపోయింది. ఒక వైపు ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వక పోగా, స్వంతగా కష్టపడి బోర్లు వేసుకొని, మోటర్స్ ఫిట్ చేసుకొని వ్యవసాయం చేయాలని ప్రయత్నం చేస్తుంటే విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేదు. గత పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్ల రైతాంగం బాగా దెబ్బతిన్నది. ఈ దేశంలో ఎక్కడ చూసినా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విద్యుత్ ఎక్కడ దొరికినా విద్యుత్‌ను తీసుకువచ్చి పంటపొలాలను కాపాడాలని ముఖ్యమంత్రిగారు ఆనాడు అన్నారు.

ఒక్క అరఎకరం పంట కూడా నష్టపోకుండా కరంటు సరఫరా చేయాలని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నాము. ఆ క్రమంలో ముఖ్యమంత్రిగారు చెప్పిన దానితో సంతృప్తి చెందకుండా మళ్లీ వేగాన్ని పెంచుతున్నాము. వారికిచ్చే ఆరు గంటలు సరిపోదని కనీసం తొమ్మిది గంటలైనా రైతాంగానికి విద్యుత్ ఇవ్వాలని ఆ దిశగా చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. దానికి సంబంధించి త్రీఫేజ్ సరఫరా చేయాలని చర్యలు ప్రారంభం చేశారు. తొమ్మిది గంటలు రైతులకు విద్యుత్‌ను అందిస్తున్న విషయాన్ని కూడా సభకు నేను గర్వంగా తెలియ చేస్తున్నాను. గతంలో రైతులు విద్యుత్ అవసరాల కోసం అప్లికేషన్ పెట్టుకుంటే వాటిని స్క్రీనింగ్ చేస్తూ కాస్త ఆలస్యం జరిగి పెండింగ్‌లో ఉండేవి. వాటి గురించి ముఖ్యమంత్రిగారు సమీక్ష చేశారు. పెండింగులో ఉన్న 94,700 అప్లికేషన్స్‌ని వీలైనంత మేరకు త్వరగా మార్చి వరకు అందరికీ కనెక్షన్ ఇవ్వడానికి ఏర్పాటు చేయమని చెప్పారు. కాని మే నెల వరకు ముఖ్యమంత్రిగారి ఆదేశాన్ని పాటించి రాష్ట్రంలో పెండింగులో ఉన్న రైతులకు సంబంధించిన వ్యవసాయ కనెక్షన్స్ ఇస్తామని సభ ద్వారా తెలియ చేస్తున్నాను.

అంతేగాకుండా గతంలో ముఖ్యమంత్రిగారి ఆదేశాలు పాటించి విద్యుత్‌ను కొనుగోలు చేసి ఇద్దామనుకున్నా సరఫరా వ్యవస్థ సరిగా లేని కారణంగా ఇవ్వలేకపోయాము. ఇప్పుడు వచ్చే డిమాండును దృష్టిలో పెట్టుకుని రబీ కాలానికి 90,500 మెగావాట్స్ డిమాండ్ వచ్చే అవకాశం ఉందని, ఆ డిమాండ్‌కు సరిపోయే విధంగా ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను సిద్ధం చేశాము. ఇప్పుడే రైతులకు సంబంధించి రూ.2300కోట్లు ఖర్చు పెట్టి ఈ వ్యవస్థలను అన్నిటిని సిద్ధం చేశాము. రాష్ట్రంలో 283 ఇ.హెచ్.టి. సబ్‌స్టేషన్స్, 2536 – 36 కె.వి. సబ్‌స్టేషన్స్, 597000 పంపింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్ పనిచేస్తున్నాయి. అదేవిధంగా సబ్‌స్టేషన్స్, లైన్స్, పబ్లిక్ ట్రాన్స్‌ఫార్మర్స్ నిర్మాణం చేస్తూ 148 ఎస్.పి.ఎమ్. షెడ్స్‌లో రైతులకు కావలసిన పద్ధతులలో నాలుగు శాతం పంపింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను రోలింగ్ స్టాక్ ఉండేలా మెయింటెయిన్ చేస్తున్నాము. ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్ అయితే పట్టణ ప్రాంతాలలో ఆరు గంటలలో, గ్రామీణ ప్రాంతాలలో 24 గంటల లోపు ఆ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను మార్చి కొత్త వాటిని అమరుస్తున్నాము.

గతంలో ట్రాన్స్‌ఫార్మర్స్ వైఫల్యాలు ముప్పై శాతం ఉండేవి. వాటిని మన సిబ్బంది మంచి పద్ధతులలో సరఫరా వ్యవస్థను పునరుద్ధరించడం ద్వారా పది శాతానికి తగ్గించడం జరిగింది. రెండు డిస్కమ్‌లలో 1,31,18,209మంది వినియోగదారులున్నారు. దానిలో దాదాపుగా 21 లక్షలు వ్యవసాయ వినియోగదారులున్నారు. వ్యవసాయ వినియోగదారులు మొత్తం పంపిణీలో 25 శాతం విద్యుత్‌ను వినియోగించుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. చిన్న కంప్లయింట్ రాకుండా సరఫరా అందరికీ పంపిణీ చేయడం జరుగుతుంది. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని తొమ్మిది గంటలు అందించడానికి కావలసిన పద్ధతిలో 6999 ట్రాన్స్‌మిషన్ సామర్థ్యం 132 కె.వి., 220 కె.వి. సామర్థ్యాన్ని పెంచడం, 50 ఇ.హెచ్.టి. సబ్‌స్టేషన్స్, 381 – 32 కె.వి. సబ్‌స్టేషన్స్, 1,22,884 పంపింగ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కొత్తగా వాటికి యాడ్ చేశాము.

రాష్ట్రం ఏర్పడ్డ తరువాత 1798 సర్క్యూట్ కిలోమీటర్స్ ఇ.హెచ్.టి. లైన్స్, 21954పంపిణీ లైన్స్‌ను ఇప్పుడున్న వ్యవస్థకు జత చేయడం ద్వారా సరఫరా సరైన పద్ధతిలో జరుగుతుంది. మణుగూరు, కొత్తగూడెం, దామరచర్లలో దాదాపు రూ. 37600కోట్ల పెట్టుబడితో 5080 మెగావాట్స్ థర్మల్ సామర్థ్యాన్ని జెన్‌కోకు జత చేయడం జరిగింది. రామగుండంలో పునర్విభజన చట్టం ప్రకారం ఎన్.టి.పి.సి. ద్వారా రావలసిన నాలుగువేల మెగావాట్స్, దానిలో ఇప్పటికే 800 మెగావాట్స్ రెండు ప్లాంట్స్ 1600 మెగావాట్స్ కెపాసిటీకి సంబంధించి పనులు ప్రారంభం అయ్యాయి. రాబోయే కాలంలో ఇప్పటివరకు చేసుకున్న అగ్రిమెంట్స్ ద్వారా 2017-18నాటికి 2200మెగావాట్స్ సౌర విద్యుత్‌ను దీనికి అనుసంధానం చేయడానికి ఉత్పత్తి ప్రారంభించడానికి అవకాశం ఉందని సభకు తెలియ చేస్తున్నాను.

**12.50 మ.** అధ్యక్షా, కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి మనకు ఉన్న వాటాలో ప్రతి నీటి చుక్కనూ వినియోగించుకునేందుకు లిఫ్ట్ ఇరిగేషన్స్ ప్రారంభించబోతున్నాము. అందుకు దాదాపు ఏడున్నర వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉందని, దానికి సరిపడా విద్యుత్ ఉత్పత్తికి, విద్యుత్ సరఫరాకి సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని నేను ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. రాబోయే 3-4 సంవత్సరాలలో దాదాపు రూ. 42 కోట్ల పెట్టుబడితో 400 కె.వి. సబ్‌స్టేషన్లు 18, 200 కె.వి. సబ్‌స్టేషన్లు 34, 132 కె.వి సబ్‌స్టేషన్‌లు 90, 33/11 కె.వి. సబ్‌స్టేషన్‌లు 935 ఏర్పాటు చేయబోతున్నాము. రాష్ట్ర అవసరాలను గుర్తు పెట్టుకొని అన్ని రకాలుగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని, దానికి సంబంధించిన ప్రణాళికలు తయారుచేయడం జరిగిందని సభకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ట్రాన్స్‌మిషన్ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఏదైతే టీఎస్ఐపాస్ ద్వారా ఒక మంచి సానుకూల పారిశ్రామిక విధానాన్ని తీసుకొచ్చిందో, దాని వల్ల పీక్ డిమాండ్‌గా భారీ పెరుగుదల నమోదయ్యింది. గతంలో చూసిన డిమాండ్‌కు, ఇప్పటి డిమాండ్‌కు తేడాను చూసినట్లయితే, దాదాపు రెండు వేల మెగావాట్లకు పైగా ఈ రెండు సంవత్సరాల కాలంలో డిమాండ్ పెరిగింది. 9.9.2016 నుండి ఇప్పటివరకూ 8,284 మె.వా. పీక్ డిమాండ్ రికార్డ్ అయ్యింది. అది ఇంకా పెరుగుతుంది. ఈ సంవత్సరం మార్చిలో ఆ డిమాండ్ బహుశ: 9500 మెగావాట్లకు చేరుకుంటుందని అంచనాకు వచ్చి, ఏ ఇబ్బంది రాకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇప్పటికే ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ సరఫరా పంపిణీ వ్యవస్థలకు సంబంధించి మనం సరైన పద్ధతులలో నిర్వహణ చేసుకోడం జరిగింది. కేంద్రం నుండి ఆర్.ఎ.సి, పి.ఎఫ్.సి. సంస్థలు ప్రధానంగా లోన్స్ మనకు ఇస్తున్నాయి. సదరు సంస్థల అధికారులు కూడా సంతోషంగా ముందుకు వచ్చి, 12 శాతానికి ఇస్తున్న వడ్డీని స్వచ్ఛందంగా 9.95 శాతానికి తగ్గించడం జరిగింది. ఆ విధంగా ప్రతి సంవత్సరం రూ.200 కోట్లకు పైగా వడ్డీ తగ్గుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా రైతులకు, ఇతర రంగాలకు సబ్సిడీ ఇస్తున్నారు. అందులో భాగంగా ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు రూ. 4584 కోట్లు సబ్సిడీగా అందిస్తున్నారనే విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం జంటనగరాలలో నిరంతర విద్యుత్‌ను అందించాలని లక్ష్యంతో రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే అన్ని ఉత్పత్తి కేంద్రాల నుండి కూడా హైదరాబాద్ నగరానికి లింక్ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ప్రపంచం మన వైపు చూస్తుంది. ఇది మంచి సేఫ్ అండ్ సెక్యూర్డ్ నగరం కాబట్టి ఇక్కడికి పారిశ్రామికవేత్తలు రావడం జరుగుతోంది. దానికి అనుకూలమైన పద్ధతులలో, ప్రపంచంలోని మిగతా నగరాలన్నీ పోటీపడే పద్ధతులలో విద్యుత్ సరఫరా ఉండాలని, ఒక్క నిమిషం కూడా కరెంట్ ఆగిపోకుండా ఉండడానికి హైదరాబాద్ చుట్టూ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో నిరంతర విద్యుత్‌ని అందించడానికి కావలసిన ట్రాన్స్‌మిషన్ లైన్స్, డిస్ట్రిబ్యూషన్ లైన్స్ అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్స్ అన్నింటినీ కూడా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా వినియోగదారులకు ఇంకా సేవలు మరింతగా అందించడం కొరకు ఒక మొబైల్ యాప్‌ను తయారుచేశాము. దాని ద్వారా బిల్‌ని తన ఇంట్లో ఉండి లేక ప్రయాణంలో ఉన్నా తెలుసుకునే అవకాశం ఉంది. ఆ విధంగా ఆ యాప్‌ను అభివృద్ధి చేయడం జరిగింది. బిల్లు మొత్తాన్ని, బిల్లింగ్ చరిత్రను తెలుసుకోవచ్చు. ప్రయాణంలో ఉండి కూడా బిల్లు చెల్లింపు చేసుకునే విధంగా, ఫిర్యాదులు, అంతరాయాలు వంటి అన్ని విషయాలు తెలుసుకోడానికి ఈ కొత్త యాప్‌ను తయారుచేసి వినియోగదారులందరికీ అందుబాటులో తేవడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని వర్గాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి ప్రయత్నం చేస్తున్నాము. రాష్ట్రం వెలుగుతూనే ఉంది, ఇంకా వెలుగుతూనే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది, విద్యుత్ రంగంతోబాటు మిగతా రంగాలలో ముందుకు వెళ్తుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షమైనటువంటి కాంగ్రెస్ పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి ఈ ప్రధానమైనటువంటి సబ్జెక్ట్‌ను చర్చించడానికి అవకాశం లేకుండా చేయడమంటే విచారించదగిన విషయం. మా సభ్యులు సస్పెండ్ అయి బయటకి వెళ్లారు. నేను సానుభూతిగా వారి వెంట ఉండవలసిన అవసరం ఉంది. సభ్యులు సస్పెండ్ అయినంతమాత్రాన ప్రజల సమస్యలకు ఆటంకం రాకూడదు. ప్రభుత్వ విధానాలను మేము తెలుసుకోవడమే కాదు, మేము ప్రశ్నించి ప్రభుత్వానికి గుర్తు చేయడమే కాదు. ప్రజల యొక్క బాధల్లో పాలు పంచుకోవాలనే సదుద్దేశ్యంతో, బాధ ఉన్నప్పటికీ, విచారం ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య స్ఫూర్తితో, ఈ సభలో గౌరవాన్ని నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో నేను ఈ డిబేట్‌లో పాల్గొనడానికి వచ్చానని గౌరవ అధ్యక్షుల వారికి తెలియజేస్తూ, దానితోబాటు నా బాధను కూడా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చెప్పిన దాంట్లో 1-2 విషయాలు గమనించాలి. ఏ ప్రభుత్వం అయినా, ఆ ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషి, వారు అనుసరించాల్సిన విధానం గురించి ప్రజలకు తెలియజేయాలి. ప్రజల అభిమానాన్ని పొందడమే కాదు, వారు సంతోషంగా ఉన్నారా లేదా గమనించాలి. మీరు చెప్పిన విషయాలు సంతోషం కలిగిస్తున్నాయని చెప్పడంలో కొంతవరకూ అభ్యంతరం లేదు. గత పాలకుల వల్ల నష్టపోయాము, గత పాలకుల మూలంగా ఈ వ్యవస్థ దెబ్బతిన్నది అని అంటున్నారు. దానిని నేను తీవ్ర నిరసన తెలియజెస్తున్నాను. ఆ విషయం గురించి ఈ సభకు, ప్రజలకు గుర్తుచేయడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఇటీవల కేంద్ర మంత్రి ఒక ప్రకటన చేశారు. ఇవ్వాళ భారతదేశం మొత్తం పవర్ విషయంలో సర్‌ప్లస్‌లో ఉందని అంటే ఒకసారి గమనించాలి. భారతదేశం మొత్తం సర్‌ప్లస్ ఉండడానికి నాటి పరిపాలన మూలమా కాదా, నాటి పరిపాలన పునాదా కాదా అనే విషయం గమనించాలి. రెండు, రెండున్నర సంవత్సరాల కాలంలో ఉత్పత్తి కేంద్రాలను స్థాపించి, ఉత్పత్తిలోకి తెచ్చిన ఉదంతం ఎక్కడైనా ఉందా అని అడుగుతున్నాను.

1.00 మ. అంటే గత ప్రభుత్వం స్థాపించిన ఉత్పత్తి కేంద్రాల యొక్క ఉత్పత్తి రావడమే ఇప్పుడు ప్రజల సమస్యలను తీర్చడానికి మూలమైన విషయాన్ని గమనించాలి. 2005లో భారతదేశంలో 79 లక్షల మెగావాట్ల బొగ్గు ఆధారిత స్థాపనా సామర్థ్యం ఉంది. కానీ 2015-16 నాటికి సుమారు లక్షా 80వేల స్థాపనా సామర్థ్యాన్ని భారతదేశంలో పెంచారు. ఆనాడు భారతదేశంలో బొగ్గు దొరకని పరిస్థితులలో విదేశీ బొగ్గు మీద ఆధారపడి పరిశ్రమలు ఏర్పడ్డాయి కాబట్టి సుమారు లక్షమెగావాట్ల సామర్థ్యం మేర కొంత ఆటంకానికి గురైన కొన్ని పరిశ్రమలు మూతపడ్డాయి. కానీ ఆ తరువాత మారిన పరిణామాలతో విదేశీ బొగ్గు ధర 120, 130 డాలర్లకు పడిపోయింది అంటే 1/3కు వచ్చింది. అంటే ఆనాడు పెట్టిన సామర్థ్యం మొత్తం ఇంప్రూవ్ అయి ఒక లక్ష మెగావాట్లు వెంటనే ఈ భారతదేశంలో ఇంప్రూవ్‌మెంటుకు వచ్చింది. లక్షా 80వేల స్థాపనా సామర్థ్యం ఇప్పుడు లభిస్తున్నందున భారతదేశంలో విద్యుత్ మిగులు ఉన్నదంటే ఇది ఆనాటి పరిపాలకులు దూరదృష్టితో ఏర్పాటు చేసింది కాదా? మేం దానిని చెబుతూనే ఈ ప్రభుత్వాలు చేసిన కృషి అభినందనీయం అని చెప్పడంలో గానీ అంగీకరించడంలో గానీ ఎలాంటి అభ్యంతరం తెలుపడం లేదు. కానీ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్వ వైభవాన్ని కూడా అభినందించకుండా కేవలం అది విమర్శ కొరకు చెప్పడం అనేది సహేతుకం కాదని నేను గుర్తుచేస్తున్నాను.

ఇవ్వాళ భారతదేశంలో వివిధ వనరులతో ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ 3 లక్షల మెగావాట్ల సామర్థ్యం ఉన్నది. భారతదేశంలో 6 లక్షల 38వేల గ్రామాలలో కరెంటు అందించాల్సి ఉన్నప్పటికీ నిన్న, మొన్న కేంద్రప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం కేవలం ఇంకా 8వేల గ్రామాలకే కరెంటు అందించాల్సి ఉన్నదని చెప్పారు. అంటే ప్రస్తుతం కేవలం 8వేల గ్రామాలకే కరెంటు అందించాల్సి ఉన్నదని చెప్పడం స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన పురోభివృద్ధి కాదా అని అడుగుతున్నాను. ప్రజలు ఇంకా ఎక్కువ అభివృద్ధి కావాలని ఆకాంక్షించి ఇంకొక పార్టీకి పరిపాలనా పగ్గాలను అందించారు, అది సంతోషం, దానిని స్వాగతిస్తున్నాము. కాని అంతకంటే మెరుగ్గా చేస్తున్నటువంటి విషయాన్ని తెలియజేసే పునాదులను మాత్రం మర్చిపోవద్దని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా గౌరవ మంత్రిగారు వారి ప్రసంగంలో గత పాలకుల వల్ల నష్టపోయిన విషయాన్ని గురించి చెప్పారు. మేం ఇచ్చే డేటా ఆధారంగా రాష్ట్రం నష్టపోయిందా, లాభపడిందా అనే విషయాన్ని ఒకసారి గమనించాలి. అదే విధంగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రణాళిక ప్రణాళికాబద్ధంగా ఉందా లేదా అనే విషయాన్ని గమనిస్తే తేటతెల్లమవుతుంది. అందువల్ల గౌరవ సభ్యులందరికీ నా మనవి ఏమిటంటే ప్రభుత్వం టేబుల్ చేసిన నోట్స్ వాస్తవమా కాదా అనేది బేరీజు వేసుకోవడానికి మాత్రమే నేను వివరిస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన నోట్ ప్రకారం 600 మెగావాట్లు భూపాలపల్లి ప్రాజెక్టు నుంచి, మరో 1200 మెగావాట్లు జైపూర్ నుంచి ఆ తరువాత పులిచింతల, జూరాల వంటివన్నీ ఆనాటి పాలకులు మొదలుపెట్టి ప్రణాళికాబద్ధంగా చేయడం మూలంగానే ఈ రెండు సంవత్సరాలలో ఈనాటి పాలకులు 2000 మెగావాట్లు ఉత్పత్తిలోకి తీసుకురాగలిగారు. విద్యుత్ ప్రాజెక్టులు గత పాలనలో వివిధ

కారణాలచేత కొంత ఆలస్యమై ఇప్పుడు అవి ఆచరణ సాధ్యమైనందున ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కరెంటు సమృద్ధిగా సరిపోవడానికి అవకాశమిచ్చిన పునాది ఆనాటి ప్రభుత్వానిదని నేను ఘంటాపథంగా చెబుతున్నాను.

భారతదేశంలో గానీ లేదంటే మన రాష్ట్రంలో గానీ ఏ ప్రాజెక్టు నిర్మించాలన్నా చిన్నదైతే మినిమం మూడు సంవత్సరాలు, పెద్దదైతే నాలుగు సంవత్సరాలు పడుతుంది. కానీ వివిధ కారణాల వల్ల ఏ ఒక్క ప్రాజెక్టు కూడా నాలుగైదు సంవత్సరాలకు తక్కువగా ఉత్పత్తిలోకి రానటువంటి ఉదంతం మొత్తం జెన్‌కో చరిత్రలో చూడమనండి. ఆ విధంగా కాకుండా ఈ ప్రభుత్వం కేవలం రెండున్నర సంవత్సరాలలోనే 2000 మెగావాట్ల సామర్థ్యాన్ని ఎలా సాధించగలిగారు? 2000 మెగావాట్ల సామర్థ్యాన్ని పూర్తి చేయడానికి మూలం నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాదా అనే అంశాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరమున్నది. ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రణాళికను మేం ప్రశ్నిస్తున్నాం, ఈ సవాల్‌ను స్వీకరించి జవాబు చెప్పాల్సిన అవసరమున్నది. మీరు మా ప్రభుత్వం కంటే కూడా ఎక్కువ ప్రయత్నం, కృషి చేసి ఇంకా ఎక్కువ సాధిస్తున్నామన్నారు దానిని మేం స్వాగతిస్తున్నాం, అభినందిస్తున్నాం.

భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికే కొంత ప్రాసెస్‌లో ఉన్నది. భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టును 2016నాటికి పూర్తి చేస్తామని ఇదే సభలో హామీనిచ్చిన మీరు ఈరోజుకు కూడా ఆ ప్రాజెక్టు మొదలుపెట్టలేదు. ఇంకా రెండున్నర సంవత్సరాలైన అది పూర్తవుతుందో లేదో తెలియని పరిస్థితి అంటే మీ ప్రణాళిక ఏమైంది? ఇది అవకతవకల ప్రణాళికనా కాదా? అందుచేత రాబోయే ప్రభుత్వాలు కూడా మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయి. కానీ మీయొక్క ఇబ్బందులు, పరిస్థితులు తెలియజేసి ఈ వాస్తవాన్ని గుర్తుచేసి మా సహకారాన్ని కూడా తీసుకొని ఉత్పత్తిని త్వరలో పూర్తి చేయబోతున్నామని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ మా ప్రభుత్వం చేసింది పూర్తిగా తప్పు అనే అంశాన్ని గురించి చెప్పినందున మీరిచ్చిన ప్రణాళిక గురించి ఒకసారి గుర్తుచేసుకోవాలి. భద్రాద్రి ప్రాజెక్టు పూర్తిచేసి విద్యుత్ ఉత్పత్తి మొదలు పెట్టడానికి ఈ ప్రభుత్వం తొందరలో పనులు మొదలు పెడుతున్నది, ఆ విధంగా చేస్తే సబ్‌క్రిటికల్‌గా చాలా నష్టం వస్తుంది కాబట్టి సూపర్ క్రిటికల్‌కి పోవాలి. సబ్ క్రిటికల్‌కి, సూపర్ క్రిటికల్‌కి ఎంత తేడా ఉంటుందంటే 8 మాసాలు. ఈ 8 మాసాల కొరకు చాలా నష్టం వచ్చే ప్రమాదమున్నదని చాలా మంది విద్యుత్ నిపుణులు చెబుతున్నారు. దీని గురించి ఒక కమిటీ ఏర్పాటుచేసి దీని బ్యాక్‌గ్రౌండ్ గురించి ఆలోచన చేయమని నేను చాలాసార్లు ఈ సభలో లేవనెత్తాను.

**1.10 మ.** మీరు చెప్పినట్లు ఈ ప్రాజెక్టు 2016 నాటికి అందుబాటులోకి రాలేదు. 2017, 2018వ సంవత్సరం నాటికి కూడా ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రాదు. మణుగూరు ప్రాజెక్టు వల్ల సంవత్సరానికి రూ.300 కోట్ల చొప్పున 25 సంవత్సరాలకు గాను రూ.7500 కోట్లు తెలంగాణకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నది. మీరు చెప్పే మాటలు మేము ఇక్కడ కూర్చొని వినాల్సి వస్తోంది. ఇప్పటికైనా మీరు చెప్పే విషయాలు వాస్తవమా కాదా అనే విషయాన్ని ఆలోచించండి. ఇప్పటివరకు తగు పర్మిషన్స్ రాలేదు, ప్రాజెక్టు కూడా పూర్తయ్యే పరిస్థితి లేదు. కావున, ఇప్పటికైనా సూపర్ క్రిటికల్ టెక్నాలజీని చేపట్టి తెలంగాణ రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లకుండా చూడాలని కోరుతున్నాను. 2017వ సంవత్సరం చివరకు ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ వస్తుందని ప్రణాళిక ఇచ్చారు. ట్రాన్స్‌మిషన్ మరియు ఇతర కారణాల వల్ల 2018వ సంవత్సరం నాటికి కూడా వస్తుందో రాదో తెలియని పరిస్థితి. ఆ వెయ్యి మెగావాట్ల ప్లాన్ ఎక్కడ ఉన్నది, ధరకు సంబంధించిన విషయాన్ని మరోక సారి మాట్లాడుతాను. తాత్కాలికంగా రూ.3.90 లేదా 4.00 రూపాయల చొప్పున యూనిట్ ధర ఉంటుందని ఈ.ఆర్.సి. నివేదిక ఇచ్చారు. ఆ తరువాత రూ.5 లేదా రూ.6 కు పెంచుతారనేది తెలవదు. విద్యుత్ సర్‌ప్లస్‌గా ఉన్నటువంటి పరిస్థితులలో ఇంత రేటు పెట్టాల్సిన అవసరం ఉన్నదా, యూనిట్‌కు రూ.3.50 చొప్పున తీసుకోవచ్చనే విషయాన్ని ఆలోచించాలని కోరాము. కె.టి.పి.సి. 7వ దశను 2017 సంవత్సరం చివరి నాటికి పూర్తి చేస్తామని తెలియజేశారు. ఇంకో రెండు సంవత్సరాలైన ఈ ప్రాజెక్టు పూర్తవుతుందా? 2019వ సంవత్సరం నాటికి పూర్తి అయిన బాగుంటుంది. ఆ ప్రాజెక్టు ఇంకా నత్తనడకలోనే ఉంది. 4,400మెగా వాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్రాజెక్టును 4000 మెగావాట్లకు కుదించి 2018వ సంవత్సరం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ఇంకా నాలుగు సంవత్సరాలైన ఈ ప్రాజెక్టు పూర్తవుతుందా? ఈ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నదా? విభజనలో భాగంగా మనకు ఎన్.టి.పి.సి. నుంచి రావాల్సిన ప్రాజెక్టు గురించి ప్రయత్నం చేస్తున్నాము. 600 మెగావాట్లు, 200 మెగావాట్లు మరియు 1200 మెగావాట్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నది. మీరు మొదలు పెట్టిన ప్రాజెక్టుల ఫలాలు ప్రజలకు అందిస్తే ప్రజలు సంతోషంతో ఉంటారు. తద్వారా ప్రభుత్వం సంతోషంగా ఉంటుంది. ఈ విషయంలో మా సహాయం కావాలంటే కోరండి. కానీ, మీ మూలానా నష్టం వచ్చిందని, ఆలస్యం అయిందనడం సరైనది కాదనే

విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు ఉదయం జరిగిన విషయం, ఈ నష్టం వాటిల్లిన అంశానికి సంబంధం లేనప్పటికీ, అనుసంధానం చేస్తున్నాను. ఒక్కోసారి పరిణామాల, పరిస్థితుల మూలానా మనం ప్రణాళిక బద్ధంగా పోవాలనుకున్నప్పుడు విపత్కరమైన పరిస్థితులు వస్తే దానిని వేరే విధానంలోకి మార్పు చేయాలని కోరుతాము. బిఏసిలో మనం మాట్లాడుకున్న విధంగానే అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయంలో ముందుకు పోవాలని చెబుతున్న ఈసభ, తామిచ్చిన వాగ్దానం మేరకు పోనప్పుడు ప్రభుత్వ ఇక్కడ ఉండటం తగునా లేదా ? దీనికి మీరేమి సమాధానం చెబుతారు. పరిణామాలను గమనిస్తాం, అర్థం చేసుకుంటాము. మారిన పరిణామాల వల్ల వచ్చిన విషయాలను డిబేట్ చేస్తున్నప్పుడు వాటిని డెమోక్రటిక్ స్పిరిట్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నిర్ణయించిన ప్రకారం పోవాలని మీరు చెబుతున్నారు. మీరు నిర్ణయించిన ప్రకారం విద్యుత్‌ని అందించకపోతే ఈ ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోతుందా? ఈ ముఖ్యమైన విషయాలను వివరించాల్సిన, విశదీకరించడానికి తయారుగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. "జెన్‌కో"లో బలవంతంగా ఉత్పత్తిని తగ్గించిన విషయం గురించి గత సభలో నేను ప్రస్తావించాను. ఉత్పత్తి కేంద్రాల్లో సరైన ఉత్పత్తి లేనప్పుడు మనం ఇతర కేంద్రాల నుంచి పర్చేజ్ అగ్రిమెంట్‌ను చేసుకుంటాము. చేసుకున్న అగ్రిమెంట్‌లో 85 శాతం కన్నా తక్కువ విద్యుత్‌ను కొనుగోలు చేసినప్పుడు మన పర్చేజ్‌పై 20 శాతం పెనాల్టీని చెల్లించాల్సి ఉంటుంది. 85 శాతం కన్నా ఎక్కువ విద్యుత్‌ను కొనుగోలు చేసినట్లైతే పెనాల్టీని చెల్లించకుండా ఆపవచ్చు. ఆ విధంగా చేయకుండా జెన్‌కో ఉత్పత్తి చేస్తున్న కేంద్రాలను ఆపివేయడం వల్ల డిస్కమ్‌లకు, ఉత్పత్తి కేంద్రాలకు, ఈ రాష్ట్రానికి రూ.400 కోట్లు నష్టం వాటిల్లింది. ఇది చాలా ఆలోచించ తగిన విషయం. ఈ అంశం ప్రణాళికాబద్ధంగా జరిగిందా అనే విషయమై లెక్కలు కట్టండి. ఆరోజు కూడా నేను చెప్పాను. జెన్‌కో కు యూనిట్‌కు 4.50 రూపాయలౌతుంది. కానీ, జెన్‌కోను మూసివేసినట్లైతే యూనిట్‌కు రూ.1.50 స్థిర చార్జీలు కట్టాల్సి ఉంది. ఆరు రూపాయలకు యూనిట్ చొప్పున ఒప్పుకున్న ప్రకారం 1.50 రూపాయలు వాళ్లకు పెనాల్టీగా పోయినప్పటికి మనకు యూనిట్‌కు సుమారు 50-80 పైసలు లాభం వస్తుంది. బ్యాకింగ్ డౌన్ చేయకపోతే 400 కోట్ల రూపాయలు ఆదా అయ్యేవి. తప్పనిసరిగా పవర్ పర్చేజ్ చేయాలని ప్రజలు చెప్పారా? మీరు సరైన ఆలోచన చేయలేదా? దీనిలో అంతరార్థం ఏమని ప్రజలకు అనుమానం కలిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని మీరు సభకు తెలియజేయాలని కోరుతున్నాను. మీరు చేసుకున్న స్వల్ప కాలిక అగ్రిమెంట్స్ విషయంలో 2015-16 సంవత్సరానికి 327 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. నష్టం వాటిల్లిన విషయం గురించి విశదీకరించాలంటే చాలా సమయం పడుతుంది. అదే సమయంలో మన ప్రక్క రాష్ట్రం ఆ ప్రాంతాల్లోని కరెంటును 5.40-5.90 రూపాయల చొప్పున టెండర్లను పిలిచి అగ్రిమెంట్ చేసుకుంది. కానీ, అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం 5.90 నుంచి 6.09 పైసలకు మరియు 5.99-6.45 పైసలకు యూనిట్‌గా అగ్రిమెంట్ చేసుకున్నది. దీని మూలానా ఏవరేజ్‌గా యూనిట్‌కు 50పైసలు ప్రక్క రాష్ట్రం కన్నా అధికంగా ఖర్చు చేసి విద్యుత్‌ని కొనుగోలు చేయడం జరిగింది. కరెంటు దొరక్కపోవడం మూలానా ఈ విధంగా కొనుగోలు చేశారా, ఒకవేళ కాదంటే టెండరు దారులు దక్షణాది నుంచి ఉత్తరాదికి పోవడానికి వీలు లేదు. అదేవిధంగా ఉత్తరాది నుంచి కొనుగోలు చేయడానికి కరెంటు లేదు. అలాంటి పరిస్థితుల్లో ఏమి జరిగిందనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సి ఉంది. ఈ విధంగా 2014-15 సంవత్సరానికి రూ.182 కోట్లు, 2015-16వ సంవత్సరానికి గాను రూ.327 కోట్లు మొత్తంగా ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌కు రూ.500కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. భద్రాద్రి గురించి మీకు తెలియజేశాను.

**1.20 మ.** తెలంగాణ ప్రభుత్వం ఎ.ఆర్.ఆర్ సబ్‌మిట్ చేశారు. ప్రక్క రాష్ట్రంలో యావరేజ్ కరెంట్ రూ.5.80పైసలకు కొనుగోలు చేస్తున్నారు. కాని, తెలంగాణ రాష్ట్రం రూ.6.44 పైసలు ఖర్చు అవుతుందని ఇ.ఆర్.సి.లో ఇచ్చిన నివేదికలో ఇచ్చారు. పిట్‌హెడ్స్, బొగ్గు అన్నీ ఇక్కడ ఉన్నాయి. రవాణా ఖర్చులు ఉండవు కనుక మన రాష్ట్రంలో తక్కువ ఖర్చుకు రావాలనే విషయం ఆలోచిస్తున్నారా లేదా, తెలంగాణ రాష్ట్రానికి నష్టం రాకుండా ప్రణాళికా బద్ధంగా ప్రయత్నం చేస్తున్నారా లేదా అనడానికి ఇది సంకేతం. ముఖ్యంగా గృహ వినియోగ ఛార్జీల విషయంలో టెలిస్కోపిక్ అండ్ నాన్ టెలిస్కోపిక్ మెథడ్ అనుసరిస్తున్నాము. నాన్ టెలిస్కోపిక్ మెథడ్‌ను ఉపయోగించడం వలన 200యూనిట్ల వరకు ఒక చార్జి ఉంటే 201యూనిట్ల నుండి ఒక ఛార్జి ఉంటే టెలిస్కోపిక్ మెథడ్‌లో అయితే 202 యూనిట్లు ఉంటే 200యూనిట్లకు పైగా ఉన్న 2యూనిట్లకు ఛార్జి వసూలు చేయాలి. కాని, మొత్తం 202యూనిట్లకు మొదటి నుండి ఛార్జి వేస్తున్నారు. అంటే వినియోగదారునికి అర్థం కాక ఇంత డబ్బు ఎలా అవుతుందని ఆందోళన చెందుతున్నారు. మరో విషయమేమంటే 30 రోజుల్లో వచ్చి మీటరు రీడింగ్ తీసుకోవాల్సి ఉంటే 30 రోజులు దాటిన తరువాత వచ్చి మీటరు రీడింగ్ తీసుకోవడం వలన అదనంగా ఛార్జీలు పడుతున్నాయి. నేను స్వయంగా లైన్ మేన్‌ను, మీటరు రీడింగ్ చూసే వారిని మూడు రోజులు వెతికినా ఆ మనిషి దొరకలేదు.

వినియోగదారుల మీద నాన్ టెలిస్కోపిక్ విధానం పెనుభారం అయిపోయింది. వినియోగదారునికి మేలు చేయడానికి టెలిస్కోపిక్ మెథడ్‌ను ఉపయోగించాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ విధానాన్ని ఏ.ఆర్.సి.కి సబ్‌మిట్ చేసినప్పుడు టెలిస్కోపిక్ పద్ధతిలో ప్రమాదం ఉండదు కాబట్టి, నాన్ టెలిస్కోపిక్ స్థానంలో టెలిస్కోపిక్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని వారు సలహా ఇచ్చారు. అంతే కాకుండా 30రోజుల్లో బిల్లింగ్ చేసే విధంగా సాఫ్ట్‌వేర్ మార్చాలని అన్నారు. ఈ విషయం 2016-17 ఆర్డరులో ఉంది. ఆ ఆర్డరు ప్రకారం అమలు చేస్తున్నారా, లేదా? ఆ విధంగా వినియోగదారులకు ప్రభుత్వం న్యాయం చేయగలుగుతుందా, లేదా?

తొమ్మిది గంటల కరెంట్ సరఫరా విషయంలో 6 నుండి 7 గంటల సమయం కరెంట్ ఇచ్చినప్పుడు 11మిలియన్లు ఉంటే ఇప్పుడు 12-13 మిలియన్లు అని అంటున్నారు. అంటే తొమ్మిది గంటలు కరెంట్ ఇచ్చినప్పుడు ఇది సుమారు 18వేల మిలియన్ల వరకు పోవాలి. పోలేదు-అంటే అర్థం ఏమిటి? కావాలనే అందులో చెప్పలేదా లేక మొత్తానికి సబ్సిడి ఇవ్వబడుతుందని తరువాత ఆలోచిద్దామని అనుకున్నారా, ఒకవేళ అలా అనుకుంటే డిస్కంల మీద పడే భారాన్ని ఎవరు భరించాలి? డిస్కంలు ఇప్పటికే కుప్పకూలిపోయి ఇంకా కుప్ప కూలిపోయే ప్రమాదం ఉంది. పెరిగిన కరెంట్ ఎంత, ఇచ్చే సబ్సిడీ ఎంత, దీని యొక్క పెను భారం ఏ విధంగా ఉంది, దీని పరిణామం ఏ విధంగా ఉంటుందనే విషయాలను అర్థం చేసుకోవాలి.

కాంట్రాక్ట్ ఉద్యోగులను అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో రెగ్యులరైజ్ చేస్తామని రెండున్నర సంవత్సరాలు అయినా దాన్ని ఇంతవరకు నిలబెట్టుకోలేదు. ఇది ప్రణాళికారహితంగా ఉంది. ప్రభుత్వంలో ఈ బాధలు ఉంటాయి. కాని వాటన్నింటి గురించి కాంట్రాక్ట్ ఉద్యోగులు సత్యాగ్రహాలు చేశారు, ధర్నాలు చేశారు, పలు మార్లు మీ వద్దకు వచ్చారు. ఈ విధంగా వారు చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు ఎలక్ట్రిసిటి మంత్రిని పిలిచి ఆదేశాలు జారీ చేశారు. ఈ సభలో ఇటువంటి పరిణామాలు, పరిస్థితులు సంభవించినప్పుడు డెమోక్రెటిక్ వేలో ప్రజల సమస్యలను ఎలుగెత్తి చాటడంలో గానీ, వివరించడంలో గాని, మీకు తెలియజేయడం తప్పు అని, గందరగోళమని, ఆటంకమని, బయటకు వెళ్లమని లేక మెజారిటీ నిర్ణయం అని అంటే ఇది అంతా సాధ్యపడునా? ప్రభుత్వం మీద ఇటువంటి ఒత్తిడులు ఉంటూనే ఉంటాయి. అందులో భాగమే ఈనాడు మేము చేసిన పని అని గుర్తు చేస్తున్నాను.

2014-15 సంవత్సరంలో గమనించినట్లైతే మీరు చెప్పిన కారణమేమంటే వర్షాలు పడని కారణంగా వినియోగం తగ్గింది కాబట్టి, ఎక్కువ విద్యుత్తు అవసరం లేదని మీ నివేదికలో ఉన్నది. అంటే ఉత్పత్తి ఎక్కువ అయింది, వినియోగం తగ్గింది ఈ రెండు విషయాలను మేళవించినప్పుడు పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అగ్రికల్చర్‌కు సంబంధించి 2014-15 సంవత్సరంలో 149 మెగా వాట్ల విద్యుత్తును ఇస్తే 2015-16 సంవత్సరంలో 142 మెగా వాట్ల విద్యుత్తును మాత్రమే అందించారు. అంటే తక్కువ విద్యుత్తును ఇచ్చి సరిపడా ఇచ్చామంటే ఎలా, వివిధ కారణాల చేత సర్దుబాటు అయింది సంతోషం. 2014-15, 2015-16, సంవత్సరాల్లో ఎన్ని మిలియన్ యూనిట్‌లు వినియోగం అయ్యిందో ఇప్పుడైనా చెప్పండి. 2016-17 సంవత్సరానికి అంచనా వేయండి. ఇప్పటికే కొన్ని వేల కోట్ల సబ్సిడీ బకాయి ఉంది. డిస్కమ్స్‌కి ఇవ్వాల్సిన బకాయి బడ్జెట్‌లో పెట్టలేదు. వచ్చే బడ్జెట్‌లో పెడతారో లేదో తెలియదు. ట్రాన్స్‌మిషన్స్, ట్రాన్స్‌ఫారమ్స్, సబ్ స్టేషన్స్ గాని నాలుగు సంవత్సరాల క్రితం మేము మొదలు పెట్టినవే కదా, మీరు పూర్తి చేశారని అంటే ఎలా? ఎర్రబెల్లిలో మేము మొదలు పెట్టిన 132 K.V. ప్రాజెక్టును మీరు పూర్తి చేశారు. మేము మొదలు పెట్టినవి మీరు తొందరగా పూర్తి చేశామని అంటే ఒప్పుకుంటాం. మేము మొదలు పెట్టకుంటే మీకు పూర్తి చేయడానికి అవకాశం ఎక్కడిది? అవకాశం ఇచ్చిన మూలాలన్ని, గత పాలనను విమర్శిస్తున్నారు. గత పాలకుల వలన దుర్వినియోగం, అవినీతి జరిగినట్లు మీ వద్ద సమాచారం ఉంటే వారి పైన చట్టబద్ధమైన చర్యలు తీసుకునే ప్రయత్నం చేయండి. కాని పదే పదే విమర్శలు చేసి మేము పై చేయిలో ఉన్నామని అనడం సబబు కాదు.

1.30 మ.

అధ్యక్షా, ప్రజలను దోచుకున్న విషయాలపై మీ వద్ద ఏమైనా సమాచారం ఉంటే, చట్టబద్ధమైన చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేయమని తెలుపుతున్నాను. కాని పదే పదే విమర్శలు చేసి అధిగమించాలని చూస్తూ, ఎవరు అప్పర్ హ్యాండ్, ఎవరు లోయర్ హ్యాండ్ అన్న విధంగా మాట్లాడుతున్నారు. కాని ఎవరి హ్యాండ్ ఏదైనా ప్రజలు సంతోషంగా ఉంటే చాలు. ప్రతి సంవత్సరం ఎంత కరెంటు కావాలి, ప్రస్తుతం ఉన్నదెంత, వచ్చే సంవత్సరానికి ఎంత రావాలి, ఆపై సంవత్సరాలకు ఎంత విద్యుత్ అవసరమౌతుందన్న విషయాలపై ప్రణాళికలు ఉన్నాయి. 12వేల మెగావాట్లు లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఆవేశంతో ఇవ్వాలనుకుంటే, లిఫ్ట్ ఇరిగేషన్ నాలుగు నెలలు మాత్రమే ఉంటుంది, నీళ్లు లభ్యమయ్యేది కూడా నాలుగు నెలలే, ఎనిమిది నెలలు బ్యాకింగ్ డౌన్ చేయాలి. స్థిర ఛార్జీలు తడిచి మోపెడు అవుతాయి. ఈ రాష్ట్రంపై పెనుభారమై పడే ప్రమాదం ఉంది. కనుక ఏ సమయంలో ఎటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ వస్తుందో, దానికి ప్లానింగ్ చేసుకుని ఏ స్టేషన్లు

ఎప్పుడు రావాలో, వాటిని ఎప్పటిలోపు పూర్తి చేయాలో అటువంటి ప్రణాళిక లేకపోతే రాష్ట్రం ప్రమాదంలో పడే పరిస్థితి ఉంది. ప్రస్తుతం నిర్మిస్తున్న భద్రాద్రి ప్రాజెక్టును ఐదు సంవత్సరాల్లో కడితే సుమారు రూ.5 నుంచి 6 ధర అయ్యే ప్రమాదం ఉంది. ఇటువంటి సర్‌ప్లస్ ఉన్నప్పుడు ఉత్తరాదిలో కారిడార్ పూర్తైతే రూ.3-3.50పైసలకే అవసరమైనంత కరెంటు దొరుకుతుంది. ఆ విధంగా కరెంటు లభ్యమయ్యేటప్పుడు రూ.6 పెట్టి బ్యాకింగ్‌డౌన్ చేస్తే ఎంత భారం పడుతుంది. ఆ భారాన్ని ప్రభుత్వం మోయగలుగుతుందా అనే విషయాన్ని తీవ్రంగా ఆలోచించాలి. మన వద్ద కరెంటు లేక, బయట దొరక్కపోతే ప్రమాదమని ముఖ్యమంత్రిగారు ఒక సందర్భంలో చెప్పారు. ఈ మాట వాస్తవం. మన వద్ద 50 నుంచి 60శాతం కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేయాలి. అదీ యూనిట్‌కి రూ.3-3.50కి దొరికినప్పుడు నష్టం వాటిల్లదు. కనుక ప్రణాళికా బద్ధంగా ఉండడం మూలంగా ఈ రాష్ట్రంపై పెనుభారం పడకుండా, రాష్ట్ర డిస్కంలు కుప్పకూలకుండా, రాష్ట్ర ప్రజలకు సంవృద్ధిగా, శాశ్వతంగా కరెంటు అందించే ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే ఇప్పుడు చేసిన వాటిని సరిచేసేందుకు వీలుకాకపోతే ప్రస్తుత ప్రభుత్వం, రాబోయే ప్రభుత్వాలు కుప్పకూలే అవకాశం ఉంది. కనుక వీటన్నిటినీ గమనిస్తే ఇది అప్పటి పాలకుల తప్పిదం, ఆ తరువాత వచ్చిన పరిస్థితులు, తరువాత వచ్చిన ప్రభుత్వాల గొప్పతనం అని ఇతరులను నిందించడం సరైనది కాదని నేను తెలియజేస్తున్నాను. ఈ విషయాలను మీకు తెలియజేసి కనువిప్పు కలిగించి ఆలోచనలను రగిలించడానికి ప్రయత్నం చేస్తున్నాము. మీరు తెలిపిన నాలుగు ప్లాంట్లలో ఒక ప్లాంటైనా ఒక సంవత్సరంలో రానటువంటి విషయానికి చాలా నిరసన తెలియజేస్తున్నాను. మా సభ్యులు (కాంగ్రెస్) లేనప్పుడు ఇంకా ఎక్కువ సమయం సభలో ఉండడం కన్నా నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం)

సభ కోరినట్టుగా నేను సభలో ఉండి, అందరం డిబేట్‌ను చేపట్టాలంటే, ఉదయం తీసుకున్న చర్యపై వెంటనే పునఃపరిశీలించి సస్పెన్షన్ ఎత్తివేసి మా సభ్యులందర్నీ పిలిపించండి. మరల సభకు వస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, గౌరవనీయులు ప్రతిపక్షనేత జానారెడ్డి గారు చాలాసేపు అన్ని విషయాలపై సుదీర్ఘంగా ప్రభుత్వాన్ని వివరణలు అడిగి చివరిలో నిరసన తెలుపుతున్నానని వెళ్లడం సమంజసం కాదు. ఇన్ని ప్రశ్నలు అడిగారు. మంత్రి గారు సమగ్రమైన సమాచారంతో సిద్ధంగా ఉన్నారు. కాని వారు వినడానికి సిద్ధంగా లేకుండా వెళ్లిపోవడం భావ్యం కాదు. దానితోపాటు తమరి ద్వారా ప్రజలకు మా విజ్ఞప్తి. శాసనసభ ప్రజలకు జవాబుదారీ, ప్రజలకు సమాధానాలను చేరవేస్తాము. పార్లమెంటులో, బురదచల్లడం తరువాత పారిపోవడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిపోయింది. కనుక ఇలాంటి సందర్భాల్లో మీరు ఛైర్ నుంచి వారికి విజ్ఞప్తి చేయవలసిన అవసరం ఉంది. చర్చలో మంత్రిగారు చెప్పే వివరణ వినకుండా, అదే విధంగా వివరణతో సంతృప్తి చెందకపోతే నిరసన తెలిపే అవకాశం వారికి ఉంది. వివరణ వినే ఓపిక లేకుండా వెళ్లిపోవడం పెద్దలకు మంచిది కాదు. దయచేసి ఈ విషయంలో మీరు కూడా సూచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ రంగంతోపాటు అనేక రంగాల్లో తెలంగాణ చాలా అన్యాయానికి, నిర్లక్ష్యానికి గురైన విషయం వాస్తవం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ నిర్లక్ష్యాన్ని మరియు ఏర్పడిన సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించిన విషయం వాస్తమైనప్పటికీ, సమస్యలను పూర్తి స్థాయిలో అధిగమించడానికి సమగ్రంగా వ్యూహ రచన జరగలేదు. కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, తెలంగాణ ఉద్యమం సమయంలో విద్యుత్ సమస్య చాలా కీలకపాత్ర పోషించింది. విద్యుత్ రంగంలో విద్యుత్ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని, తెలంగాణలో ఉన్న విద్యుత్ లోటును, కరెంటు కోతలను, గ్రామీణ ప్రాంతాల వ్యవసాయదారులు చైతన్యం కావడానికి ఉద్యమంలో పాల్గొనడానికి, విద్యుత్ సమస్య కీలకపాత్ర పోషించిందన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీరు ఉద్యమంలో ఉన్నప్పటికీ, ఈ సమస్యపై రచనలు వ్రాసి ఉద్యమకారులకు అందించిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. తెలంగాణ వచ్చి రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంలో వీటిపై మనం పూర్తి స్థాయిలో సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. తెలంగాణ ఉద్యమం తరువాత విద్యుత్ సమస్యల ఫలితాలను ఏ రకంగా ఈ రోజు పరిష్కరించుకొంటాం, సరిచేసుకొంటాం, విశ్లేషించుకుంటున్నామన్నా విషయాలను మీ ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నాను. నాణ్యమైన, నిరంతరమైన విద్యుత్‌ను ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ఇస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక్క యూనిట్‌ను అదనంగా ఉత్పత్తి చేయకుండా విద్యుత్ ఇస్తున్నామని చెప్పి, లక్షకోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతున్నామని చెబుతున్నారు.

టి.ఎస్.జెన్‌కోలో ఒక యూనిట్ కూడా విద్యుత్ ఉత్పత్తి జరగలేదు. 13సంవత్సరాల కనిష్ఠ ఉత్పత్తికి పడిపోయిన విషయాన్ని మనవి చేస్తున్నాను. వ్యవసాయ విద్యుత్ వినియోగం భారీగా పడిపోయిందనే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. గత సంవత్సరం వరకు ఉన్న విద్యుత్ వినియోగాలను తెలుపుతాను. సాధారణంగా విద్యుత్ వినియోగం సగటు వినియోగం వ్యవసాయ రంగానికి 20 నుంచి 25శాతం ఉపయోగిస్తున్నాము. వ్యవసాయ రంగంలో ఉపయోగం విపరీతంగా పడిపోయింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నివేదిక ప్రకారం ఏప్రిల్ 2014 నుంచి మార్చి 2015 వరకు 40,902మిలియన్ యూనిట్లు ఉత్పత్తైతే, 2015 ఏప్రిల్ నుండి 2016 మార్చి వరకు 40,902 మిలియన్ యూనిట్స్ నుంచి 30,868మిలియన్ యూనిట్లకు పడిపోయిన విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

1.40 మ. 2015-2016 సంవత్సరంలో 4034 మిలియన్ యూనిట్లకు పడిపోయింది. అంటే 9.86శాతం తగ్గింది. ఇతర రాష్ట్రాల్లో ఉత్పత్తి పెరిగింది. తెలంగాణలో ఉత్పత్తి తగ్గింది. వ్యవసాయ రంగం చూసినట్లయితే వరికి అత్యధికంగా విద్యుత్‌ను వినియోగిస్తాము. తెలంగాణ వెబ్‌సైట్ ప్రకారం వరి పంట సాగు 2014 ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణము 10.4హెక్టార్లలో ఉంటే, ప్రస్తుత సాగు విస్తీర్ణం 7.70హెక్టారుగా ఉన్నది. అంటే 78శాతం తగ్గింది. 2015లో సాధారణసాగు 6.50గా ఉంటే ప్రస్తుతం 4.85శాతంగా ఉన్నది. అంటే సాగు తగ్గింది. 2015 ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 10.59 ఉంటే, ప్రస్తుతం 6.15కి పడిపోయింది. అంటే 58శాతం సాగు అయ్యింది. 2016లో రబీలో వ్యవసాయాన్ని చూసుకున్నట్లయితే 6.45 శాతం సాధారణ సాగు విస్తీర్ణం ఉంటే ప్రస్తుతం 2.52గా ఉంది. ప్రస్తుతం 39శాతమే సాగు అయింది.

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి: గౌరవసభ్యులు 2016 రబీలో ఎంత శాతం విస్తీర్ణంలో పంటను వేసారని చెప్పారు. బెంగాల్‌గ్రామ్, గ్రౌండ్ నట్, మెయిజ్, ఈ మూడు పంటల విత్తనం వేసే సమయం అయిపోయింది. అయినా ఆ పంటలను వేసేసారు. వరి పంట వేసే సమయం ఇంకా పోలేదు. నవంబర్ ఆఖరి వారం నుంచి డిసెంబర్15 వరకు నారు మడి పోస్తారు. నవంబర్ 15 నారు మడి పోసిన వారు ఇప్పుడు నాట్లువేస్తున్నారు. డిసెంబర్ మొదటి వారం అంతా ఆ నారు పెరగడానికి టైమ్ పడుతుంది. కాబట్టి ఈ సంవత్సరం రబీలో కేటాయించినటువంటి నార్మల్ విస్తీర్ణం కంటే వరి విస్తీర్ణం పెరగడానికి అవకాశం ఉంది.

శ్రీ జి.కిషన్ రెడ్డి: మంత్రిగారు చెప్పింది వాస్తవమే. ఎందుకంటే మీ వెబ్‌సైట్ ప్రకారమే లెక్కచెప్పాను. అదేవిధంగా ఈ రోజు పెద్ద ఎత్తున ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నాము. కేంద్రప్రభుత్వం కూడా సానుకూలంగా రాష్ట్రప్రభుత్వానికి విద్యుత్ ఉత్పత్తి విషయంలో అండదండగా ఉండి సహాయం చేస్తుందని గౌరవముఖ్యమంత్రిగారు గత శాసనసభలో మీ సమక్షంలోనే చెప్పారు. దేశ వ్యాప్తంగా పవర్ వాడకం, పవర్ యొక్క షార్టేజ్ తగ్గింది. Energy Shortage reduced to nil అంటే ఇప్పుడు ఎక్కడా కూడా పవర్ లేనటువంటి పరిస్థితి లేదు. అవసరం ఉన్నటువంటి వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు కనెక్టివిటీ ఉన్నటువంటి అన్ని ప్రాంతాలకు కూడా ఎంత పవర్ కావాలంటే అంత పవర్ ఈ రోజు దేశంలో దొరుకుతున్నది. గతంలో దేశమంతా జూన్ 24న 5.6శాతం లోటు ఏదైతే ఉన్నదో అది ఈ రోజు జీరోకి వచ్చింది. అదే విధంగా పీక్ షార్టేజ్‌లో కూడా జూన్ 2014లో 12.7శాతం ఉండేది. అది కూడా ఈ రోజు దేశవ్యాప్తంగా జీరోకు వచ్చింది. తెలంగాణలో విద్యుత్ సరఫరా చాలా మెరుగైనదిగా ఉన్నది. పట్టణ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా చాలా బాగా జరిగిందనే విషయమై అభినందిస్తున్నాను. సౌత్ ఇండియాలో కేంద్రప్రభుత్వం పవర్ కెపాసిటీని పెంచడానికి పెద్దఎత్తున కృషి చేస్తున్నది. 3450మెగావాట్ల నుంచి ఈ రోజు 5900 మెగా వాట్లు దక్షిణ భారతదేశానికి కేంద్రం పవర్ కెపాసిటీని పెంచడం కోసం అధ్యయనం చేసింది. అదీ రానున్న రోజుల్లో 18400మెగావాట్లకు వెళుతుంది. సౌత్ ఇండియాకు పవర్ వస్తే మన రాష్ట్రానికి ఎక్కువగా పవర్ వస్తుంది కాబట్టి తెలంగాణకు ఎక్కువ లాభం చేకూరుతుందని తెలియజేస్తున్నాను. కేంద్రప్రభుత్వం one Nation, one bill, one Grid అనేటువంటి సిస్టమ్‌ను తీసుకొచ్చింది. ఒకదేశం క్రింద, ఒక గ్రిడ్ క్రింద, ఒక ప్రైస్ క్రింద వెబ్‌సైట్‌లో పెట్టి ఎవరికి పవర్ కావాలంటే వారు పవర్ కొనుక్కునేటువంటి అవకాశం ఉంటుంది. అది ప్రైవేటు సెక్టారులో కావచ్చు, వివిధ రాష్ట్రాల్లో కావచ్చు. 16.12.2016 రేటు ప్రకారం కేంద్రప్రభుత్వ వెబ్‌సైట్‌లో పవర్‌ను యూనిట్‌కు 2.73పైసలు చెల్లిస్తున్నారు. ప్రైవేటు సెక్టారుల్లో కూడా ఇదే రేటుకు అమ్ముతున్నారు. ఒక కొత్త విధానం కేంద్రప్రభుత్వం తీసుకురావడం వలన దేశమంతా కూడా ఈ రోజు విద్యుత్ వినియోగం కానీ, విద్యుత్ ఉత్పత్తికానీ విద్యుత్ అందుబాటులోకి రావడం కానీ విద్యుత్ సరఫరాలో కానీ చాలా మెరుగైనటువంటి ఫలితాలు వస్తున్నాయి. దాన్ని పూర్తి స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం కూడా అందిపుచ్చుకుంటుంది. భవిష్యత్‌లో ఎటువంటి లోపాలు లేకుండా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని మీ ద్వారా

తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఉదయ్ ఫ్యామిలి స్కీమ్‌ను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనను పంపింది. కేంద్రప్రభుత్వం ఈ ప్రిన్స్‌పుల్‌ను అప్రూవ్ చేసింది. రానున్న మూడు సంవత్సరాల్లో సుమారు ఆరువేల కోట్లు ఈ ఉదయ్ పథకం క్రింద తెలంగాణ రాష్ట్రానికికేంద్రప్రభుత్వం సహకారం అందిస్తుంది. ఇంతకు ముందు చెప్పినట్లు 9వేల కోట్లతో మహారాష్ట్ర నుంచి వరంగల్ మీదుగా హైదరాబాద్ వరకు విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం వేగవంతంగా పనులు జరుగుతున్నాయి. అవి వార్ధా నుంచి శంకర్‌పల్లికి ఉత్తర దక్షిణ పవర్ గ్రిడ్‌లో కలిపేటటువంటి విద్యుత్ లైన్లు కూడా చాలా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. దీని ద్వారా ఛత్తీస్‌గఢ్‌లో కానీ దేశంలో ఏ మూలల నుంచి అయిన మన తెలంగాణ రాష్ట్రానికి కావలసినటువంటి విద్యుత్ కొనుగోలు చేసుకోవచ్చని తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో వెయ్యి మెగా వాట్లకు సంబంధించినటువంటి సౌరవిద్యుత్ కేంద్రాలను కేంద్రం మంజూరు చేసినటువంటి విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. అనేక రాష్ట్రాలకు ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్ల కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ఇటీవల గృహ వినియోగదారుల మీద ఛార్జీలు చాలా పెరిగాయి. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరం ఉన్నది. ఆ ఛార్జీలను కొంత తగ్గించే ప్రయత్నం చేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ జెన్‌కోకు మనం పూర్తి స్థాయిలో ఆర్థిక సాయం అందించకపోతే చాలా పెద్దఎత్తున నష్టాలు వచ్చేటటువంటి అవకాశం ఉంది. అప్పుల ఊబిలో తెలంగాణ జెన్‌కో చేరేటువంటి అవకాశం ఉంది. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చి తెలంగాణ జెన్‌కోను ఆదుకోవలసిన అవసరం ఉన్నది.

1.50 మ. ఈరోజు విద్యుత్ సంస్థలు చాలా లోటులో ఉన్నాయి. మొత్తం ఖర్చు రూ.30,207 కోట్లు కాగా ఎగ్జిస్టింగ్ ఛార్జీల ద్వారా వచ్చే ఆదాయం సామర్థ్యం మాత్రం రూ.21,418 కోట్లు. రెవెన్యూ లోటు రూ.8,789 కోట్లు ఉంది. దీంట్లో జెన్‌కోకు నికరలోటు రూ.7,262 కోట్లు ఉండగా వ్యవసాయ రంగానికిచ్చే ఉచిత విద్యుత్ కూడా రూ.3,800 కోట్లు ఉంది. ఇప్పుడున్న లెక్కల ప్రకారం మన తెలంగాణ జెన్‌కోకు మొత్తం రెవెన్యూ లోటు రూ.11 వేల 62 కోట్లు. దీన్ని పూడ్చాల్సిన అవసరం ఉంది. జెన్‌కోను నష్టాల ఊబి నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది, కాబట్టి ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీ సుమారు రూ.11 వేల కోట్లు మొత్తం జెన్‌కోకు అందేలా చూడాలి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.4,585 కోట్లు సబ్సిడీ ఇచ్చినప్పటికి, ఇంకా రూ.6,477 కోట్లు సబ్సిడీ రావాల్సి ఉన్నందున తెలంగాణ జెన్‌కో నష్టాల్లో ఉందనే చెప్పాలి. జెన్‌కో, ట్రాన్స్‌కో ఆదాయ సామర్థ్యం పెంచుకోవడం ద్వారా ఈ లోటును పూడ్చుకొనే అవకాశం లేదు కాబట్టి, ప్రభుత్వం ఈ భారాన్ని విద్యుత్ సంస్థల మీద వేయకుండా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నష్టాలను అధిగమించడానికి ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించి, తెలంగాణ జెన్‌కోకు సహకారం అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదృష్టం ఏమిటంటే ఉదయ్ ఫ్యామిలీ స్కీమ్‌లో కేంద్రప్రభుత్వంతో చేరడంతో రానున్న రోజుల్లో మన తెలంగాణ జెన్‌కోకు కొన్ని మెరుగైన అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 9 గంటల విద్యుత్‌ను ఇస్తున్నామని ప్రచారం చేసినా వాస్తవానికి ఐదు నుండి ఏడు గంటలు మాత్రమే ఇచ్చేది. ప్రస్తుత ప్రభుత్వం కూడా 9 గంటలు ఇస్తున్నామని అంటున్నప్పటికీ 6,7 గంటల కన్నా ఎక్కువ ఇవ్వడం లేదనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. విద్యుత్ పరిశ్రమలో 20వేల ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ సిబ్బంది ఉండగా, వారిలో 1,178 మంది కాంట్రాక్టు జె.ఎల్.ఎమ్.లను మాత్రమే క్రమబద్ధీకరించారు, మిగతా వారిని కూడా క్రమబద్ధీకరించాల్సి ఉంది. ముఖ్యమంత్రి గారు, నేను విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులను కలిసి తెలంగాణ ఆందోళనల్లో అనేక సభల్లో పాల్గొన్నాము, ఇక్కడున్నటువంటి చాలా మంది కూడా మాతోపాటు ఉన్నారు. ఆనాడు విద్యుత్ ఉద్యోగులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు వారందరినీ క్రమబద్ధీకరిస్తామని మనమందరం కలిసికట్టుగా హామీ ఇచ్చాము. తెలంగాణ ఉద్యమాలైన 42 రోజుల సకల జనుల సమ్మె గాని, భారత్ బంద్, ఛలో హైదరాబాద్, సహాయ నిరాకరణ, నిరాహారదీక్ష, సత్యాగ్రహం మొదలైన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి అగ్రభాగంలో ఉన్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాల్సిందిగా ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నాను.

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యుత్ శాఖకు సంబంధించి నాల్గవ తరగతి ఉద్యోగులందరూ ఈ రోజు ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించబడ్డారు. అక్కడ చాలా వివక్ష జరుగుతోంది. హెచ్.ఒ.డి.లు, ఉన్నత స్థాయి ఉద్యోగులు అందరూ ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన వారు ఉన్నారు. కాబట్టి విద్యుత్ శాఖలో క్లాస్-4 ఉద్యోగుల తోపాటు ఎవరైతే ఆంధ్ర రాష్ట్రంలో పని చేస్తున్నారో వారందరినీ తెలంగాణకు తీసుకురావడం ద్వారా వారిని ఆదుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యుత్ సమస్య చాలా కీలకమైన సమస్య, అది అభివృద్ధికి సూచిక. విద్యుత్ వినియోగం ఎంత ఉంది, విద్యుత్ ఉత్పత్తి ఎంత ఉంది అనే విషయం మీద ఆ రాష్ట్రం, ఆ ప్రాంతం లేదా ఆ దేశం యొక్క అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. మన తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన విద్యుత్‌ను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలి. అన్ని రంగాలలో అగ్రికల్చర్ సెక్టార్ కావొచ్చు, పారిశ్రామిక, కార్పొరేట్ సెక్టార్ ఏదైనా కాని, దాని వినియోగం కూడా అదే స్థాయిలో ఉండే విధంగా చూడాలి. కావాల్సిన విద్యుత్‌ను ఇచ్చి మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంది. దాన్ని అందిపుచ్చుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: వ్యవసాయానికి సంబంధించి 9 గంటల సరఫరా లేదనే విషయంలో చిన్న విన్నపం. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు పెంచి, ఉత్పత్తిని పెంచి రైతులకు పోయిన రబీలో 9 గంటలు కరెంట్ ఇస్తామంటే, దానికి రైతులు "సార్ మా బోర్లలో నీళ్లు లేవు, 9 గంటలు ఒకేసారి ఇస్తే కష్టం, అందుకోసం మధ్యాహ్నం 6 గంటలు, సాయంత్రం 3 గంటలు ఇవ్వమని" వారు కోరగా, వారు కోరిన విధంగా ఆయా ప్రాంతాలలో ఇవ్వడం జరుగుతోంది. మొన్న ఖరీఫ్‌లో వ్యవసాయదారులకు నాణ్యమైన కరెంట్‌ను 9 గంటలు సరఫరా చేశాము. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగినందు వల్ల ఇబ్బంది లేదు. గత ప్రభుత్వ కాలంలో రెండు, మూడు గంటలు మాత్రమే కరెంట్ ఇచ్చినప్పుడు ఆ భూమిలో పంట పండాలంటే ఒక్క బోరు ఉన్న రైతు రెండు, మూడు బోర్లు వేసుకున్నాడు. అప్పుడు మూడు బోర్లు నడిచాయి. ఇప్పుడు 9 గంటల కరెంట్ ఇస్తున్నాము కాబట్టి ఒక్క బోరుతోనే పనులు నడుస్తున్నాయి. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు కె.సి.ఆర్. గారు తీసుకున్న నిర్ణయంతో రైతులకు ఖరీఫ్‌లో గాని, రబీలో గాని 9 గంటల కరెంట్ కచ్చితంగా ఇస్తున్నాము. రైతులు ఎక్కడైతే మాకు 9 గంటలు కంటిన్యూగా ఇవ్వొద్దని అడుగుతున్నారో అక్కడ మాత్రమే 6 గంటలు ఒకసారి, 3 గంటలు ఒకసారి కరెంట్ ఇస్తున్నాము.

**2.00 మ.** SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Hon'ble Speaker Sir, the statement made by the Minister for Energy on the power situation in the State is in fact a progress report on the functioning of this sector in the two and half years of TRS Government in Telangana State.

To begin with, I compliment the Minister for Energy for his measures to tackle the power situation effectively in the newly formed State. The State has faced severe power cuts during summer in 2014 but the situation has improved with almost hassle-free supply during the summers of 2015 and 2016. At the same time, I would also like to compliment the Minister for Energy, Energy Department and all the officials, who are involved in this effort. The State has been able to overcome the power shortage with the capacity addition of almost 2000 MWs., through Kakatiya Thermal Power Station, Singareni Thermal Power Project, Jurala Hydel Power Project. Even though, the Minister for Energy has stated that there has been no official power cuts since 20th November, 2014 for all categories of consumers, our experience shows that there are unofficial power cuts in some parts of the city.

I would like to bring to the kind notice of the Hon'ble Minister that during the last two years the demand is increasing but the demand has never reached its real peak due to severe drought situation and also due to depletion of ground water table. Now, after a very good monsoon, the ground water table has risen and demand from the farming sector for power has also risen. I would like to come on record and say that our farming sector is mostly dependent on the pumps.

یہ پمپس استعمال نہیں ہوئے تھے کیونکہ زمین میں پانی نہیں تھا۔ اس وجہ سے میں آپ سے یہ ضرور کہوں گا کہ بہت بڑی مدد ہوئی کہ واٹر ٹیبل نیچے تھا۔ آج بارش ہوئی ہے، واٹر ٹیبل اوپر ہوا ہے، لیکن ایک اور مدد آپ کے پاس آ گئی ہے demonetization کی وجہ سے کہ کسان seed نہیں خرید سکا، کسان seed ڈال نہیں سکا اور ہماری جملہ زمین جہاں پر زراعت ہوتی ہے، وہ بھی کم ہو گئی۔

In the next year, if we have good monsoon and the effects of demonetization are brought under control, I am sure, the demand is going to increase. So the question which needs to be answered is that when the demand increases, will we be able to cope up the situation? This is an important aspect, which the Government needs to look into it.

Before, I discuss other aspects of power cuts in the State, I would like to draw the attention of the Minister for Energy with regard to power supply in twin cities of Hyderabad and Secunderabad, especially the south and west part of the city. The consumers in other parts of Telangana might have received relief but there is no respite to the consumers of these areas because of transformer break downs and poor distribution system. Nearly,

1.50 lakh consumers have been affected due to such problems. The people of these two areas of old city have lodged as many as 10 lakh complaints during the past two years with Southern Power Distribution Company Limited. If I am wrong, I may be corrected in this regard.

Sir, the jurisdiction of Southern Power Distribution Company Limited extends to Hyderabad, Nalgonda, Mahbubnagar, Siddipet and Medak districts, however the distribution company received more number of complaints from the consumers of old city. The annual revenue requirement (ARR) report of the distribution company has admitted that there was rise in number of power break downs in the past two years. According to the officials, the break downs were more at the 11 a K.V. sub station due to which there was failure to supply power to the consumers. As many as 7768 break downs were reported during 2015-16. The number of break downs reported in the first half of 2016-17 was 6518. Even in the number of consumers affected due to various distribution problems, the south zone stood on the top with 11.48 lakhs affected consumers.

11.5 lakh affected consumers صرف south zone میں تھے، اور یہ ہمارے پرانے شہر حیدرآباد کا ہے۔

The main reason for that is that we have 100 KV transformers, on which we can accommodate some 100 consumer connections. But in old city, we have more than 200 consumers on 100 KV transformers. What happens is that —

100 KV transformer وہ گرم ہونے لگتا ہے۔ جیسے ہی وہ گرم ہونے لگتا ہے اس کو بند کر دیتے ہیں۔ دو گھنٹے گھنٹے ہیں اس کو ٹھنڈا ہونے کے لئے...

When it is cooled down, they restart it.

اس transformer کے ذریعہ چھ گھنٹے مسلسل سپلائی کرنے کے بعد وہ پھر گرم ہو جاتا ہے۔ پھر اس کو دو گھنٹے بند کر دیتے ہیں۔

This is the situation that is happening in old city. In order to tackle the situation, we need to have new transformers. When we demand for new transformers, a complicated situation arises because every body wants a continuous power supply but no body wants a transformer in front of their residence or their locality. What we could do is that we can enhance the capacity of the existing transformer from 100 KV to 200 or 250KV in the same place. But this has not been done. We have been requesting for this particular demand and this has not been attended as yet by the Government.

According to the experts, the distribution companies have not been spending enough money for improvement of infrastructure for the past few years. The distribution company has been hiking the power tariff very often and has also collected fuel charges earlier but they did not bother to improve or replace the old lines and transformers so as to reduce the burden on the existing feeders. Mr. Venu Gopal Rao, Convener, Center for Power Studies has said this; I am just bringing this to your kind notice.

It has been alleged that in old city, there is power theft and the people do not make the payment regularly. As far as this month is concerned, because of demonetization, the collection of revenues has increased. It is in a very good shape. In and around Rangareddy District an amount of Rs.50 crores of additional money has been paid by the consumers. As far as old city is concerned, this month the revenue collections have touched 130%. When the money is there, kindly spend that money. It is my humble request.

جب پیسہ آیا ہے تو اس کو خرچ کیجئے۔ لوگ آ کر ڈالتے گئے۔ جب پیسہ آیا ہے تو میں اس پیسہ کو خرچ کرنا چاہئے۔

We should spend the money and we should see that power crisis and power problems which are there in the poorest of the poor area should be tackled. I am also to point out that the T.S.S.P.D.C.L., has not taken up a single work for underground cabling in old city during the last two years. The existing 11 KV underground cables were laid several years ago and presently they are under- utilized for the reason that they have multiple cable joints. The cables with number of joints are in service in old city. For instance, 11 KV 185 square millimeters underground cable can carry a maximum load of 170-180 amps under healthy and new conditions. The same cable with multiple joints would be having a carrying capacity of only 90-100 amps. If I am wrong, I may be corrected. All the age old underground cables with multiple joints need to be replaced immediately. The requirement in old city is 100 Kms. For instance, we have eight numbers of underground cables in Chandrayangutta Sub Station. In the month of November, 2015 there was no power supply for 18 hours continuously because of cable failure. Even three days ago, again we did

not have power supply in old city for seven hours continuously. This is the real situation.

Mandi Mir Alam area, Moghalpura area, Malakpet area, seven hours Sir. Late in the night at 12 o clock, I had to call S.E. I spoke to him. Then we said we have this problem. This is the major problem. He attended. Then at 2 o clock in the night again we had power. So this is the problem which we need to understand. And also Sir, the major problem in the old city is that…

2.10 మ. In order to cater to the peak summer demand, the enhancement of all 8 MVA power transformers in all 33 kv/11kv Sub Stations is necessitated and at a peak load of 300 amps on the 33 kv side, the unscheduled load reliefs (power cuts – 1 hour and above) due to over load are effected by the authorities of TSSPDCL. This is despite the good power position under the TRS government. Hence, the enhancement of all power transformers from 8 MVA to 12 MVA needs to be effected immediately before the end of January 2017. In the name of load relief, power cuts are being imposed for hours and people are suffering. Also, examination season is coming. Students would be preparing for their exams. In Old City because of fee reimbursement, scholarship facilities and awareness many children want to get educated. We need to see that the power supply is uninterruptive. Not only in Old City but in the Hyderabad and the entire State of Telangana all our children would be going for examination (URDU) Through you I would like to bring to the kind notice of the Government and the power minister that many schools do not have power.

What would happen in the coming summer season? The total requirement of LT 70 Sq.MM cable for narrow lanes of old city was approximately 200 kms. But despite repeated demands, the officials have allotted only a meagre 25 K.S to Old City and this demand is pending since last two years. Not a single improvement work was taken under the improvements since April 2016. The TSSPDCL officials are always stating " non availability of budget" as a reason . This needs to be looked into thoroughly. My party AIMIM has always demanded for enhancement of LT Distribution Transformers under different projects. But not a single transformer has been enhanced from 315 kva to 500 kva or 160 kva to 315kva. The TSSPDCL is only interested in procuring 100kva new transformers and no enhancement works are being done for the reasons known to them.

Severe problems were faced by the people of Old City even during the holy month of Ramzan earlier this year. Many power outrages occurred and the people expressed their unhappiness. The same complaint was lodged by the Hon'ble MP Saab Barister Asaduddin Owaisi with the Hon'ble Chief Minister but no action was taken.

One 100 kva transformer is capable upto 100 services whereas in old City and other parts of city all 100 KVA transformers are having approximately 180 to 200 service connections which is clear indication of overloading leading to power cuts. In the last 2 years, neither the number of transformers were increased or their capacity was enhanced. On emergency basis minimum 400 number of 160 KVA; 200 number of 315 KVA and 100 numbers of 500 KVA transformers are required in Old City and surrounding areas. The Government should replace old 100 KVA with 160 KVA 160 KVA with 315 KVA and 315 KVA with 500 KVA to reduce the over loading and consequent power cuts. There is no separate Assistant Divisional Engineer for Chandrayangutta Constituency 11 kv feeders. Now existing CBD- Assistant Divisional Engineer of Charminar looking after the 50 numbers of Charminar 11 KV feeders and also 50 number of Chandrayangutta 11 kv feeders. We have recommended for bifurcation of Charminar CBD and creation of new separate CBD for Chandrayangutta constituency for 50-11 K.V. feeders.

133 KV Sub Station sanction last 2 years back at Bandlaguda till now works not yet started. If this substation started surrounding Chandrayangutta, Bhadurpura and Charminar constituencies will be benefited. This long pending issue. Government land, beside Midhani Bus Depot , Kanchanbagh one more 133 KV substation to be taken up to meet the present demand of that localities. 33 KV Ghouse Nagar works not yet started. 33 KV Mohd, Nagar, Edi Bazar- nearly Railway Track 2 acres of land given by the government work not yet started.. Mohd Nagar Ghouse Nagar,

Bundlaguda, Ismail Nagar, Vadiye Farhan, colonies of consumers suffering due to power fluctuations. Bunch cable not supplied to the department- 20 KM required for Chandrayan-gutta Constituency instead of that only 2 KM. Kishan Bagh substation 132 KV sub land has to be given GHMC land.

Sir, the energy Minister has stated that the power utilities have reduced the transmission and distribution loses by one percent, staggered the loads to 24 hours of the day increase the generation through the TSGENCO power plants, made short term power purchase agreements and purchased power from the power exchange. These measures have led to substantial improvement in the power supply position in the state.

The Energy Minister has also stated that the power utilities have reduced the transmission and distribution losses by one percent, staggered the loads to 24 hours of the day, increased the generation through the TSGENCO power plants, made short term power purchase agreements and purchased power from the power exchange. These measures have led to substantial improvement in the power supply position the state.

The Energy Minister has also spelt out the measures for augmentation of thermal power capacity by 5880 MW at a cost of Rs.37,600 crores and strengthening of the transmission and distribution network in the state at an investment of Rs.42000 crore. However, there is an urgent need for completing the works relating to 400 KV ring system around GHMC area by erecting 400 kv lines and setting up six numbers of 220 KV substations in the twin cities.

All the AIMIM legislators (MLAS and MLCs) had met the TSSPDCL Chairman Raghuma Reddy Sahab and other two officials. We had discussed with them about the establishments of new 220 KV, 132 KV,33/11 KV sub stations in the southern and western parts of the twin cities.

We had also discussed about augmentation of the transmission and distribution network and expeditious completion of underground cabling. These works are proceeding slowly and there is need to expedite all these works.

I would like to point out that the improvement of the power supply situation has come with increasing costs to power consumers of all categories in the State.

Since the last two years, the power tariffs have been hiked two times. From April1 2015 the power tariffs had been hiked by 4.42% for the consumers with consumption above 200 units per month. The power tariff hike affected the consumers steeply as they had to shell out an additional Rs. 816 crore on the new tariff during the financial year 2015-16. Again with effect from July 1, 2016 the power tariff was hiked again by 7.5% placing an additional burden of Rs.1527 crore on the consumers and only those consuming less than100 units per month have been spared from the tariff hike during 2016-17.

Once again, the third power tariff since the formation of Telangana state is on the cards. The two power distribution companies are proposing a tariff hike to place an additional burden of Rs. 2-000 crore from the consumers during the forthcoming financial year 2017-18. The Discoms have already their Annual Revenue requirements with the Telagana State Electricity Regulatory Commission.

I conclude with the request to the Government to not to impose the third power tariff hike on the consumers as they already effected badly but earlier live metres.

**2.20 మ.**

శ్రీ ఆర్. కృష్ణయ్య: అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయేటప్పుడు మన రాష్ట్రంలో కరెంట్ ఇబ్బందులొస్తాయని పదేపదే గత పాలకులు చెప్పారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవ, విద్యుత్ శాఖ నిరంతర కృషి ఫలితంగా గతంలో కంటే కూడా మెరుగైన విద్యుత్‌ను మనం ఇప్పుడు పొందగల్గుతున్నాం. అయితే మనం వినియోగిస్తున్న విద్యుత్‌కు ఎక్కువ ఖర్చు అవుతున్నప్పటికీ రైతులకు, పారిశ్రామికవేత్తలకు, గృహవినియోగదారులకు ఉపయోగపడాలనే వాస్తవిక దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని నేను అభినందిస్తున్నాను. అయితే ఇదే సందర్భంలో మనకు రెండు దృక్పథాలు అవసరం కాబట్టి శాశ్వతమైన దీర్ఘకాలిక దృక్పథం కావాలి. ఎందుకంటే మనం ఇప్పుడు తాత్కాలిక వ్యూహంలో అంటే ఇప్పటి అవసరాలకు, ఇప్పటి ప్రయోజనాలను

వెంటనే బెనిఫిట్ పొందే పద్ధతులలో ముందుకెళుతున్నాం. ఈ విధంగా సత్ఫలితాలనిస్తున్నప్పటికీ దీర్ఘకాలిక, శాశ్వత వ్యూహం మనకు అవసరం. ఇప్పుడు మనకు అందుతున్న విద్యుత్ రెండు రకాలుగా అంటే బొగ్గు ద్వారా థర్మల్ విద్యుత్ మరియు నీటి ద్వారా జల ఆధారిత ద్వారా విద్యుత్ మాత్రమే లభిస్తున్నది. యురేనియం విద్యుత్ మనమెవరం కోరుకోవడం లేదు, అది రావడం లేదు. కానీ శాశ్వతమైన పరిష్కారం కోసం మనందరం సోలార్ ఎనర్జీని ప్రోత్సహించాల్సిన అవసరమున్నది. రైతులకు సబ్సిడీ మీద విద్యుత్‌ను అందిస్తున్నాం కాబట్టి ప్రభుత్వానికి భారం తగ్గించుకునేందుకు కేంద్రప్రభుత్వం సోలార్ ప్లాంట్ల కోసం సబ్సిడీని ఇస్తుననందున రాష్ట్ర ప్రభుత్వం కూడా సోలార్ విద్యుత్ గురించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతులతో సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేయించి సోలార్ విద్యుత్‌ను వారే స్వంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోగలిగితే స్వయంసమృద్ధితోబాటు శాశ్వత పరిష్కారం లభించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి భారం తగ్గుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ మీద ప్రత్యేక దృష్టి సారించి అవసరమనుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంటును తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా యాదాద్రి, భద్రాద్రి, మణుగూరు వంటి కొత్త ప్లాంట్ల మీద ప్రత్యేక దృష్టిసారించాలి. అదృష్టవశాత్తు మనకు బొగ్గు నిల్వలు ఎక్కువ ఉన్నప్పటికీ అది ఎక్కువ వినియోగించుకోలేం. ఎందుకంటే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వాడుకుంటేనే చాలా కాలం ఉపయోగించుకోగల్గుతాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల నుంచి ఖరీదైన బొగ్గును కొనుగోలు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటున్న పరిస్థితులు మనందరికీ తెలుసు. కాబట్టి అటువంటి పరిస్థితులు ఎదురుకాకుండా సోలార్ విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినట్లైతే ఎవరి ఇంటి మీద వారు, ఎవరి వ్యవసాయ పంపు దగ్గర వారు సోలార్ ప్యానళ్లను పెట్టుకోగల్గుతారు. అవసరమనుకుంటే దీని గురించి ఒక రీసెర్చ్ వింగ్‌ను ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే పద్ధతులను కనుగొనడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచిస్తున్నాను. ఎందుకంటే ఇది దీర్ఘకాలిక వ్యూహమే కాకుండా శాశ్వత పరిష్కారంగా కూడా ఉపయోగపడుతుంది.

అదే విధంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చినప్పటికీ అందులో స్పష్టత లోపించింది. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వారి ప్రాణాలను వైర్ల మీద పెట్టి ఉద్యోగం చేస్తుంటారు కాబట్టి నిర్దిష్ట కాలపరిమితిలో వారందరినీ ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే వర్క్‌లోడ్ ఎక్కువ ఉన్నది, మ్యాన్ పవర్ అవసరమున్నది, ఇంకొకవైపు ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు రిస్కు కూడా ఎక్కువగానే ఉన్నందున వారందరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా వెనుకబడిన కులాలలో అనేక రకాలైన కుల వృత్తులున్నాయి. ఈ మధ్య కాలంలో కులవృత్తులు చేసుకునేవారు షాపులు పెట్టుకొని మోడ్రనైజేషన్ చేస్తున్నారు. ఇటువంటి వారికి విద్యుత్ ఛార్జీలను డొమెస్టిక్ కేటగిరీ కింద మాత్రమే విధించాలి తప్ప కమర్షియల్ ఛార్జీలను వసూలు చేయకూడదు. కులవృత్తుల వారికి డొమెస్టిక్ కేటగిరీ ఛార్జీలను వేస్తే వారిని ప్రభుత్వం ప్రోత్సహించి నట్లవుతుంది. ఎందుకంటే కులవృత్తులు చేసుకునే వారు తరతరాలుగా వెట్టి చాకిరీ చేసి సమాజాన్ని నడిపారు. ఇప్పటి యాంత్రిక సమాజంలో కులవృత్తులను ప్రోత్సహించడానికి, ఆ వృత్తులను మెరుగుపర్చడానికి, సమాజానికి మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడుతున్నందున వారికి డొమెస్టిక్ కేటగిరీ ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలి.

గృహ వినియోగాలకు సంబంధించి వసూలు చేస్తున్న విద్యుత్ ఛార్జీల పద్ధతిలో కొంతవాస్తవం ఉన్నప్పటికీ 201 యూనిట్లు దాటగానే మొదటి యూనిట్ నుంచి అధిక ఛార్జీ వేస్తున్నారు. ఆ విధంగా కాకుండా హేతుబద్ధమైన పద్ధతిని అవలంభిస్తే బాగుంటుంది. కాబట్టి ప్రభుత్వం మరొక్కసారి ఈ విషయం గురించి పునరాలోచించి డొమెస్టిక్ కేటగిరీ ఛార్జీలకు సంబంధించి ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండే విధానాన్ని అవలంభించాలి. ప్రభుత్వం ఇప్పటికే కొన్ని వర్గాలకు సంబంధించి చాలా మినహాయింపులు ఇవ్వడంతోబాటు చాలా తక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్నది కాని మధ్యతరగతి కుటుంబాలకు కూడా అశాస్త్రీయమైన సైంటిఫిక్ విధానాన్ని అవలంభించి మరింత భారం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

వ్యవసాయానికి సంబంధించి నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం అక్కడక్కడ కొన్ని వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయి. కాబట్టి విద్యుత్ సరఫరాలో నాణ్యత పెంచడానికి చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే వ్యవసాయ మోటార్లు కాలిపోతే ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటాయనే ఉద్దేశంతో గతంలో ప్రభుత్వం చెప్పిందేమిటంటే రైతులకు వ్యవసాయ మోటారు, మీటర్లు సరఫరా చేస్తామని చెప్పింది. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి వ్యవసాయ మోటార్లు విరివిగా కాలిపోవడం కూడా ఒక

కారణమైనందున ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నప్పటికీ అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి. అందువల్ల వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా విద్యుత్ శాఖలోని డైరెక్టర్లు, ఛైర్మన్‌ల నియామకాలకు సంబంధించి సామాజికన్యాయం పాటించడం లేదని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను. విద్యుత్ శాఖలో 20 మంది డైరెక్టర్లను నియమిస్తే అందులో బి.సిలకు చెందిన వారు కేవలం ముగ్గురే. 52 శాతం జనాభా ఉన్న బి.సిలలో అత్యంత ప్రతిభ కలిగిన వారున్నారు. వరంగల్ డిస్కం ఛైర్మన్‌ను అయితే అర్ధాంతరంగా ఎలాంటి కారణం లేకుండా విధుల నుంచి తొలగించినప్పటికీ మేం ప్రశ్నించలేదు. అందువల్ల నియామకాల విషయంలో ప్రభుత్వం సామాజికన్యాయం పాటిస్తే బాగుంటుంది. జనాభా నిష్పత్తి ప్రకారం అందరికీ సామాజికన్యాయం కల్పించే విధంగా నామినేటెడ్ పోస్టులలో కూడా రిజర్వేషన్లు కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు అనేకసార్లు చెప్పారు. కాబట్టి దీనిని అమలు చేయడం కోసం మంత్రివర్యులు ఇకముందు నియమించే డైరెక్టర్ పోస్టుల విషయంలో సామాజిక న్యాయం పాటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నాను. తప్పనిసరిగా శాశ్వత పరిష్కారం కోసం సోలార్ మరియు విండ్ ఎనర్జీని ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**2.30 మ.** శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, విద్యుత్ శాఖా మంత్రి గారు నోట్‌ద్వారా సవివరంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ భాగం బావుల, లిఫ్ట్‌ల మీద ఆధారపడి మెట్ట ప్రాంతంలో పంటలు పండిస్తారు, గత రెండు, మూడు సంవత్సరాలుగా వర్షాభావం వల్ల పంటలు కొంత మేరకు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో కొన్ని జిల్లాలు మినహా అన్ని ప్రాంతాల్లో ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురవడం వల్ల భూగర్భ జలాలు బాగా పెరిగాయి. రైతులు పంటలు పండించడానికి సుముఖంగా ఉన్నందున ప్రభుత్వం రైతులకు నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్‌ని ఇవ్వాలి. 50-100 కిలోమీటర్లు విద్యుత్ లైన్స్ వేసిన చోట్ల లైన్ లాస్ ఉంటోంది. 15 శాతంగా ఉన్న లైన్‌లాస్‌ను పూర్తిగా తగ్గించాలి. నదులు మరియు వాగుల మీద ఉన్న లిఫ్టులకు సక్రమంగా విద్యుత్ సరఫరా మరియు సరైన మరమ్మత్తులు లేకపోవడం వల్ల అనేక లిఫ్టులు పని చేయకుండా మూత పడ్డాయి. భద్రాచలం జిల్లాలోని మా వాజేడు, వెంకటాపురం మండలాలు మీ సొంత నియోజకవర్గమైన భూపాలపల్లిలోకి వచ్చాయి. పూసూరు లిఫ్ట్ ఇరిగేషన్ మరియు సోరవిడు లిఫ్ట్‌స్కీములు దెబ్బతిన్నాయి. వీటి ద్వారా సుమారు వెయ్యి నుండి రెండువేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం వాగుల మీద లిఫ్టులకు సరైన విద్యుత్ అందని పరిస్థితి నెలకొన్నది. తక్షణమే వీటికి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, విద్యుత్‌ను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్లు ఉన్న చోట వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏజెన్సీ ప్రాంతాలోని గిరిజన మరియు ఇతర రైతాంగం పంటలు పండించడం కోసం విద్యుత్ కనెక్షన్ల నిమిత్తం ధరఖాస్తులు చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం ధరఖాస్తుల చేసిన వారందరికి కనెక్షన్లు ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా తగు సిబ్బందిని కూడా నియమించాలి. ఔట్ సోర్స్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులను కాలాయాపన లేకుండా, అపోహలకు అనుమానాలకు తావులేకుండా, ప్రభుత్వం చెప్పిన విధంగా వెంటనే వారిని రెగ్యులర్ చేయాలి. గత 15-20 సంవత్సరాలుగా నల్లగొండ, ఖమ్మం మరియు వరంగల్ జిల్లాలో 200 మంది స్టోర్ హమాలీలుగా పనిచేస్తున్నారు. వీరికి ఎటువంటి వేతనాలు లేవు. వీరు అనారోగ్యానికి, ఆపదలకు గురౌతుంటారు. కావున, వీరిని వెంటనే రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి గారికి ఐదారు సార్లు లేఖలు వ్రాయడం జరిగింది. సింగరేణిలో 20వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. సింగరేణిలో 1,17,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇప్పుడు 57740 మందికి తగ్గారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పెరగడానికి కూడా వారు అధికంగా పని చేస్తున్నారు. వీరికి కోల్ ఇండియా వేతనాలు, బోనస్ అమలు జరగడం లేదు. వీరికి బకాయిలుగా ఉన్న 600 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సింగరేణి ఓసిలో కొత్తగూడెం, ఇల్లందు ప్రాంతాల్లో భూములు కోల్పోయిన 600 మంది పేద గిరిజనులకు మరియు ఇతరులకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై అనేక ధర్నాలు చేయడం మరియు మంత్రులను కలవడం జరిగింది. పట్టణాల్లో, గ్రామాల్లో 30-40 సంవత్సరాల క్రితం నిర్మించిన కాలనీల్లోని ఇండ్ల మీద నుంచి 11kv , 33kv లైన్స్ పోవడం వల్ల అనేక విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. భద్రాచలంలోని సుందరయ్య నగర్, భగవాన్‌దాస్ మొదలైన ప్రాంతాల్లో మరియు పెద్దపల్లి వంటి గిరిజన గ్రామాల్లో ఇండ్లపై నుంచి 33kv లైన్లు వెళ్లడం వల్ల అక్కడ పరిస్థితి చాలా భయంకరంగా ఉన్నది. వర్షాలు, గాలులు వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అలాంటి పరిస్థితులను నివారించాలని కోరుకుంటున్నాను.అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని కోరుకుంటున్నాను. ట్రాన్స్‌ఫార్మర్లను 24

గంటల్లో అందించాల్సి ఉన్నప్పటికి కొన్ని చోట్ల ఆలస్యం అవుతోంది. కావున వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లను అందించాలని కోరుతున్నాను. ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ట్రాన్స్‌పార్మర్స్ సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉమ్మడిగా జిల్లాకేంద్రాల్లో పెట్టడం వల్ల ట్రాన్సాఫార్మర్లకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని, రైతులకు మెరుగైన కరెంట్‌ని అందించే విధంగా, 9 గంటల పాటు రైతులకు విద్యుత్‌ని అందించేలా భరోసాను ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను మరియు హమాలీలను వెంటనే రెగ్యులర్ చేయాలని, లిఫ్ట్‌ల మరమ్మత్తులు వెంటనే చేయాలని సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి: అధ్యక్షా, మనిషి మనగడకు కరెంటు ప్రధానమైనది. ప్రభుత్వం విద్యుత్ సమస్యపైన ఎన్ని రోజులైన సభలో చర్చిద్దామంటే తమ గత భాగోతం బయటపడుతుందనే భయంతో ప్రతిపక్షమైన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు సభ నుంచి పారిపోయాయి. గతంలో ప్రతిపక్షాలు శాసనసభను 10 రోజులు నడిపించమని అడిగితే ప్రభుత్వం 5 రోజులు నడిపేది. ఈ రోజు ప్రతిపక్షాలు 20రోజులు సభ జరపాలని కోరగా 21 రోజుల పాటు సమావేశాలను నడుపుదామని ముఖ్యమంత్రి గారు ముందుకు వస్తే ప్రజాసమస్యలపై కొట్లాడాల్సిన, ప్రజాసమస్యలను ఎండగట్టాల్సిన ప్రతిపక్షాలు సభ నుంచి పారిపోతున్నాయి. శాసనసభలో మన ప్రాంత సమస్యలు లేవనెత్తుతాడని, మన సమస్యలు పరిష్కారం చేస్తారని ప్రజలు ఓట్లు వేస్తే, ముఖ్యమైన కరెంటు గురించి మాట్లాడకుండా, తమ బాధ్యతను మరిచిపోయి ప్రతిపక్షాలు సభ నుంచి పారిపోయనందుకు నేను చాలా సిగ్గు పడుతున్నాను. సోమవారం నుంచైనా వారు చర్చలో పాల్గొనేలా వారికి మంచి బుద్ధిని ప్రసాదించాలని దేవుడుని నేను మనసారా కోరుతున్నాను. వాళ్ల బండారం బయటపడుతుందని, రేపు ప్రభుత్వం చర్చ పెడితే దానికి మూల్యం చెల్లించాల్సి వస్తుందని, వాళ్లు సభనుంచి పారిపోతున్నాను. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో పార్లమెంటును కొనసాగించలేదు, ఇక్కడ శాసనసభను కొనసాగించడం లేదు. ఇంత దారుణమైన ప్రతిపక్షాలను ఇప్పటివరకు చూడలేదు. తెలంగాణ చరిత్రలో కటిక చీకటి అధ్యాయానికి పరిసమాప్తి పలుకుతూ, కరెంటు కోతలు, అర్ధరాత్రి కరెంటు షాకులకు గురై బ్రతకరనే పరిస్థితులు ఇక తెలంగాణలో ఉండవనీ, చీకటి నుండి వెలుగులోకి తెలంగాణ ప్రయాణం, భవిష్యత్ అంత విద్యుత్ కాంతులు విరజిమ్మే తెలంగాణ కోసమే. ఎన్నికల ముందు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అద్దం పడుతూ మేము ప్రకటించిన మ్యానిఫెస్టోలో విద్యుత్ సమస్యను ప్రస్తావిస్తూ మేము ఏమి చేయగలమని రాసుకున్న అధ్యాయంలోని ముగింపు మాటాలే ఇవి.

**2.40 మ.** అధ్యక్షా, టి.ఆర్.ఎస్. పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో వాగ్దానం ప్రకారం అక్షరం అక్షరం సాధించేలా చూపించాము. తెలంగాణ ప్రజల బ్రతుకుల్లో ఇంత కాంతిని నింపే రోజు వస్తుందని ఆనాడు ఎవ్వరూ నమ్మలేదు. కోతలు లేని కరెంట్ కాదు, అసలు కరెంటే ఉండదు, ఏ నాటికీ తెలంగాణ కరెంట్ సమస్య పరిష్కారం కాదని మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆఖరి కిరణం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు తెలంగాణ విడిపోతే అంధకారంలో మునిగిపోతుందని ఒక బోర్డ్ పెట్టి, పాయింట్‌స్టిక్‌తో చూపిస్తూ, అంకెల లెక్కలు వివరిస్తూ చెప్పారు. కిరణ్ కుమార్ రెడ్డి అంధకారంలోకి పోయారు. తెలంగాణ విద్యుత్తుతో వెలుగుతోంది. సమైఖ్య రాష్ట్రం కాలగర్భంలో కలిసిపోయింది. ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. గారి నాయకత్వంలో తెలంగాణ వెలుగులు విరజిమ్ముతుంది. అంటే ప్రతిపక్షాలకు తమ భవిష్యత్తు మీద చీకట్లు కమ్ముతున్నాయి. భయం పుడుతుంది అందుకే వారు చర్చలకు రాకుండా పారిపోతున్నారు. ఇంతకు ముందు 14-15గంటలు కరెంట్ ఉండేది కాదు. ఈమధ్య కాలంలో గ్రామంలోని రైతాంగం వద్దకు రాత్రి 9.30నిమిషాలకు వెళ్లాను. అక్కడ 5-6వేల మంది ప్రజలు ఉన్నారు. కరెంట్ పోయింది. ఒక స్టాండ్ మైక్ తెమ్మని మా పి.ఏ.కి చెప్పినప్పుడు ఇది కాంగ్రెస్ కరెంట్ కాదు, కేసీయార్ కరెంట్ రెండు నిమిషాల్లో వస్తుందని ఒక రైతు అన్నాడు. ఇంతకన్నా ఉదాహరణ ఏమి కావాలి. గతంలో ప్రభుత్వం మంచిపని చేస్తే ప్రతిపక్షాలు మెచ్చుకునేవి. కానీ, ఈసారి ప్రతిపక్షాలకు ఏమి బుద్ధి పుట్టిందో మంచి పని చేసినా ప్రభుత్వం మంచి పని చేస్తోందని చెప్పలేకపోతున్నారు. అంటే వాళ్లు మేము చెయ్యము, మీరూ చేయొద్దనే ఆలోచనలో ఉన్నారు తప్ప మీరు చేశారు మేము అభినందిస్తామని అనడం లేదు. యథా రాజ తథా ప్రజా అన్నట్టు వారి పాలన జరిగింది. ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంది, 24గంటల విద్యుత్తును ఇస్తుంది, ఇంటింటికి నీళ్లు ఇస్తుంది, వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తుంది ఇంకమాకు ఓట్లు ఎవరు వేస్తారు, కనీసం ఊరి పొలిమేరకు రానీయరనే ఉద్దేశంతోనే వారికి భయం పుట్టి చర్చలో పాల్గొనలేకపోతున్నారు. గతంలో పార్టీలు చేసిన పాపం ఇంతా అంతా కాదు. అసలే బోర్ల మీద వ్యవసాయం మనది, బోర్లు వేస్తే నీళ్లు ఉండేవి కాదు. నల్గొండ జిల్లాలోని బోర్ల రామిరెడ్డి గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. రామిరెడ్డి గారితో నేను మాట్లాడినప్పుడు రూ.75లక్షలు అప్పు అయ్యాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో వేల మంది రామిరెడ్డిలు ఉన్నారు.

అందుకు కారణం 14 సంవత్సరాలు పాలించిన పాలకులు. కరెంట్ మీద వారు దృష్టి పెట్టలేదు. ఈ విధంగా చేసి ఎంతో మంది రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు. పాలమూరు జిల్లాలో రాత్రి పూట కరెంట్ పోయినప్పుడు పాము కాటుకు గురై సుమారు 3వేల మంది రైతులు చనిపోయారు. మెదక్ జిల్లాలో రాత్రి పూట నీరు పెట్టడానికి పోయినప్పుడు నక్సలైట్లని కాల్చి చంపారు. రాత్రి పూట పొలాలకు పోవద్దని ఉదయం పూటే 9గంటల కరెంట్ ఇస్తున్నారు ముఖ్యమంత్రి గారు. లో ఓల్టేజీతో మోటార్లు కాలిపోయేవి, బిల్లులు మాత్రం మోతలు మ్రోగేవి. గత్యంతరం లేక రైతులు పిడికిలి బిగించి రోడ్డెక్కితే అన్నం పెట్టే రైతును తుపాకి గుళ్లు పేల్చి బషీర్‌బాగ్‌లో నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపారు. నా తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని నెత్తుటి కుంపటిలో పడేశారు. ఆ నెత్తుటి మరక నుంచే, కరెంట్ లేక తెలంగాణ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాల తిరుగుబాటు నుంచే, త్యాగాల పునాదుల మీది నుండే వచ్చిన జండానే గులాబి జెండా. కే.సీ.ఆర్. గారు ఇదే అసెంబ్లీలో డిప్యూటి స్పీకర్‌గా ఉండి ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండాలని ప్రభుత్వం మీద తిరగబడలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు డిప్యూటి స్పీకర్ హోదాలోఉండి చంద్రబాబు నాయుడు గారికి లేఖ రాసి, రాజీనామా చేసి రైతుల పక్షాన నిలబడ్డారు. సమైఖ్య పాలనను, వలస పాలనను అంతం చేసి తెలంగాణకు కావాల్సిన కరెంట్ ఇస్తామని చెప్పిన నాయకుడు ఆనాడు శపథం చేసి ఈరోజు ప్రతిజ్ఞను నెరవేరుస్తున్నారు. గత పాలనలో ఎండాకాలం వచ్చిందంటే ఒక నరకం. నేను మొదటిసారి ఎం.ఎల్.ఏ.గా ఎన్నిక కాబడ్డాను, రెండు సంవత్సరాలు పూర్తి అయింది. కానీ, కరెంట్ పోయిందని ఒక్కసారి కూడా నాకు ఫోన్ కాల్ రాలేదు. ప్రజా ప్రతినిధులకు ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి. నేను ఒక వ్యాపారస్తుడిని. సాయంత్రం ఆరు గంటల తరువాత కరెంట్ వాడొద్దని ఆంక్షలు పెట్టారు. ఆరు గంటల తరువాత కరెంట్ వాడితే జి.హెచ్.ఎం.సి. వారిని పంపించి లైసెన్స్ కాన్సిల్ చేశారు. నేను షాపు 12గంటలు నడిపిస్తే 6గంటలు మాత్రమే కరెంట్ వాడాలి. మిగిలిన ఆరు గంటలకు డీజిల్ వాడి షాపు నడిపిస్తే రోజుకు లక్ష రూపాయల ఖర్చు అయ్యేది. అదే కరెంట్‌కు 5-10వేల రూపాయల ఖర్చుతో సరిపోయేది. అంటే రోజుకు రూ.50వేలు సంపాదిస్తే లక్ష రూపాయలు డీజిల్‌కె ఖర్చు పెట్టేవాళ్లం. ఈ విధంగా ఉంటే హైదరాబాదుకు వ్యాపారస్తులు ఎందుకు వస్తారు. గతంలో వాళ్ల పాలనను చూసి ఒక పౌరుడిగా సిగ్గు పడుతున్నాను. పారిశ్రామిక వేత్తలు, కార్మికులు రోడ్ల మీదకు వచ్చారు. ప్రజల హృదయాల్లో నుండి పుట్టుకొచ్చిన పార్టీ మా పార్టీ. తెలంగాణ ప్రజల బాగోగుల గురించి పుట్టిన పార్టీ. గ్రామాలకు వెళ్లినప్పుడు రాములన్నా కరెంట్ ఏ విధంగా ఉంది అని అడిగితే 9గంటలు బ్రహ్మాండంగా ఉంది బిడ్డా దురదృష్ట వశాత్తు బోర్లలో నీళ్లు లేవు కరెంట్ మాత్రం పుష్కలంగా ఉందని అంటున్నారు.

**2.50 మ.** నేడు కరెంటు ఉంది, కాని బావుల్లో నీళ్లు లేవు. రెండు సంవత్సరాల్లో పరిస్థితి ఎంత తారుమారయ్యిందో అర్థం చేసుకోవాలి. గతంలో పాలకులు తెలంగాణ రాష్ట్రం వస్తే అంధకారంలో ఉంటుందని బెదిరించారు. కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం వస్తే మూడు సంవత్సరాలు కరెంటు కష్టాలు ఉంటాయని చెప్పారు. కాని మూడు సంవత్సరాలు కాదు, మూడు నెలలు కూడా మాకు ఆ సమస్య లేదు. గౌరవసభ్యులు జానారెడ్డిగారు మాట్లాడినప్పుడు నాకు ఒక కథ గుర్తు వచ్చింది. మా నియోజక వర్గంలో పాలవెల్లి అనే గ్రామంలో భార్య భర్తలు ఎప్పుడు కొట్లాడుతూ, భర్త తాగివచ్చి భార్యను కొడుతుంటే, ఆమె వాళ్ల పుట్టింటికి వెళ్లిపోయింది. కాని భార్య అడిగినందున చిన్న గుడిసెను కట్టలేసి కట్టానని ఆయన తెలుపగా, భార్యను ఇంటికి తీసుకువచ్చాడు. ఆమె భర్తను నమ్మి తిరిగి ఇంటికి వచ్చింది. కాని ఇల్లు లేదు, ఏమి లేదు. గౌరవ సభ్యులు జానారెడ్డిగారు చెప్పినది అలానే ఉంది. కాంగ్రెస్ వాళ్లు అన్నీ చేశామంటే, 14సంవత్సరాలు కరెంటు ఎందుకు ఉండేది కాదు. 14సంవత్సరాలు మీరు చేయలేనిది, మేము ఎలా చేయగలిగాము. ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధి, సంకల్పం దీనికి కారణం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి సమావేశం విద్యుత్‌పై జరిగింది. గతంలోని పాలకులు యథా రాజా తథా ప్రజా. మా ముఖ్య మంత్రి గారు కరెంటుపై దృష్టిసారించి విద్యుత్ మంత్రి గారికి సర్వాధికారాలు ఇచ్చారు. ఎక్కడ కరెంటు దొరికినా కొనండి, రైతులకు న్యాయం జరగాలి, అన్యాయం జరగకూడదని, అదే విధంగా మూత పడిన పరిశ్రమలు మరల తెరచుకోవాలి. తెలంగాణ రాష్ట్రం వ్యాపారస్థులకు మంచి సంకేతాన్ని ఇచ్చే విధంగా ఉండాలని, 24గంటలు నాణ్యామైన కరెంటు అందించే విధంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. కాని ప్రతిపక్షాలకు అది తెలవడం లేదు. ఒక పార్టీ వారు ఆరు నెలలు పాదయాత్ర చేస్తామంటారు, ఒక పార్టీ ఆయన గడ్డం పెంచుతానంటారు, ఒక పార్టీ ఆయన చెవికోసుకుంటా అంటాడు. కాని ఇవన్నీ ఎందుకు చేస్తున్నారో తెలియదు. ప్రజా నాయకులు ప్రజా సమస్యలపై కొట్లాడాలి. ప్రజలకు అన్యాయం జరగకుండా చూడాలి.

(బెల్)

లేకలేక అవకాశం దొరికింది. నా ప్రజల కష్టాల గురించి, ప్రజలకు వాస్తవాలు తెలియాలి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు తెలుపవలసిన విషయాలను మీరే తెలుపుతున్నారు.

శ్రీ మర్రి జనార్ధన్‌రెడ్డి: మంత్రి గారు గణాంక విషయాల గురించి తెలుపుతారు. నేను వాటి జోలికిపోను. పట్టణాల్లో కరెంటు బాగానే ఉంటోంది. గ్రామాల్లో పరిస్థితి ఘోరంగా ఉంది. పార్టీలకతీతంగా, మనమందరం పురోగతిని సాధించే విధంగా పయనిద్దామని, బంగారు తెలంగాణ సాధించుకుందామని, గౌరవ ముఖ్యమంత్రి గారు అంటున్నారు. ప్రజలకు సర్వ హంగులు అందిస్తే ఎవరు ఓట్లు వేయరని, రాబోయేరోజుల్లో వీరిని ఏ ఊరిలోకి వెళ్తే రానివ్వని పరిస్థితులున్నాయి. ప్రతిపక్షాలు పాదయాత్రలు చేస్తే కనీసం ముగ్గురు కార్యకర్తలు రావడం లేదు. ప్రజలు వీరిని వ్యతిరేకిస్తారని, ప్రజల్లోకి వెళ్లడం లేదు. ప్రజాదరణ కలిగి ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వానికే మనుగడ ఉంటుంది. ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎమ్‌డిలు, డైరెక్టర్లు, లైన్‌మెన్‌లు అందరూ అహర్నిశలు కష్టపడి పనిచేశారు. గతంలో అధ్వాన్నమైన శాఖ ఏదంటే, విద్యుత్ శాఖ. కాని నేడు మొదటి వరుసలో ఉన్న శాఖ విద్యుత్ శాఖ. దీనికి కారణం ముఖ్య మంత్రి, మంత్రి గారు, వీరు అహర్నిశలు కష్టపడి సమావేశాలు పెట్టి పూర్తి ఫ్రీడమ్ ఇచ్చినందునే ఈ పురోగతిని సాధించగలిగాము. ఈ శాఖ మాత్రమే కాకుండా అన్ని శాఖల్లో ముందుకు వెళుతున్నాము. రాబోయే రోజుల్లో వ్యవసాయం, ఇరిగేషన్‌పై సమీక్షలు చేపడితే ప్రతిపక్షాలవారు పారిపోతారు. ఇరిగేషన్ అంశంపై ముఖ్యమంత్రిగారు సమీక్ష చేపట్టినప్పుడు ప్రజలు ఇంత అన్యాయం తెలంగాణకు జరిగిందా అని భావించారు. మా ప్రభుత్వం చుట్టూ ప్రజాభిమానం అనే కరెంటు ఉంది, కనుక దీనిని ప్రతిపక్షాలు ముట్టుకోవాలని ప్రయత్నిస్తే మాడిమసైపోతారు. ప్రజాభిమానం కలిగిన ప్రభుత్వానికి మీరు మద్ధతుగా ఉండమని కోరుతున్నాను. చాలామంది కాంట్రాక్టు ఉద్యోగస్థులను క్రమబద్ధీకరణ చేసే దిశలో 20,000వేలమందిని, ఔట్‌సోర్సింగ్‌లో ఉన్నవారిని దశల వారిగా క్రమబద్ధీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

ముఖ్య మంత్రి గారిని 220కె.వి సబ్‌స్టేషన్ కావాలని అడిగాను. వెంటనే సిఎమ్‌డిగారికి తెలుపగా 30/11కె.వి. సబ్‌స్టేషన్‌లను మంజూరు చేశారు. 30/11కె.వి. 11 సబ్‌స్టేషన్లు వచ్చాయి. ఒక రైతు నా వద్దకు వచ్చి ఒక ట్రాన్స్‌ఫారమ్ నిమిత్తమై మూడు సంవత్సరాలు తిరిగానని చెప్పినందున, వెంటనే 24గంటల ట్రాన్స్‌ఫారమ్, 11సబ్‌స్టేషన్లు తెప్పించాము. ఇంత స్ఫూర్తితో, ముందుచూపుతో అతివేగంగా, కష్టపడి 24గంటలు పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శించకుండా మద్ధతు పలకాలని కోరుతున్నాను.

నరేంద్రమోడీ గారు తీసుకున్న నిర్ణయానికి అందరూ మద్ధతు పలకాలి. భారతదేశానికి సంపూర్ణ క్రాంతి, మంచి జరుగుతున్నప్పుడు అందరూ సపోర్ట్‌గా ఉండాలని, ఏ ప్రభుత్వమైనా వారికి మద్ధతు పలకాలని కోరుకుంటున్నాను. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మంచి కార్యక్రమాలకు మద్ధతు పలకాలి. కాని ప్రతిపక్షాలకు సోయలేదు. మంచి పనిచేస్తుంటే ప్రభుత్వాన్ని శభాష్‌అంటారేమోనని, ఉదయం నుంచి ప్రతిపక్షాలను గమనిస్తున్నాను. చాలా ఆవేదనగా అనిపించింది. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. ఈ అవకాశం ఇచ్చినందకు మీకందరికీ ధన్యవాదములు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

**3.00 ము.** శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి మాట్లాడిన గౌరవనీయులు పెద్దలు జానారెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు, అక్బరుద్దీన్ ఓవైసి గారు, ఆర్. కృష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు, మర్రి జనార్ధన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొంత మంది సభ్యులు కొన్ని సూచనలు చేశారు. మరికొంత మంది ప్రభుత్వాన్ని అభినందిచారు. సున్నం రాజయ్యగారు రెండు సమస్యలను లేవనెత్తారు. ఇండ్ల నుంచి వచ్చే లైన్లను సరిచేయాలని కోరారు. వాటిని సరిచేసే పనిలోనే ఉన్నాము. తప్పకుండా సరిచేస్తాము. వాస్తవానికి గతంలో డిపార్ట్‌మెంట్ ఇండ్ల నుంచి నేరుగా లైన్లను ఎప్పుడూ వేయలేదు. లైన్లు వేసిన తర్వాత దాని క్రింద ఇళ్లు కట్టుకున్నారు. అయినప్పటికి కూడా రెవెన్యూశాఖ ద్వారా వాటికి నిధులు కేటాయించి లైన్లు వేయడం జరుగుతున్నది. ఇటీవలే ముఖ్యమంత్రిగారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం లైన్లు ఏవైతె ఇండ్ల మీద నుంచి వెళుతున్నాయో వాటికి సంబంధించిన మొత్తం వివరాలను తీసుకురమ్మని చెప్పారు. వాటికి శాశ్వత పరిష్కారం చేయమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు.

విద్యుత్ పని ప్రమాదంతో కూడుకొని ఉంటుంది. ఎక్కువ ప్రమాదానికి గురయ్యేది విద్యుత్ శాఖ సిబ్బంది మాత్రమే. వాళ్ల ప్రాణాలను పణంగా పెట్టి మనకు వెలుగునిస్తున్నారు. కానీ, గత 60సంవత్సరాలుగా విద్యుత్‌సిబ్బందికి రక్షణ లేకుండా ఉండేది. వారు ప్రమాదానికి గురై చనిపోతే ఎక్కడా కూడా వారికి బీమా ఇతర సౌకర్యాలు లేకుండా ఉండేను. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం వెళ్లగానే, మన కొరకు వాళ్ల జీవితాలను పణంగా పెట్టిన వాళ్లకు వీలైనంత ఎక్కువగా న్యాయం

చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన ఆదేశాల ప్రకారం వారికి రూ.10లక్షల బీమా, అదే రకంగా ఒక కార్మికుడు చనిపోతే డిపార్ట్‌మెంట్ ద్వారా రూ.20లక్షలను ఇవ్వడం జరుగుతుంది.

సభ్యులు ఆర్.కృష్ణయ్యగారు సోలార్‌శక్తి గురించి అడిగారు. సోలార్ శక్తి విషయంలో దేశంలో మనమే మంచి పాలసీ తీసుకున్నాము. ఇప్పటికే వెయ్యి మెగా వాట్లకు పైగా సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానమై ఉంది. మరో సంవత్సర కాలంలో రెండు వేల మెగా వాట్ల విద్యుత్ పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిలోకి రాబోతున్నది. భారతదేశంలో ఈ రోజు రాజస్థాన్ తర్వాత సోలార్ ఉత్పత్తి చేసే దాంట్లో రెండవ అతిపెద్ద రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అదే విధంగా వారు వెంకటనారాయణ గురించి ప్రస్తావిస్తూ వారిని ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. వాస్తవంగా మేము తొలగించలేదు. వారు అనారోగ్య కారణం వలన వారే విత్‌డ్రా అయ్యారు. ఆ స్థానంలో మరొకరిని నియమించాము తప్ప ఎవరిని కూడా తొలగించలేదు. అలాగే పెద్దలు అక్బరుద్దీన్ ఓవైసి గారు కొన్ని విషయాలను కూడా లేవనెత్తారు. వారు ప్రస్తావించిన పాత నగరం సప్లైకి సంబంధించిన కొన్ని విషయాలు వాస్తవమే. గతంలో అసలు ఆ ప్రాంతాన్ని ఒక ప్రాంతంగా, అక్కడి ప్రజలను ప్రజలు కూడా గుర్తించిన సందర్భాలు లేవు. అక్కడ పరిస్థితులు చాలా దారుణంగా ఉండెను. ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు అందరికి 24గంటలు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసినప్పటికి కూడా అక్కడ లైన్లు సరైన పద్ధతిలో లేకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్స్ లేకపోవడం అసలు సప్లై వ్యవస్థ లేకపోవడం వలన ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్న మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు వెంటనే ఆ ప్రాంతంలో కూడా తగిన పద్ధతిలో విద్యుత్‌ను పునరుద్ధరణ చేస్తాము. మొత్తం హైదరాబాద్ చుట్టూ విద్యుత్ రింగ్‌ను ఏర్పాటు చేస్తూ ఒక్క నిమిషం కూడా విద్యుత్ పోకుండా ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో పాత నగరంలో కూడా పూర్తి స్థాయిలో వినియోగదారులందరికి విద్యుత్‌ను అందించడానికి తీసుకున్న చర్యలు చాలా ఉన్నాయి. ట్రాన్స్‌కో ద్వారా ఇప్పటికే న్యూ సబ్‌స్టేషన్‌ను మామిడిపల్లిలో 132/11కెవి ను ఏర్పాటు చేశాము. అదే విధంగా 8ఎమ్ఎ 132/33లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను శివరాంపల్లిలో ఏర్పాటు చేశాము. అదే విధంగా చాంద్రాయణ గుట్టలో కూడా 50నుంచి 8ఎమ్ఎకు పెంచడం జరిగింది. అదే విధంగా 132/33 కెవి సబ్‌స్టేషన్‌లో ఆసిఫ్ నగర్‌లో కూడా 2x50ఉంటే దాన్ని 2x80కి పెంచడం జరిగింది. అదే విధంగా 220/132 కెవి సబ్‌స్టేషన్ ఇమ్లీబన్‌లో ఏర్పాటు చేశాము. అది జనవరిలో ప్రారంభంకానుంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత పాత నగరం ప్రాంతంలో రూ.473కోట్ల రూపాయలు ట్రాన్స్‌కో ద్వారా ఖర్చు చేసి ఇవన్నీ కూడా అనెక్స్ చేయడం జరిగింది. వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తి చేయడానికి రూ.310కోట్లతో చెంచలగూడ, పేట్లబుర్జు, సీతారాంబాగ్‌లో కూడా 132/33కెవి సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫారమ్స్ పెంచడానికి ఏర్పాట్లను చేశాము. ఎస్.పి.డి.సి.ఎల్. ద్వారా ఇప్పటికే బహదూర్‌పుర, గోషామహల్, యాకత్‌పుర, మలక్‌పేట, కార్వాన్‌లల్లో కొత్త సబ్‌స్టేషన్లను పూర్తి చేశాము. ఇంకా ఈ ప్రాంతాల్లో మరో ఆరు సబ్‌స్టేషన్లు 132/11కెవి సబ్‌స్టేషన్లు కోసం ఇప్పటికే టెండర్లను పిలిచాము. అది కూడా పూర్తి చేస్తాము. లైన్లకు సంబంధించి ఈ ప్రాంతాల్లో ఇప్పటికే దాదాపుగా రూ.20కోట్లతో లైన్లకోసం పూర్తిగా ఎన్‌హోన్స్ చేశాము. గౌరవ సభ్యులు లైన్ల విషయంలో ఎందుకు సమస్యలు వస్తున్నాయని అడిగారు. ఉదాహరణకు 100హెచ్‌పి ట్రాన్స్‌ఫారమ్ ఉన్న చోట్ల రెండు వందల నుండి 300హెచ్‌పి లోడ్ దాని మీద వేయడం వలన సమస్యలు వస్తున్నాయి. వాటన్నింటిని కూడా పరిశీలిస్తున్నాము. వచ్చే జనవరి, ఫిబ్రవరి నాటికి ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చూస్తాము. విద్యార్థులు పరీక్షల సమయంలో చదువుకోవడానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటాము. హైదరాబాద్ నగరంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రమంతా కూడా ఒక్క నిముషం కూడా విద్యుత్ పోకుండా ఉండడానికి ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది. గతంలో ప్లానింగ్ లేకపోవడం వలన నష్టం జరిగిందని నేను ఇంతకు ముందు ఏ విధంగా చెప్పానో ఆ మాటకు ఇప్పుడు కూడ కట్టుబడి ఉన్నాను. గౌరవసభ్యులు స్థానికంగా ఏమైన సమస్యలు ఉంటే చెప్పండి, వాటిని వెంటనే పరిష్కరించడానికి మా అధికారులు మా సిబ్బంది రెడీగా ఉంటారు. సభ్యులు కిషన్‌రెడ్డిగారు కూడా ఒకటి రెండు విషయాలను మా దృష్టికి తీసుకొచ్చారు.

**3.10 మ.** విద్యుత్ కొనుగోలుకు సంబంధించి యూనిట్ రెండు రూపాయలకు లేదా రూపాయికి వచ్చే అవకాశం ఉందని మాట్లాడుకోవడానికి మాత్రమే బాగుంటుంది కాని వాస్తవానికి అలాంటి పరిస్థితి లేదు. విద్యుత్‌కు ఇప్పటి వరకు మనం చెల్లించిన దాంట్లో ఎన్.టి.పి.సి. జడ్చర నుంచి తీసుకున్న దానికి అత్యంత ఎక్కువగా యూనిట్‌కు రూ.6.70 పైసలు చెల్లించాము. ఎన్.టి.పి.సి. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ అని ప్రతిపక్షాలకు కూడా తెలుసు. విద్యుత్ ఉత్పత్తి సంస్థలు జరిగిన వర్క్‌కు సంబంధించి ఏదైతే ఖర్చు పెడతాయో దాని ఆధారంగా తీసుకునే పి.ఆర్.సి. రేటు నిర్ణయిస్తుంది. రాష్ట్రం

ఏర్పడిన కొత్తలో అవతలి ప్రభుత్వం ఇవ్వాల్సిన షేర్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలను ఎలాగైనా ఆదుకోవాలి, విద్యుత్ ఎక్కడ దొరికినా తీసుకొచ్చి వారికి అందించాలనే ఉద్దేశంతో ప్రయత్నించినప్పుడు ఎన్.టి.పి.సి. మనకిచ్చిన ధర రూ.6.70 పైసలు.

అదే సందర్భంలో సదరన్ గ్రిడ్‌లో ఉన్న కుడంకళం ఎన్.టి.పి.సి. వారిని సంప్రదిస్తే వారు యూనిట్ రూ.10కి ఇస్తామని, అది కూడా మూడు నెలల అడ్వాన్స్ చెల్లిస్తే ఇస్తామని చెప్పినప్పుడు కళ్లు తిరిగిపోయాయి. కానీ మేము వారి దగ్గర తీసుకోకుండా ఓపెన్ గ్రిడ్‌లో వెళ్లాము. ఆరోజు ఉన్న పరిస్థితులలో యూనిట్ రూ.5.50 పైసలు, రూ.6కు ఎంత తక్కువ ధరకు దొరికితే అంతకే తీసుకున్నాము. వరంగల్ కారిడార్ లైన్‌కు సంబంధించి కిషన్ రెడ్డి గారు ప్రస్తావించారు. అది ఇంకా ప్లానింగ్‌లోనే ఉంది. రావడానికి ఇంకా 3,4 సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. ఉత్తర భారతంలో ఎక్కువ విద్యుత్ ఉంది, ఓపెన్ బిడ్‌లో మనం వెళుతున్నాము కాబట్టి కారిడార్ గనుక మనకొస్తే తప్పకుండా ఓపెన్ బిడ్ ప్రకారం ఎంత తక్కువకు వస్తే అంత తక్కువకు రూపాయి, అర్ధ రూపాయికి వచ్చినా తీసుకుందాము. మన విద్యుత్ రంగ సంస్థలన్నీ కూడా ఎంత తక్కువైతే అంత తక్కువకు విద్యుత్‌ను తీసుకురావడానికి ఆలోచిస్తున్నాయి.

గౌరవ ప్రతిపక్ష నాయకులు పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ, కొన్ని ప్రశ్నలు వేశారు, కొన్ని విషయాలను కూడా సభ దృష్టికి తీసుకు వచ్చారు. నేనేమి పొలిటికల్ విమర్శలు చేయడం లేదు. నేనిచ్చిన రిపోర్ట్‌లో స్పష్టంగా వ్రాసింది ఏమిటంటే గతంలో ప్రణాళికాబద్ధంగా చేయకపోవడం వల్లనే తెలంగాణలో విద్యుత్‌ను అందించలేకపోయారు. తాము ఎక్కడా ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేయలేదని వారి మాటల్లోనే వారు ఒప్పుకున్నారు. మనం అనుకున్న దాని ప్రకారం విద్యుత్‌ను సప్లై చేస్తున్నామని, వ్యవసాయం కాకుండా మిగతా అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్‌ను ఇస్తున్నామన్న మాటను కూడా వారు అంగీకరించారు. ఒక కొత్త యూనిట్‌ను కూడా ఉత్పత్తి చేయకుండా మేము ఎలా ఇవ్వగలుగుతున్నాము, ఆరోజు మీరు ఎందుకు ఇవ్వలేకపోయారని అడుగుతున్నాము. అక్కడే మీరు ప్రణాళిక లేకుండా ఉన్నారు. 24 గంటల్లో ఎక్కడకు ఎన్ని ఫేజ్‌లు ఇవ్వడం ద్వారా రైతులకు అనుకున్నట్లుగా 6 గంటలు ఇవ్వగలిగామో, గృహ వినియోగానికి గాని, పారిశ్రామిక అవసరాలకు గాని రోజుల తరబడి పవర్ కట్‌లు లేకుండా మేము ఇవ్వగలిగాము, కానీ మీరు ఇవ్వలేకపోయారంటే మీకు ప్లానింగ్ ఉందా లేదా అనే విషయాన్ని గౌరవ పెద్దలు అర్థం చేసుకోవాలి.

విద్యుత్‌కు సంబంధించిన చర్చ ముఖ్యమైనదని దీని మీద చర్చకు ముమ్మల్ని లేకుండా చేశారని అన్నారు. చూసే వారందరి అభిప్రాయం ఏమిటంటే నిపుణులు జానారెడ్డి గారు చెప్పినట్లు విద్యుత్ విషయంలో ప్రజల్లో గత పాలకులు తలెత్తుకుని తిరిగే పరిస్థితి లేదు. దీని మీద చర్చ లేవనెత్తితే మాట్లాడే పరిస్థితి లేదని మీరు తప్పించుకు వెళ్లడానికే లేని అంశాన్ని సభ ముందుకు తీసుకువచ్చి సస్పెండ్ చేయించుకొని వెళ్లారు. వారితోపాటు ఇంకా తోడు దొంగలు కూడా కలిసి పోయారు.

తెలంగాణ ప్రాంతాన్ని చీకట్లో ఉంచిన తోడు దొంగలు ప్రతి విషయంలో ఒక్కటై, తెలంగాణ ప్రభుత్వాన్ని పని చేయనీయకుండా చేసే ప్రతి పనికి కాళ్లల్లో కట్టె అడ్డు పెట్టే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు కోర్టుల్లో కేసులు వేసి ఇరిగేషన్ ప్రాజెక్టులు రాకుండా చేసే కుట్రలు, ఇంకొక వైపు విద్యుత్ ప్రాజెక్టులు పూర్తి కాకుండా చూసే కుట్రలు, మరోవైపు ఇళ్లు కట్టకుండా, మంచి నీళ్లు ఇవ్వకుండా చేసే కుట్రలు. ఆనాడున్న పాలకులకు వంత పాడి పదవులను సంపాదించుకోవడానికే వారి సమయం సరిపోయింది కాబట్టి, తెలంగాణ ప్రజలకు వారు చేయలేనిది ఈరోజు మేము చేస్తే వారి బ్రతుకు చీకటౌతుందనే భయంతోనే కుట్రలు చేసి చర్చలో పాల్గొనడానికి శక్తి లేక పారిపోతున్నారు. శక్తి ఉంటే ఈరోజు సభ దృష్టిలో లేని అంశాన్ని తీసుకొచ్చి కావాలని సస్పెండ్ చేయించుకొని వెళ్లిపోయే వారు కాదు. మీరు కూడా చర్చలో పాల్గొనండి నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి, వాటిని తీసుకోవడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి గారు ప్రతి సందర్భంలో అంటున్నారు.

ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు తప్ప మిగతా సమయంలో రాజకీయాలు అక్కరలేదు. మనమంతా కలిసి ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేద్దాము. 60 సంవత్సరాలు నష్టపోయాక కొట్లాడి తెలంగాణను తెచ్చుకున్నాము. ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి ఎంత వీలైతే అంతగా అందరం కలిసి పని చేద్దామని ముఖ్యమంత్రి గారు మొదటి రోజే పిలుపునిచ్చినా, ప్రతిపక్షాలకు ఆ విజ్ఞత కనిపించడం లేదు. వారు ఏమన్నారంటే, మేము చాలా ప్రణాళికాబద్ధంగా ఉన్నాము, అందుకే ఆరున్నర లక్షల గ్రామాలకు 1,55,000 మెగా వాట్ల విద్యుత్‌ను ఇచ్చామన్నారు. మీరు ఇచ్చారేమో మాకు తెలియదు, మీరిచ్చిన ఆరున్నర లక్షల గ్రామాలలో తెలంగాణలో ఉన్న 27 వేల గ్రామాలు లేనట్టున్నాయి. మీ లెక్క ప్రకారం తెలంగాణ ప్రజలు ప్రజలు కారేమో, ఆనాడు తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే శక్తి గాని ఆలోచన గాని మీకు లేదు. కేవలం మీ పై యజమానులైన ఆంధ్ర నాయకులకు వంత పాడి, వారు ఆంధ్రలో వెలుగులు తెస్తున్నా,

వారు ఆంధ్రాకు నీళ్లు తీసుకుపోతున్నా వారికి చప్పట్లు కొట్టి పదవి సంపాదించుకునే ప్రయత్నంలో ఉన్నారే తప్ప, తెలంగాణ ప్రజల గురించి ఆలోచించే ఉద్దేశమే మీకుంటే తెలంగాణలో 10 వేల గ్రామాలు చీకట్లో ఉండే పరిస్థితి రాకపోయేది. మీ ప్రణాళికలు దేనికోసం ఉన్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలి. 2014వ సంవత్సరం జూన్ ముందు ఏముందో, అప్పట్లో ఈ రాష్ట్రంలో పవర్ పరిస్థితి ఏమిటో ప్రజలు చెబుతారు.

జానారెడ్డిగారు స్వయంగా వారి ఊరుకు వెళ్లినా, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు లేదా ఇతర ప్రతిపక్ష నాయకుడు వేరే ఎవరన్నా వారి ఊరుకెళ్లినా ఆ ఊర్లో ఉన్న రైతులు చెబుతారు, ప్రజలు చెబుతారు, లేకపోతే మీకేమైనా ఇండస్ట్రీలుంటే ఇండస్ట్రీ దోస్తులు చెబుతారు నిరంతర విద్యుత్ గురించి. మీకే ప్రణాళిక ఉంటే నార్త్ సౌత్ గ్రిడ్ అనుసంధానం లేకుండా ఎందుకు ఉంటుంది. లేకుండా ఉండడమే కాదు ఆనాటి మీ యజమాని మీ ముఖ్యమంత్రి గారు కిరణ్ కుమార్ రెడ్డి గారు నార్త్ సౌత్ అనుసంధానం అక్కరలేదని ఎగ్గొట్టిన సంగతి మనకు తెలుసు. ఆరోజు మా టి.ఆర్.ఎస్. పార్టీకి సంబంధించిన ఎమ్.ఎల్.ఎ.లు పది మంది వెళ్లి కిరణ్ కుమార్ రెడ్డి గారి ఛాంబర్ ముందు కూర్చొని గ్రిడ్ ఏదైతే వస్తుందో దాంట్లో మనం షేర్ తీసుకోవాలి, దాంతోనైనా తెలంగాణలో కరెంట్ కష్టాలు తీరుతాయని వెళితే రూమ్‌లో నుంచి వచ్చి మా శాసన సభ్యులను తొక్కుకుంటూ వెళ్లిపోయారు తప్ప గ్రిడ్‌లో షేర్ తీసుకోవడానికి ఏ మాత్రం ప్రయత్నించలేదనే విషయం వాస్తవమా కాదా అనే విషయం గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పాలి. వారి పార్టీలో ఉన్న చాలా మంది మాజీ మంత్రులు చెప్పి తీరాలి. ప్రణాళిక మాకుందో, మీకుందో, ఉంటే ఈరోజు ఎవరి వల్ల విద్యుత్ వెలుగులు వస్తున్నాయో మీకున్న ప్రణాళిక వల్ల ఆ రోజు ఏ విధంగా చీకట్లు ఉన్నాయో ప్రజలు చూస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఉన్న వాస్తవ పరిస్థితులనే నేను సభ ముందుకు తెచ్చాను. రాజకీయ ఆరోపణ కాదు. మిత్ర పక్ష, ప్రతిపక్ష నాయకులు కూడా ఉన్నారు. మీరు తయారు చేసిన 1,55,000 మెగావాట్ల విద్యుత్‌ను తెలంగాణలో ఇంటింటికి ఇచ్చి ప్రజలకేమైనా కళ్లు బైర్లు కమ్మి పోయాయా, తెలంగాణలో ఎందుకు చీకట్లు ఏర్పడ్డాయి పవర్ ఎక్కువై హెడ్‌కొలాప్స్ అయిందా తెలంగాణలో. భద్రాద్రి విషయంలో మాకు ప్రణాళిక లేదంటారు. భద్రాద్రి విషయంలో మీరు ఎవరికైతే కితాబులిస్తున్నారో ఎవరైతే చాలా గొప్పగా చేశారని మీ వెంట తీసుకుపోయారో ఆ తోడు దొంగలు చేసిన పరిస్థితి వల్లనే ఈరోజు ఆలస్యం అయింది. గతంలో ఎప్పుడూ ప్లాంట్ పూర్తి చేసే సందర్భం లేదన్నారు.

3.20 మ. నిజమే, గతంలో ఎప్పుడూ ప్లాంట్ పూర్తి చేసిన సందర్భం లేదన్నారు. 1995-96లోనే బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ కె.టి.పి.పి.లో 2450 మెగావాట్స్ ప్రాజెక్టును పూర్తి చేసింది. ఆనాడు అది పూర్తి చేయడం ద్వారా రూ.700కోట్లు సేవ్ చేయడం జరిగింది. అదే ప్రభుత్వరంగ సంస్థ తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిందని, ముందుకు వచ్చి ముఖ్యమంత్రిగారిని కలిసి మేము 26నెలల్లో పూర్తి చేసి ఇస్తామని చెప్పినప్పుడు వారికి అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. నిజంగా ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? పక్క రాష్ట్రం చాలా గొప్పగా చేశారని కితాబు ఇచ్చారు, పక్క రాష్ట్రం చాలా గొప్పగా చేసిందని జానారెడ్డిగారు అన్నారు. మీ పాత పార్టీ కాబట్టి వారి మీద ఇంకా ప్రేమ ఉన్నట్టుంది జానారెడ్డిగారికి. ఎందుకంటే, వారు కితాబిచ్చారు కాబట్టి ప్రస్తావిస్తున్నాను. వారు చెప్పిన గొప్ప నాయకుడే పునర్విభజన చట్టం ప్రకారం మనకు రావలసిన 53.8 శాతం కరంటు ఇవ్వకపోవడం వల్ల ఉన్న సీలేరు ప్రాజెక్టును ఆంధ్రలో కలుపుకోవడం జరిగింది. అందువల్ల అప్పటికే ఉన్న 23700 మెగావాట్స్ లోటు పూడ్చుకోవడానికి ముఖ్యమంత్రిగారు ఒకమాట చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది, ప్రజలు మనవైపు చూస్తున్నారు, ఇక జరిగిన నష్టం చాలు, ఇంకా నష్టం జరగడానికి వీలులేదని, ఒక్క ఎకరం కూడా ఎండిపోవడానికి వీలు లేదని, ఈ దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ విద్యుత్ దొరికినా కొనుక్కుని రైతాంగానికి అందించాలని, రైతాంగం నష్టపోవద్దని చెప్పినప్పుడు మేము చేసిన ప్రయత్నంలో భాగంగా ఆ రోజు కొంత ధర ఎక్కువైనమాట వాస్తవమే. అది కూడా ఈ-టెండర్ విధానంలోనే తీసుకువచ్చాము. అందులో సందేహం లేదు. అంతకంటే ముందు యూనిట్ రూ.12లకు మరియు రూ.14లకు కొన్న సంఘటనలున్నాయి.

మార్కెట్‌లో ఏ రోజు ఏ రేటుకు దొరికితే ఆ రేటుకు తీసుకువచ్చాము. మేము తెచ్చిన విధానంలో లోపముంటే చెప్పాలి. మీరు సీనియర్ నాయకులే, తెచ్చిన విధానంలో తప్పులుంటే, పొరపాట్లుంటే సభ దృష్టికి తీసుకురండి, ప్రజల దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న వాటిలో తప్పులుంటే మేము సరిచేసుకుంటాము. కాని అసలు విషయాలు మరచిపోయారు. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మనకు 53శాతం వాటగా ఇవ్వడమే కాకుండా ఇంకా అదనంగా అవసరమైతే కూడా ఆ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే కరంటు కాస్ట్ టు కాస్ట్ ఇవ్వాలని చట్టంలో చెప్పబడింది. 53 శాతం కరంటు ఇవ్వకపోగా, ఇవ్వాల్సిన ధర ఇవ్వకుండా, టెండర్స్ పిలిస్తే రూ5.35పైసలు కోట్ చేశారు. ఇతర ప్రయివేటు కంపెనీలు మనకు రూ.4.63పైసలకు ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. అప్పుడు మరల

తాము రూ.4.63పైసలకు సిద్ధంగా ఉన్నామని నిస్సిగ్గుగా వాళ్లు మనకు ఉత్తరం వ్రాశారు. మా జెన్‌కో ఛైర్మన్‌గారు మరల వారికి ఉత్తరం వ్రాశారు. మేము తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము, మీరు ఇస్తానన్న రూ.4.63పైసలకు ఇవ్వమని ఉత్తరం వ్రాసినా సమాధానం లేదు. తెలంగాణలో ఇబ్బందంతా విద్యుచ్ఛక్తి చుట్టూ తిప్పాలి, తెలంగాణను ఇంకా చీకట్లోనే ఉంచాలి, తెలంగాణలో మరల అలజడులు రావాలి, బదనాం చేయాలనే రాజకీయమైన కుట్ర తప్ప ఇంకొకటి కాదు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం సోదరభావంతో ఉందామన్న సోయి, జ్ఞానం లేని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం . ఈ సభలో ప్రతిపక్షనాయకుడిగా ఉండి వారికి మద్దతుగా మాట్లాడారు. ఇంకా పారదర్శకత గురించి మాట్లాడితే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం యొక్క పారదర్శకత ఏమిటో గౌరవ ప్రధానమంత్రిగారికి, దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా తెలుసు. పవర్ ప్రాజెక్టుకు సంబంధించి మనం తెలంగాణ రాష్ట్రం ఎంత ఖర్చుతో నిర్మిస్తుందో, పక్క రాష్ట్రం ఎంత ఖర్చుతో నిర్మిస్తుందో చెప్పడానికి ఒక ఉదాహరణ చెబుతాను.

అధ్యక్షా, మనం కొత్తగూడెంలో నిర్మిస్తున్న 800 మెగావాట్స్ పవర్ ప్రాజెక్టుకు మనం పెట్టిన ఖర్చు రూ.3810 కోట్లు, అదే ఆంధ్రప్రదేశ్‌లో వారు అదే టైమ్‌కు తీసుకున్న నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌కు వారు పెట్టిన ఖర్చు రూ.4600 కోట్లు, దాదాపు రూ.793కోట్లు ఎక్కువగా పెడుతున్నారు. అంతేకాక, దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్-2కు వాళ్లు పెడుతున్న ఖర్చు రూ.4967 కోట్లు కాని మనం ఇచ్చింది రూ.3810 కోట్లు అంటే మొత్తం రూ.1157 కోట్లు అదనంగా వాళ్లు ఖర్చు చేస్తున్నారంటే ఈ ప్రభుత్వ ప్రణాళిక బాగుందా, మీరు మద్దతు ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారదర్శకంగా ఉందా అనేది పెద్దలు జానారెడ్డిగారు ఒకసారి ఆలోచించుకోవాలి. మాట్లాడే ముందు అన్నీ ఆలోచన చేసుకొని మాట్లాడాలి. ప్రతి దానికి డాక్యుమెంట్సు ఉంటాయి. బయట ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చు, ప్రెస్‌మీట్‌లో ఏదైనా చెప్పవచ్చు కాని సభలో మాట్లాడేటప్పుడు సీనియర్స్ ఆలోచన చేసి మాట్లాడతారని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వాన్ని బదనాం చేయాలని, ఏది మాట్లాడినా ప్రజలలోకి పోతుందని అనుకుని మాట్లాడుతున్నారు తప్ప వాస్తవాలు ప్రభుత్వం నుండి వస్తాయని ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నారో నాకు అర్థం కావడం లేదు, నాకు చాలా బాధగా ఉంది.

బ్యాక్‌డౌన్‌కు సంబంధించి ప్రస్తావించారు. బ్యాక్‌డౌన్స్ ఉంటాయని వారికి కూడా తెలుసు. అగ్రిమెంట్సులోనే స్పష్టంగా ఉంటుంది. 30 శాతానికి మించి బ్యాక్‌డౌన్ చేయలేము. ఈ రోజున్న పరిస్థితులలో పగటి పూట 7వేలు మెగావాట్స్ డిమాండ్ ఉంటే మధ్య రాత్రికాగానే అకస్మాత్తుగా డిమాండ్ నాలుగువేల మెగావాట్స్‌కు పడిపోతుంది. అలా జరిగినప్పుడు వెంటనే బ్యాక్‌డౌన్ చేయకపోతే గ్రిడ్ కొలాప్స్ అయ్యే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితులలో బ్యాక్‌డౌన్ చేయకుండా కూర్చోవడం తెలివైన పని అవుతుందా లేక ప్రణాళిక లేని పని అవుతుందా అనే విషయం గురించి ప్రతిపక్షనాయకులు సమాధానం చెప్పాలి. ప్రభుత్వానికి ప్రణాళిక లేక చేస్తుందా లేక తప్పనిసరి పరిస్థితుల్లో చేస్తుందా అని ఆలోచన చేస్తారని భావిస్తున్నాను.

లిఫ్ట్ఇరిగేషన్ గురించి ప్రస్తావించారు. నాలుగువేల మెగావాట్స్ డిమాండ్ ఉంటుంది, మిగతా అప్పుడు ఉండదు., అప్పుడేమి చేస్తారని అన్నారు. నిజమే, మంచినీళ్లు త్రాగడానికి ఇంటిలో కుండ తెచ్చి పెట్టుకుంటాము, త్రాగేది గ్లాసుడే కదా అని ప్రతిసారీ గ్లాసుడే తెచ్చుకోరు. అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని సిద్ధంగా పెట్టుకుంటారు. ఎంత అవసరమైతే అంత వాడుకుంటారు. ఈరోజు రూ.10లకు కొనే దుస్థితి వచ్చింది, మీరు పని చేసిన టైమ్‌లో రూ.13లకు కొన్నారు, ఎందుకు? మార్కెట్‌లో ఉండే డిమాండ్, సప్లైను బట్టి ధరలుంటాయి. నదులు పొంగినప్పుడే లిఫ్ట్ ఇరిగేషన్ నుండి తీసుకోవాలి. ఆ రోజు మన దగ్గర పవర్ సిద్ధంగా లేకపోతే అమ్మేవాడు దొరకక పోతే ఇంకా తెలంగాణ ఎడారిగా ఉండాలా? ముఖ్యమంత్రిగారు చాల స్పష్టంగా చెప్పారు. ఎట్టిపరిస్థితులలో మన అవసరాలు అన్ని రకాలుగా పెరుగుతున్నా పారిశ్రామికీకరణ గృహ వినియోగం, లిఫ్ట్ ఇరిగేషన్‌లు దృష్టిలో పెట్టుకొని 25000మెగావాట్సు ఉత్పత్తికి మన తెలంగాణ జెన్‌కో చేరుకోవాలి. ఇంకొకరి మీద ఆధారపడే పరిస్థితి ఉండవద్దని ప్లాన్ చేసి ముందుచూపుతో ముందుకు పోతున్నారని రాష్ట్రప్రజలందరికీ తెలుసు. గౌరవ ప్రతిపక్షనాయకులు మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాము. ప్రభుత్వాన్ని అభినందిస్తారనుకున్నాము. ఎందుకో ప్రభుత్వాన్ని విమర్శించాలను కున్నారో ఏమో. గతంలోకంటే ఇప్పుడు పరిస్థితి చాలా మెరుగ్గా ఉందని, ప్రణాళికా బద్ధంగా ఉందని, ఈ రాష్ట్రం అన్ని రంగాలలో ప్రణాళికాబద్ధంగా గత 60 సంవత్సరాల నష్టాన్ని పూడ్చుకుంటూ ఇంకా వంద సంవత్సరాలకు కావలసిన పద్ధతులలో కేసీఆర్‌గారు పునాదులు వేస్తున్నారనే విషయం వారికి కూడా తెలుసని భావిస్తున్నాను.

**3.30 మ.** ఇవ్వాళ ప్రభుత్వం అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తోంది. విద్యుచ్ఛక్తి విషయంలో ఇంకా మెరుగైన పద్ధతులలో, నాణ్యమైన విద్యుత్‌ను అన్ని వర్గాలకు అందించడం

జరుగుతోంది. ప్రత్యేకించి రైతులకు తొమ్మిది గంటల విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నాము. జానారెడ్డి గారు విద్యుత్ సప్లైకి సంబంధించి అడిగారు. విద్యుత్ సప్లై డిమాండ్ తగ్గింది, అందుకే మీరు ఇవ్వగలిగారని మాట్లాడారు. ప్రణాళికకు సంబంధించి మేము తయారు చేశాము, సప్లై పెరిగింది కాబట్టి మీరు ఇవ్వగలిగారు అన్నారు. 2004 లో మీరు వచ్చే నాటికి ఈ రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి దారుణంగా ఉంది. 2014 వరకూ మీరే అధికారంలో ఉన్నారు. ఏ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాజెక్ట్ అయినా పూర్తి కావాలంటే 4-5 సంవత్సరాలు పడుతుందని వారే ఒప్పుకున్నారు. మీకు ప్రణాళిక ఉంటే 2004-09 వరకూ అయిపోవాలి. 2014 సంవత్సరంలో మనం చీకటిలో ఉండేవాళ్లం కాదు. వారాల కొద్దీ గ్రామాలు చీకట్లో ఉండవలసిన అవసరం లేదు. 2014 లో పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్క్ వద్ద ధర్నాలు చేయవలసిన అవసరం లేదు. మేము ప్రణాళికబద్ధంగా చేశామని చెబుతున్నారు. ఆ మాటకు మేము కట్టుబడి ఉన్నాం. కే.టీ.పీ.పి. వినియోగంలోకి వచ్చి ఆరు నెలలు కాలేదు. ఇది రావడానికంటే ముందు, నవంబర్, డిసెంబర్, 2014 వరకూ ఈ రాష్ట్రంలో గృహ వినియోగానికి 24 గంటల విద్యుత్‌ని అందించిన మాట వాస్తవమా కాదా? పారిశ్రామిక అవసరాలకు సంబంధించి 2015 జనవరి నాటికి పూర్తి స్థాయిలో పునరుద్ధరణ చేసాము. 24 గంటల విద్యుత్‌ని ఇచ్చామనే మాట వాస్తవమా కాదా, పవర్ హాలీడ్ ఇచ్చిన మాట వాస్తవమా కాదా. అప్పటికీ సింగరేణి, కేటీపీపి, జూరాల ప్రాజెక్టులు రాలేదు. జూరాల ప్రాజెక్ట్ గురించి చెప్పారు. వాస్తవానికి మీరు చేసిన గొప్ప ప్రణాళికవల్ల జూరాల ప్రాజెక్టు ప్రారంభమైన తెల్లారే మునిగిపోయింది. ఏమి లేకుండా అది పూర్తిగా క్లోజ్ అయ్యింది. రికార్డ్ సమయంలో, కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే, మళ్లీ జీరో దగ్గర నుండి మొదలు పెట్టి పూర్తి చేసి ఉత్పత్తిలోకి తీసుకొచ్చాము. మీ గొప్పతనం కాదు. జూరాల ప్రాజెక్టును మేము వచ్చిన తరువాత తీసుకొచ్చాము. మీరు కట్టింది మట్టిలో కలిసిపోయింది. మీరు చేసిన ప్రణాళికల వల్లనే ఆ విధంగా జరిగింది. జీరో నుండి ప్రారంభించి మేము జూరాల ప్రాజెక్టును తీసుకొచ్చాము. అందులో ఎటువంటి సందేహం లేదు. కావాలంటే రికార్డ్స్ చూడండి.

అధ్యక్షా, చాలా మందికి ఈ మధ్యకాలంలో ఒక ఫ్యాషన్ అయిపోయింది. ప్రభుత్వం విద్యుచ్ఛక్తి విషయంలో విజయం సాధించింది. ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని మాట వచ్చిన ప్రతిసారి అది ఒప్పుకోవడం ఇష్టం లేని వాళ్లు మాట్లాడిన మాటలు దారుణంగా ఉన్నాయి. గతంలో కంటే వినియోగం తగ్గింది అందుకే ఇవ్వగలుగుతున్నారు అని అన్నారు. వినియోగానికి సంబంధించిన లెక్కలు మేము తయారుచేసుకున్నవి కాదు. రికార్డ్ అయి ఉన్నాయి. వారు చెక్ చేసుకోవచ్చు, వారికి కూడా తెలుసు. 2013-14లో 44,887.28 మిలియన్ యూనిట్లు, 2014-15 లో 47,656.71 మిలియన్ యూనిట్లు పవర్‌ను అందిస్తే, 2015-16 వచ్చేసరికి 50,352 మిలియన్ యూనిట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం నవంబర్ నాటికి 34,099 మిలియన్ యూనిట్లు అందించడం జరిగింది. ఈ ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్‌కి బహుశ: అరవై వేల మిలియన్ యూనిట్లకు వెళ్తుందని అంచనాలో ఉన్నాము. సప్లై పెరిగిందా, తరిగిందా అధ్యక్షా. అవి మేము తయారుచేసుకున్న లెక్కలు కావు. మా సీయండీలు తయారు చేసిన లెక్కలు కావు. అవి రికార్డ్ అయిన లెక్కలు. గౌరవ పెద్దలు సభలో మాట్లాడేటప్పుడు లెక్కలు తీసుకునే మాట్లాడతారని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం చేసే పనిని అభినందించకపోతే వదిలేయండి, కనీసం చెప్పే అబద్ధాలకైనా హద్దు ఉండాలి. ప్రజలు చూస్తున్నారు, మళ్లీ సమాధానం వస్తుందనే ఆలోచనతో మాట్లాడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. విమర్శలు చేయవచ్చు, ఏవైనా సలహాలు, సూచనలు ఇవ్వోచ్చు. ఊరికే మీద బురద జల్లి, మీరు కడుక్కోండి అనే పద్ధతులలో విమర్శలు చేయడం, పెద్దవాళ్లను అనుకోవడం తగదని భావిస్తున్నాను. 2013-14 లో పీక్ లోడ్ 6660 మెగావాట్లు, 2014-15 లో 6755 మెగావాట్లు, 2015-16 లో 6849 మెగావాట్లు, ఈ సంవత్సరం నవంబర్ వచ్చేసరికి 8284 మెగావాట్ల పీక్‌లోడ్ నమోదయ్యింది. దీనిని బట్టి అర్థం అవుతుంది. వాస్తవాలు ఈ రకంగా ఉన్నాయి. ప్రజలు ఎక్కడికెళ్లినా చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారికి, మేము, మా శాఖ తరపున, చాలా గొప్పగా చేస్తున్నాము, రైతులు హ్యాపీగా ఉన్నారని చెప్పుకున్నాము. కాని, ముఖ్యమంత్రి గారు హ్యాపీగా లేరు. మీరు ఇచ్చే ఆరు గంటలు సరిపోదు, ఎట్టి పరిస్థితులలోనైనా సరే 9 గంటలు ఇచ్చి తీరాలి, దానికి కావలసిన పద్ధతులలో మీ పనులు జరగాలి. అన్నింటినీ పూర్తి స్థాయిలో సంసిద్ధం చెయ్యాలి. ఆరు గంటలు ఇవ్వడానికి చచ్చిబతుకుతున్నారు, నేను ఎంత ఖర్చైనా సరే సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. తెలంగాణ రైతాంగం అరవై సంవత్సరాలుగా ద్రోహానికి, నష్టానికి గురయ్యారు, దానిని పూర్తి స్థాయిలో పునరుద్ధరించవలసిన బాధ్యత మన మీద ఉంది, తొమ్మిది గంటలు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిచ్చిన ఆజ్ఞ మేరకు, విద్యుత్ ట్రాన్స్‌కో అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు అన్ని రకాలుగా చర్యలు తీసుకొని సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే అన్ని చోట్ల సప్లై చేస్తున్నాము. మారుమూల ప్రాంతాలలో ఇటువంటి సమస్యలుంటే, గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకొస్తే వాటిని సరి చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

వాస్తవాలు ఈ రకంగా ఉన్నాయి. క్రిటికల్ సబ్జెక్టుకి సంబంధించి వారు అడిగారు. దానికి వారు సమాధానం చెప్పాలి. ఈ రాష్ట్రంలో అంతకు ముందు ఉత్పత్తి అవుతున్న 2400 మెగావాట్లకి సంబంధించిన ఉత్పత్తి సంస్థలు సబ్‌క్రిటికల్‌లో ఉన్నాయి. ఈ దశలో ఇంకా 36 ప్రాజెక్టులు సబ్‌క్రిటికల్ స్టేజ్‌లో నడుస్తున్నాయి. అవి కూడా ఇంకా పూర్తి కావాలి. ఈ విధమైన పరిస్థితులలో, పక్క రాష్ట్ర ప్రభుత్వం మనల్ని ఇబ్బంది పెడుతున్న పరిస్థితులల్లో మనకు ఎంత వీలైతే అంత తొందరగా విద్యుత్‌ని ఉత్పత్తి చేసుకోవాలి. నార్త్, సౌత్ గ్రిడ్ అనుసంధానం లేదు కాబట్టి అక్కడ నుండి తెచ్చుకునే అవకాశం లేదు. కాబట్టి ఎంత వీలైతే అంత మనం ఉత్పత్తి చేసుకుంటే బాగుంటుందని ఆలోచించిన సందర్భంలో బీ.హెచ్.ఈ.ఎల్. సంస్థ ముందుకు వచ్చి, మా దగ్గర టర్బైన్స్ రెడీగా ఉన్నాయి, 24 నెలల్లో మీకు ఉత్పత్తిని అందిస్తామని చెప్పాయి. దాని వల్ల వచ్చే నష్టం లేదు. వారు చెప్పినట్లు కోట్ల రూపాయలు నష్టం జరుగుతుంది, ఎవరికో లాభం జరుగుతుంది అనే విషయాలు వాస్తవాలు కాదు. సబ్‌క్రిటికల్ అంటే మొత్తం నిషేధితమైనది, ప్రపంచంలో ఎక్కడా లేదు అని అనుకోవలసిన అవసరం లేదు. వారు గతంలో కట్టిన వాటిలో, తొంభై శాతం సంస్థలు సబ్ క్రిటికల్ స్టేజ్‌లో ఉన్నాయని వారికి చెబుతున్నాను. ఇది సత్యం. వెంటనే ఉత్పత్తి జరగాలని మనం చర్య తీసుకున్నాము. 2016 కల్లా చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కడా చెప్పలేదు. 2017 మార్చి వరకూ పూర్తి చేస్తామని, అది కూడా బీ.హెచ్.ఈ.ఎల్. వారు అనుమతి ఇచ్చిన తరువాతే వారితో ఒప్పందం చేసుకున్నాము.

3.40 ప.

వారు కూడా అంతే స్పీడ్‌తో పనులు ప్రారంభించారు. ఎవరో ఒక తెలంగాణ ద్రోహి చేసిన పనివల్ల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే ఆర్డర్ ఇవ్వడం వలన పనులు ఆగిపోయాయి లేదంటే వారు అనుకున్న స్పీడ్‌లోనే పనులు పూర్తయ్యేవి. 2017 మార్చి వరకే వారు పనులు పూర్తిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికి కూడా అనుమతులు వెంటనే వస్తే 2017-18 ఆర్థిక సంవత్సరానికి పూర్తి చేస్తామనే ఆశాభావంతో ఉన్నారు. తప్పనిసరిగా దానిని పూర్తి చేసుకుంటాం. సూపర్ క్రిటికల్ వల్ల వచ్చే లాభాలు ఏమున్నాయో సబ్ క్రిటికల్‌లో కూడా కొత్త టెక్నాలజీ చాలా వచ్చింది. దానిద్వారా కూడా గతంలో ఉండే కొన్ని ఇబ్బందులు తొలగిపోయే పరిస్థితి ఉన్నది. ఎక్కడ కూడా ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. ప్రభుత్వానికి మంచిపేరు వస్తున్నది, పారదర్శకంగా పోతున్నది, ప్రభుత్వరంగ సంస్థలతోనే అగ్రిమెంటు చేసుకొని ఎక్కడా ఒక చిన్న లాలూచీ లేకుండా ముందుకు పోతున్నది కాబట్టి ఏదో ఒక రకంగా విద్యుచ్ఛక్తి విషయంలో ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే దుగ్ధతో కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరో ఒకరిచ్చిన సమాచారాన్ని తీసుకొని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ఇటువంటి ఆలోచనలన్నీ మానుకోవాలని, ఈ రాష్ట్రానికి ధైర్యాన్ని, శక్తిని ఇచ్చి తప్పకుండా ఈ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా పేరు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి గారు చేసే ప్రతి పనిని కూడా అభినందించాలని గౌరవ ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశమిచ్చిన సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా సుదీర్ఘంగా జవాబిచ్చారు. నేను మంత్రిగారిని అడిగేదేమిటంటే రెవెన్యూ లోటును ఎలా పూడ్చబోతున్నారు? ప్రస్తుతం రాష్ట్రంలో అప్పులు పెరుగుతున్నాయి, ఆదాయం తగ్గుతున్నది.

రెండవది విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కేవలం 1200 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేయబోతున్నారు. మిగిలిన 18వేల మందిని ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారు?

మూడవది తెలంగాణకి చెందిన నాల్గవ తరగతి ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. వారిని తిరిగి వెనక్కి తీసుకుంటామని హామీనిచ్చాం కాబట్టి ఎప్పటిలోగా వెనక్కి తీసుకుంటారు?

నాలుగవది రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత ట్రాన్స్‌కో సర్కిల్స్ ఒక జిల్లాలో ఉండే వాళ్ల రెవెన్యూ డివిజన్లు మరొకి జిల్లాలో ఉన్నందున రైతులు రెండు జిల్లాలకు వెళ్లాల్సి వస్తున్నది కాబట్టి ఎప్పటిలోగా ట్రాన్స్‌కో డివిజన్‌లు మార్చబోతున్నారు?

అయిదవది ఇళ్ల మీద ఉండే విద్యుత్ లైన్ల విషయంలో ముఖ్యమంత్రి గారు మా దగ్గర ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి గత సంవత్సరమే ఎస్టిమేషన్ వేశాం. కానీ ఇప్పటివరకు ఆ విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు. దాని గురించి ఏం చేయబోతున్నారని అడుగుతున్నాను.

చివరగా హైదరాబాదు నగరంలోని కొన్ని ఏరియాలలో ఇప్పుడు కూడా ట్రాన్స్‌మిషన్ లాస్ 41 శాతం ఉన్నది. ఈ ట్రాన్స్‌మిషన్ లాస్ తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! جناب اکبر الدین اویسی صاحب نے جن questions کو raise کیا تھا، ان میں کافی answers منسٹر صاحب نے دیا ہے، میں ان کا شکریہ ادا کرتا ہوں۔ مگر دو چار points پہ مجھے clarification چاہئے۔ ایک تو اکبر صاحب نے کہا تھا کہ پرانے شہر میں transformer shed کی ضرورت ہے تاکہ repairing کے ساتھ ساتھ mobile transformer اگر کوئی آنے کا ہے تو اس کے لئے جو جگہ دی گئی تھی تو اس کو آپ کب بنا رہے ہیں؟ یہ ایک چیز ہے۔ اور دوسری چیز مدحاتی سب اسٹیشن چولہ برج سب اسٹیشن اور کشن باغ سب اسٹیشن کے لئے ہے، لیکن اس سلسلے میں کوئی clarification نہیں آیا۔ وہ ایک چیز پوچھنا ہے۔ اور پرانے شہر میں bunch cable کے لئے کہا گیا تھا، یو جی کیبل کے بارے میں کہا گیا تھا، دونوں کے لئے کہا گیا تھا۔ اس کے لئے بھی کوئی clarification نہیں آیا۔ آخر میں میں کہوں گا کہ جو 100 کے وی اے transformers ہیں، ان کو enhance کرکے 250 کے وی اے یا اس سے زیادہ کرنے کے لئے کہا گیا تھا، وہ بھی اگر کر دیں گے تو بڑی مہربانی ہوگی صاحب۔ یہ تمام چھوٹی چھوٹی چیزیں ہیں صاحب۔ ایک مرتبہ اگر منسٹر صاحب کہہ دیں گے تو یہ ہو جائے گا۔ سارے لوگ یہاں پر موجود ہیں، میں سمجھتا ہوں کہ یہ کام جلدی ہو جائے گا۔ Thank you so much.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, విద్యుత్ శాఖలో బరువులు మోసే లోడింగ్ కార్మికులు 200 మంది 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. వీరి రెగ్యులరైజేషన్ గురించి స్పష్టత రాలేదు. కాబట్టి మంత్రిగారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. అట్లాగే, ట్రైబల్ ఏరియాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు కొన్ని రిపేర్లు ఉన్నాయంటూ వాటికి విద్యుత్ సరఫరా జరగడంలేదు. వాటికి కూడా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు రెవెన్యూ లోటు గురించి అడిగారు. ఇప్పటికే రూ.4,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇవ్వడానికి ఒప్పుకున్నది. మిగతా విషయాలకు సంబంధించి వారికి పూర్తి వివరాలు కూడా తెలుసు. విద్యుత్ నియంత్రణ సంస్థ ఆదేశాలను తప్పకుండా పాటించి ఆ లోటును పూడ్చుకునే ప్రయత్నం చేస్తాం. మనమే కాదు ప్రతి రాష్ట్రం కూడా ఇదే పని చేస్తుంది. అదే విధంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కి సంబంధించి అడిగారు. వీరి రెగ్యులరైజేషన్‌కు సంబంధించి హామీ ఇచ్చింది మేం కాదు. మా మేనిఫెస్టోలో కూడా లేదు. వీరు కాంట్రాక్టు ఉద్యోగులు కూడా కాదు. కేవలం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాత్రమే. అయినప్పటికీ దీనినొక ప్రత్యేకమైన పరిగణనలోకి తీసుకొని వారు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తారు, రిస్క్ వ్యాల్యూ ఎక్కువ ఉన్నది కాబట్టి ఔట్‌సోర్సింగ్ అయినా సరే వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి గారు మానవతా దృక్పథంతో ఆలోచించి విద్యుత్ సంస్థలలో ఎంతమంది ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారో వారందరినీ రెగ్యులరైజ్ చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. మిగతా ప్రభుత్వ శాఖలతో కూడా దీనిని పోల్చడానికి వీలులేదు. వీరి లైఫ్‌కి ఉండే రిస్కును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు మానవత్వంతో తీసుకున్న నిర్ణయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు విద్యుత్ పంపిణీ సంస్థల సర్కిల్స్‌కి సంబంధించి అడిగారు. తప్పకుండా ఎక్కడైనా ఇష్యూస్ ఉంటే వాటి పరిష్కరించడానికి మా అధికారులు సిద్ధంగా ఉన్నారు. అట్లాగే ఇళ్ల మీద ఉండే విద్యుత్ తీగల విషయంలో విద్యుత్ సంస్థలు ప్రత్యేక సంస్థలు కాబట్టి అటువంటి లైన్లను మార్చడానికి చాలా ఖర్చు అవుతుంది. ఆయా సంస్థలకు ప్రతి రూపాయి చెల్లిస్తేనే మెటీరియల్ బయటికొస్తుందన్న సంగతి మనకందరికీ తెలుసు. మిగతా రాష్ట్రాలలో కూడా అదే పరిస్థితి ఉంటుంది గానీ ముఖ్యమంత్రిగారే ఆలోచన చేసి ఏదో ఒక ఫండ్ ద్వారా నిధులను సమకూర్చుకొని సమస్యను పరిష్కారం చేద్దామని చెప్పారు కాబట్టి అతి త్వరలో అది కూడా పూర్తవుతుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు విద్యుత్ పంపిణీ సంస్థలలో పనిచేసే హమాలీల రెగ్యులరైజేషన్ గురించి అడిగారు. వారు ఆయా నిబంధనల పరిధిలోకి వస్తే తప్పనిసరిగా వారిని కూడా రెగ్యులరైజ్ చేస్తాము. ప్రతి విషయంలో ప్రభుత్వం నిబంధనలను అనుసరించి పనిచేస్తుంది తప్ప సొంతంగా చేయడానికి అవకాశముండదు.

అదే విధంగా ట్రాన్స్‌మిషన్ లాసెస్ గురించి గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డిగారు అడిగారు. వాస్తవానికి ట్రాన్స్‌మిషన్ లాసెస్ 3.13శాతం ఉన్నాయి, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 11.2 శాతం ఉన్నాయి, ఇది భారతదేశంలోనే అత్యల్పమని నేను గర్వంగా తెలియజేస్తున్నాను. ఇది గడచిన రెండున్నర సంవత్సరాలలో మనం సాధించిన విజయం. ఎక్కడైనా కూడా లైన్ లాసెస్ తగ్గించుకోవడం కూడా ఒక భాగమే కాబట్టి తప్పకుండా ఎంత వీలైతే అంత నష్టం తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తాం.

అదే విధంగా ఎం.ఐ.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు కౌసర్ గారు 116 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్లను 315 కె.వి. సబ్‌స్టేషన్లుగా అప్‌గ్రేడ్ చేయాలని అడిగారు. తప్పనిసరిగా ఎక్కడెక్కడ ఎలాంటి అవకాశం ఉంటే అనగా అవసరమైన స్థలం ఉంటే తప్పకుండా అప్‌గ్రేడ్ చేస్తాం. కొత్త సబ్‌స్టేషన్లు ప్రారంభించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. గౌరవ శాసనసభ్యులతో నేను కూడా పర్సనల్‌గా మాట్లాడి అక్కడ వారి సహకారం కూడా తీసుకొని సమస్యలను పరిష్కారం చేస్తాం. తప్పనిసరిగా విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలు అందించడం కోసం అందరం శాసనసభ్యులం కలిసి ఏయే చర్యలు తీసుకోవాలో వాటన్నింటి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again on 19th December, 2016.

(The House then adjourned at 3.50 P.M. to meet on 19th day of December, 2016)

**"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."**